RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com




# భారత్ శక్తి

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal




సంపుటి: 19 సంచిక:175 హైదరాబాద్, శుక్రవారం, 10 జనవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## ఎన్నారైల కోసం ప్రత్యేక టూరిస్ట్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

18వ ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ప్రధాని నరేంద్ర మోదీ గురువారం అధికారికంగా ప్రారంభించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ సహా అతిథులు ఉండగా.. తొలి స్వాగత గీతం 'బసుధైవ కుటుంబం'ను ప్రదర్శించారు. అనంతరం విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా హాజరైన ఎన్నారైలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విదేశాంగ మంత్రి ప్రసంగం అనంతరం ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రావడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన సదస్సులో రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షురాలు క్రిస్టీన్ కార్లా కంగాలూ ప్రవాస సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

ఈరోజు ఉదయం 10.45 గంటల ప్రాంతంలో ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ప్రధాని మోదీ ప్రారంభించగా, తర్వాత ప్రవాసీ భారతీయ టూరిస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు ఆయన పచ్చజెండా ఊపి రిమోట్‌గా ప్రారంభించారు. తరువాత లను ఉద్దేశించి, %ాలీ% మోదీ ఇలా అన్నారు. "మిత్రులారా, మేము మీ సౌలభ్యం, సౌకర్యానికి చాలా ప్రాముఖ్యతనిస్తాము. మీ భద్రత, శ్రేయస్సు మా మొదటి ప్రాధాన్యత. మన విదేశీ భారతీయులు ఎక్కడ ఉన్నా, సంక్షోభ సమయాల్లో వారికి సహాయం చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాము. నేటి భారత విదేశాంగ విధానానికి మార్గదర్శక సూత్రాలలో ఇదీ కూడా ఒకటని పేర్కొన్నారు.

అత్యంత నైపుణ్యం కలిగిన దేశం

రాబోయే అనేక దశాబ్దాల వరకు, భారతదేశం ప్రపంచంలోనే అత్యంత యువ, అత్యంత నైపుణ్యం కలిగిన జనాభా కలిగిన దేశంగా ఉంటుంది. నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల కోసం ప్రపంచ డిమాండ్‌ను భారత్ తీరుస్తుంది. నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల కోసం ప్రపంచ డిమాండ్‌ను తీర్చగల సామర్థ్యం భారతదేశానికి ఉందనే విషయాన్ని కూడా ప్రధాని చెప్పారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రధాని మోదీ నిన్ననే భువనేశ్వర్ చేరుకున్నారు. ఈసారి ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ఒడిశా రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో జనవరి 8 నుంచి 10 వరకు భువనేశ్వర్‌లో నిర్వహిస్తున్నారు.



మీ వల్ల నేను..

"మీ అందరినీ కలవడం నాకు చాలా ఆనందంగా ఉంది. మీ అందరి నుంచి నేను పొందిన ప్రేమ, ఆశీర్వాదాలను నేను ఎప్పటికీ మరచిపోలేను. ఈ రోజు నేను మీ అందరికీ కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. ఎందుకంటే మీ వల్ల నేను తల ఎత్తుకునే అవకాశం వచ్చింది. గత 10 సంవత్సరాలలో, నేను చాలా మంది ప్రపంచ నాయకులను కలుసుకున్నాను. వారందరూ తమ తమ దేశాల్లోని భారతీయ ప్రవాసులను అభినందిస్తున్నారు. దీని వెనుక పెద్ద కారణం మీ సామాజిక విలువలు." – ప్రధాని మోదీ

ఈ ట్రైన్ సామర్థ్యం

ప్రవాసుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ రైలు 'ప్రవాసీ తీర్థ దర్శన్ స్కీమ్'లో భాగం. ఇది విదేశాంగ మంత్రిత్వ శాఖ, ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (%×=జుజ%) సహకారంతో రూపొందించబడింది. ఈ రైలు భారతదేశంలోని ప్రధాన పర్యాటక, మతపరమైన ప్రదేశాలతో సహా పలు గమ్యస్థానాలను సందర్శిస్తుంది. జనవరి 9, 1915న మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికా నుంచి భారతదేశానికి తిరిగి వచ్చిన జ్ఞాపకార్థం జనవరి 9న దీనిని ప్రారంభించారు. ఇది %చీ=×%ల కోసం ప్రత్యేక పర్యాటక రైలు. ఇది ఢిల్లీలోని నిజాముద్దీన్ నుంచి బయలుదేరి మూడు వారాల పాటు అనేక పర్యాటక, మతపరమైన ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలను సందర్శిస్తుంది. దీని సామర్థ్యం 156 మంది ప్రయాణికులు.

## సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు అనుమతి

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (%=వఝుత్ష్ర =వఎఎఎ%) విదేశీ పర్యటనకు తెలంగాణ ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. జనవరి 13 నుంచి 23 వరకు విదేశీ పర్యటనకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి తన పాస్‌పోర్టును కోర్టుకు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కోర్టును అభ్యర్థించారు. బ్రిస్బేన్, దావోస్, ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్ పర్యటనలకు వెళ్లాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఇందుకోసం ఆరు నెలల పాటు తన పాస్‌పోర్టు ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి అభ్యర్థనను అంగీకరించిన



న్యాయస్థానం.. జులై 6లోగా పాస్‌పోర్టును తిరిగి అప్పగించాలని ఆదేశించింది.

## ఫార్ములా-ఈ రేసు కేసు.. కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురు

ఫార్ములా–ఈ రేసు కేసు వ్యవహారంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తక్షణ విచారణ చేపట్టేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీనిపై తక్షణ విచారణ అవసరం లేదని సీజేఐ ధర్మాసనం అభిప్రాయపడింది. జనవరి 15న క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుపుతామని వెల్లడించింది.

మరోవైపు, ఫార్ములా–ఈ రేసు కేసులో కేటీఆర్ నేడు ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు. రేసు నిర్వహణకు ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ ఇచ్చిన ఆదేశాలపై భారాస నేతను ఏసీబీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. అర్వింద్ కుమార్ ఇచ్చిన స్టేట్‌మెంట్, రికార్డ్ చేసిన అంశాల ఆధారంగా విచారణ



జరుపుతున్నట్లు సమాచారం. ఒప్పందంలో కేటీఆర్ పాత్ర, విదేశీ సంస్థకు నగదు చెల్లింపుల్లో ఇచ్చిన ఆదేశాలపై ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది.

## ఆరున్నర గంటల పాటు కేటీఆర్‌ను విచారించిన ఏసీబీ



హైదరాబాద్: ఫార్ములా–ఈ రేసు కేసులో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (%ఖు=%)ను ఏసీబీ అధికారులు 6.30 గంటల పాటు విచారించారు. ఈ కేసు దర్యాప్తు అధికారి డీఎస్పీ మజీద్ ఖాన్.. కేటీఆర్‌ను విచారించారు. ఈ విచారణను జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ పర్యవేక్షించారు. విచారణను వేరే గది నుంచి చూసేందుకు కేటీఆర్ న్యాయవాది రామచంద్రరావును అనుమతించారు. ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరుకావాలని ఏసీబీ అధికారులు సూచించారు.

ఏసీబీ అధికారులకు అన్ని విధాలా సహకరించా: కేటీఆర్

ఏసీబీ విచారణ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. "పూర్తి స్థాయిలో ఏసీబీ విచారణకు సహకరించా. నాకున్న అవగాహన మేరకు ఏసీబీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పా. విచారణకు ఎప్పుడు పిలిచినా, ఎన్ని సార్లు పిలిచినా వచ్చి సహకరిస్తానని చెప్పా. మళ్లీ ఎప్పుడు పిలుస్తారో తెలియదు. ఇది ఒక చెత్త కేసు. రాజకీయ ఒత్తిడితో మీరు ఏం చేస్తున్నారో కూడా మీకే తెలియడంలేదు, పూర్తిగా అసంబద్ధమైన కేసు అని అధికారులకు చెప్పాను. నాలుగైదు ప్రశ్నలనే 40 రకాలుగా అడిగారు.. కొత్తగా అడిగిందేమీ లేదు. పైసలు పంపాను అని నేనే చెబుతున్నాను.. డబ్బులు వచ్చాయని వాళ్ళు చెబుతున్నారు. ఇందులో అవినీతి ఎక్కడ జరిగిందని అడిగా" అని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ మీడియాతో మాట్లాడుతుండగా డీసీపీ విజయ్‌కుమార్ అభ్యంతరం తెలిపారు. మీడియాతో మాట్లాడితే భయమెందుకని కేటీఆర్.. డీసీపీని ప్రశ్నించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందని, ఇక్కడ మీడియా సమావేశం పెట్టవద్దని సూచించారు. పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టుకోవాలన్నారు. మీడియా ప్రతినిధులను పోలీసులు తోసేయడంతో... కేటీఆర్ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## రాహుల్‌ను ఆహ్వానించింది కానీ.. ఇంటి 'కీ' దొరకలేదు

కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ప్రజలతో మమేకమయ్యే ఏ సందర్భాన్ని వదులుకోరు. ఇటీవల ఆయన ఓ ప్రముఖ కాఫీ షాప్‌నకు వెళ్లి.. యాజమాన్యంతో ముచ్చటించారు. వారి వ్యాపారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కస్టమర్లను పలకరించారు. దీనికి సంబంధించి రాహుల్ షేర్ చేసిన దృశ్యాల్లో ఓ సన్నివేశం అందరి దృష్టిని ఆకర్షించింది.

ఈ షాప్‌లో రాహుల్ స్వయంగా కోల్డ్ కాఫీ తయారు చేశారు. తర్వాత అక్కడున్న ఓ వృద్ధురాలు రాహుల్‌ను ఇంటికి ఆహ్వానించింది. ఆమె అదే భవనంలో నివాసం ఉంటున్నారు. ఆమె ఆహ్వానంతో రాహుల్ ఇంటివద్దకు వెళ్లగా.. సదరు మహిళ ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నారు. రాహుల్‌నైతే పిలిచారు కానీ.. ఇంటి తాళంచెవి లేదన్న విషయాన్ని మర్చిపోయారు. తాళంచెవి కోసం



హైరానాపడ్డారు. ఆమె పరిస్థితి అర్థం చేసుకొని రాహుల్.. వారితో ఫొటోలు దిగి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## ఈసారి రిపబ్లిక్ డే పరేడ్‌కు.. 10 వేల మంది ప్రత్యేక అతిథులు

ఈసారి రిపబ్లిక్ డే 2025 సందర్భంగా ఢిల్లీలో( ర్వహించనున్న పరేడ్ (కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో 10 వేల మంది ప్రత్యేక అతిథులను ఆహ్వానించారు. ఈ ప్రత్యేక ఆహ్వానం జాతీయ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే లక్ష్యంతో తీసుకున్నారు. భారతదేశంలోని వివిధ రంగాలలో



ప్రత్యేక ప్రతిభ కనబరిచిన వారిని పరేడ్‌కు ఆహ్వానించారు. దీంతో ఆయా ప్రభుత్వ పథకాలలో విజయాలు సాధించిన వారు ప్రజల ముందుకు వచ్చే అవకాశాన్ని కల్పిస్తుంది. దీంతో న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో 76వ గణతంత్ర దినోత్సవ కవాతును వీక్షించడానికి 10 వేల మంది ప్రత్యేక గెస్టులు రానున్నారు.

10 వేల ప్రత్యేక అతిథులలో వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు ఉంటారు. ఇందులో సర్పంచ్‌లు, స్వయం సహాయక బృందం సభ్యులు, చేతివృత్తులవారు, విపత్తు సహాయ కార్యకర్తలు, ఆహార సేకరణలో పాల్గొనేవారు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తులు, వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, తదితరులు ఉండటం విశేషం. ఈ నిర్ణయం ద్వారా వ్యక్తులు తమ బృందంతో కలిసి వచ్చినప్పుడు, సామాజిక సేవలో భాగస్వామ్యం చూపించి, అనేక ఇతర రంగాల్లో చేసిన గణనీయమైన కృషికి మరింత ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఈసారి రిపబ్లిక్ డే పరేడ్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాల్లో తమదైన ప్రావీణ్యాన్ని, ప్రతిభను చూపిన వారికి ప్రత్యేక గౌరవం ఇవ్వబడుతుంది. వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి రంగాలలో ప్రతిభ కనబరిచిన వ్యక్తులు ఆహ్వానితులుగా ఉంటారు. అలాగే పారాలింపిక్స్ గెలిచిన అథ్లెట్లు, అంతర్జాతీయ క్రీడా ఈవెంట్‌ల విజేతలు, పేటెంట్ హోల్డర్లు, స్టార్టప్‌లు, పాఠశాల పోటీల విజేతలు కూడా ఈ పరేడ్‌లో పాల్గొంటారు.

## జీహెచ్‌ఎంసీ ఎదుట మెరుపు ధర్నా.. కాంట్రాక్టర్ ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్, జనవరి 09: హైదరాబాద్ మహనగర పాలక సంస్థ (జీహెచ్‌ఎంసీ ) కార్యాలయం ఎదుట బల్దియా కాంట్రాక్టర్లు మెరుపు ధర్నాకు దిగారు. గురువారం ఉదయం కాంట్రాక్టర్లంతా ధర్నాకు దిగారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే తమకు రావాల్సిన బకాయలు రూ. 1100 కోట్లు చెల్లించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో ఓ కాంట్రాక్టర్.. ఒంటిపై పెట్రోల్ పోసుకొని



ఆత్మహత్యాయత్నానికి పూనుకొన్నాడు. అక్కడే ఉన్న సహచర కాంట్రాక్టర్లు.. అతడి ప్రయత్నాన్ని అడ్డుకొన్నారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్‌ఎంసీ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల బాధతో కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారం అందుకొనే క్రమంలో వెనుకా.. ముందు ఆలోచించకుండా రాజకీయ పార్టీలు.. ఉచిత హామీలకు తెర తీస్తోన్నాయి. దీంతో అధికారంలోకి వచ్చిన ఆయా పార్టీలు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉచిత హామీలు.. తప్పక అమలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇంకా సోదాహరణగా వివరించాలంటే.. తెలంగాణలో కొలువు తీరిన రేవంత్ ప్రభుత్వం మహలక్ష్మీ పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. దీంతో ఆర్టీసీ భారీ నష్టాలను చవి చూస్తోంది.

## వరుస రైతుల ఆందోళనల వెనుక రాజకీయమా...

రైతుల ఆందోళనకు తలొగ్గి గతంలో వెనక్కి తీసుకున్న మూడు సాగు చట్టాల్లోని అంశాలకు వేరే ముసుగులు తగిలించి తిరిగి ప్రవేశపెట్టేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎత్తులు వేస్తున్నదా? అప్పట్లో వాటి రద్దు సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కోసం ఇప్పుడు పోరాడుతున్న రైతులు ఇదే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) కోసం పంజాబ్–హర్యానా సరిహద్దుల్లోని శంభు వద్ద రైతులు పది నెలలుగా ఆందోళన చేస్తుంటే వారితో చర్చలకు ముందుకు రాకపోగా, ఇప్పుడు రద్దు చేసిన సాగు చట్టాలకు మించిన భయంకరమైన యంత్రాంగాన్ని మరో రూపంలో తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించడం రైతులను కలవరపాటుకు గురిచేస్తున్నది. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి రైతు నేత, క్యాన్సర్ వ్యాధిగ్రస్తుడు 70 ఏళ్ల జగ్జీత్ సింగ్ దల్లేవాల్ నిరవధిక నిరశన దీక్ష చేపట్టడం యావత్ దేశం దృష్టిని ఆకర్షించింది. . పంజాబ్ హర్యానా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద ఆయన దీక్ష ప్రారంభించడంతో రైతులు గత కొన్నాళ్లుగా సాగిస్తున్న ఆందోళన కొత్త మలుపు తిరిగి మరింత బలోపేతం అయింది. రానురాను ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో సమీప ఆస్పత్రికి తరలించి వైద్యం అందించాలని పంజాబ్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది.. అయితే దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయని పంజాబ్ ప్రభుత్వం చేతులెత్తేసిందిఇదే సమయంలో దల్లేవాల్ నిరశన దీక్షకు సుప్రీం కోర్టు జోక్యంతో బ్రేక్ పడుతోందన్న తప్పుడు అభిప్రాయం దుమారం రేపింది. ఈ అపనింద పడడంతో పంజాబ్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు మందలించింది. తాము దల్లేవాల్ ఆరోగ్యంపై ఆందోళన చెందుతున్నాం తప్ప ఆయన నిరశన దీక్షకు ఎక్కడా బ్రేకు వేయలేదని వైద్యం తీసుకుంటూ నిరశన దీక్ష సాగించవచ్చని స్పష్టం చేసింది. ఇది అందరికీ తెలియజెప్పాలని పంజాబ్ ప్రభుత్వానికి సూచించింది. ఇదిలా ఉండగా తమ డిమాండ్లకు కేంద్రం ఒప్పుకుంటేనే దల్లేవాల్ నిరసన దీక్షను విరమిస్తారని రైతు నాయకులు సుప్రీం కోర్టుకు స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ , స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు కనీస మద్దతు ధరకుచట్టబద్ధత , మూడు వ్యవసాయ చట్టాలపై గతంలో ఆందోళన సాగించిన రైతులపై ఉన్న కేసులను ఎత్తి వేయడం ఇవన్నీ నెరవేర్చాలని సంయుక్త కిసాన్ మోర్చా, భారతీయ కిసాన్ యూనియన్( ఏక్తా యుగ్రహాన్ ) తదితర ప్రధానవ్యవసాయ సంఘాలు ఎంతగా అభ్యర్థించినా ప్రభుత్వాల నుంచి ఎలాంటి చొరవ కనిపించ లేదు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడానికి హామీ ఇవ్వలేని కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీ పెంచుతూ ఇటీవల నిర్ణయం తీసుకోవడం రైతులపై కపట ప్రేమ నాటకమే. అమోనియం పాస్ఫేట్ ఎరువుపై అదనపురాయితీ కింద రూ. 3850 కోట్ల వరకు వన్‌టైమ్ ప్యాకేజీగా ఇవ్వడానికి నిర్ణయించినట్టు ప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటోంది. ఇక ప్రధాని మోడీ అమాంతం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రగల్భాలు పలుకుతున్నారు. సేద్యానికి ఎరువులు అవసరమే కానీ, పండించిన పంటలే గిట్టుబాటు ధరకు అమ్ముడు పోనప్పుడు ఎరువుల సబ్సిడీ వల్ల రైతులకు ఏం కలిసివస్తుంది ? గతంలో కేంద్రం తీసుకొచ్చిన సాగు చట్టాలను నిరసిస్తూ రైతులు సాగించిన ఉద్యమాన్ని కేంద్రం ఎంతగా ఉక్కుపాదం మోపి అణగదొక్కిందో, ఎలా నేరస్థులను చేసిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు రైతులపై ప్రేమ నటించడం పిల్లి రొయ్యల మొలతాడు కట్టుకుని రుద్రాక్షమాలలు ధరించిన సామెత గుర్తుకు వస్తుంది. ఆనాడు రైతుల ఆగ్రహానికి బెంబేలెత్తిన మోడీ సర్కారు అప్పటికప్పుడు ఆ మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసినట్టు ప్రకటించి చేతులు దులుపుకుంది. కానీ మళ్లీ దొడ్డిదారిన ఆ మూడు వ్యవసాయ చట్టాలను ప్రవేశ పెట్టేందుకు పావులు కదుపుతోందని వార్తలు వస్తున్నాయి. ఈ చట్టాలపై కొత్తగా అభిప్రాయాల సేకరణకు అన్ని రాష్ట్రాలకు కొత్తపాలసీ కాపీలు పంపారని ఆప్ అధినేత కేజ్రీవాల్ ఆరోపిస్తుండటంలో వాస్తవం లేకపోలేదు. నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ ఆన్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ ముసాయిదా పాలసీని ఇటీవల కేంద్రం ప్రకటించింది. దీనిని దృష్టిలో పెట్టుకునే కేజ్రీవాల్ దాని గుట్టుబయటపెట్టారు. అయితే విధానపరమైన అంశాలు, శాంతిభద్రతలు, రాజకీయాలు ఇవన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నప్రస్తుత పరిస్థితుల్లో సుప్రీం కోర్టు విధించిన గడువు , మార్గదర్శకాలు ఏ విధంగా ప్రభావం చూపిస్తాయో అన్నది చర్చకు వస్తోంది. కోర్టులు ఇందులో జోక్యం చేసుకొనే సంగతి ఎలా ఉన్నా ప్రభుత్వాలు మాత్రం తమవంతు బాధ్యతగా, ఇలాంటి ఆందోళనలకు పరిష్కారం చూపించడమే సమంజసం. రైతుల డిమాండ్లు ప్రభుత్వం ముందు చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్నాయి. వ్యవసాయ సంక్షోభం బహుముఖాలుగా వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో నెలలు, సంవత్సరాల పాటు శాశ్వతంగా రైతులు ధర్నాలు, నిరసనలు కొనసాగించడం , ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దేశానికి నష్టమే. దల్లేవాలా దీక్ష విరమించాలని వస్తున్న అభ్యర్థనలను ఆయన మద్దతుదారులు పక్కన పెడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అలా అభ్యర్థనలు చేస్తున్నవారు ప్రభుత్వ ఏజెంట్లన్న ముద్ర పడుతోంది. అలాగే కొందరి ఒత్తిళ్ల వల్ల దల్లేవాల్ దీక్షను కొనసాగిస్తున్నారన్న ఆపోహలకు తావీయరాదు. దల్లేవాల్ ఒంటరిగా దీక్ష చేయడం కన్నా ఉమ్మడిగా కొంతమంది రైతులతో కలిసి దీక్ష కొనసాగించడం ఆయన ఆరోగ్యానికి భద్రత కలిగిస్తుందని కొందరు రైతు నాయకులు సలహాలు ఇస్తున్నారు. వీటిని దల్లేవాల్ వర్గీయులు పరిశీలన లోకి తీసుకోవడం అవసరం. ఈ పరిస్థితుల్లో దల్లేవాలా ఆరోగ్యానికి ఎలాంటి ముప్పుకలగబోదని . హర్యానా, పంజాబ్ , కేంద్ర ప్రభుత్వాలు భరోసా ఇవ్వడం తక్షణ కర్తవ్యం. ఎన్‌పీఎఫ్ఏఎం నిస్సందేహంగా రద్దు చేసిన వ్యవసాయ చట్టాలకు 'బ్యాక్ డోర్ ఎంట్రీ' ఇస్తుందని ఎస్‌కేఎం నేత రాజేవా ల్ చెప్తున్నారు. కొత్త ముసాయిదా విధానంతో ప్రైవేటు వ్యాపారులకు గిడ్డంగులు నిర్మించుకునేందుకు అనుమతి లభిస్తుందని, కాబట్టి ఇది ఆమోదయోగ్యం కాదం టున్నారు. ఏది ఏమైనా ఈ పాలసీని వ్యతిరేకించి తీరుతామని రైతులు భీష్మించుక్కూర్చున్నారు. రైతు సంఘాలను మరోమారు ఏక తాటిపైకి తెచ్చి దీనికి వ్యతిరేకంగా పోరాడుతామని, ఇందుకోసం ఎంతవరకైనా కొట్లాడతామని ఆ సంఘం నేతలు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా, రైతులతో చర్చలు ఎప్పుడు ప్రారంభిస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాను మీడియా ప్రశ్నించగా, సుప్రీం కోర్టు సూచనల మేరకు తమ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెల్లడించారు. అంటే కేంద్ర అధిష్ఠాన కటాక్షం పైనే అంతా ఆధారపడి ఉందన్న మాట!

# లోకేష్... ఇమేజ్... భారీగానే పెరిగిందే

భారత శక్తి ప్రతినిధి

విజయవాడ, జనవరి 9,మొన్నటి వరకు నారా లోకేష్ ఒక ఫెయిల్యూర్ నాయకుడు. కనీసం ఆయనను నేతగా అంగీకరించని పరిస్థితి. కానీ నేడు ఆయన అంచలంచెలుగా ఎదుగుతూ అందరి నోట నానుతున్నారు. ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. కొత్త సంవత్సరం వేడుకల్లో భాగంగా తెలంగాణ బిజెపి తమ పోస్టర్లలో ముఖ్య నాయకుల ఫోటోలను ముద్రించింది. అందులో లోకేష్ కు స్థానం దక్కింది. అగ్ర నేతలతో పాటు లోకేష్ ఫోటోలు కూడా వేయడం ఆకర్షించింది. బిజెపి అగ్ర నేతలుగా ఉన్న ప్రధాని మోదీ, అమిత్ షా, ఎన్డీఏ నేతలుగా ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తో పాటుగా లోకేష్ ఫోటోలు కూడా ప్రచురించారు. ప్రధాని పర్యటన సందర్భంగా తాజాగా విశాఖలోసైతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో సైతం.. అగ్రనేతల సరసన లోకేష్ ఫోటో కనిపించడం చర్చకు దారితీసింది. ప్రధాన మోడీకి స్వాగతం పలుకుతూ ముద్రించిన ఫ్లెక్సీలలో ప్రధాని మోదీకి ఒకపక్క పవన్ ఉండగా.. మరోపక్క చంద్రబాబుతో పాటు లోకేష్ ఉన్నారు. ఇన్ని రోజులు కూటమి నేతలుగా చంద్రబాబు, పవన్, పురందేశ్వరి మాత్రమే ఉండేవారు. అటువంటిది ఇప్పుడు వారందరి సరసన లోకేష్ స్థానం దక్కుతుండడం విశేషం. ఈ ఎన్నికలకు ముందు లోకేష్ పరిస్థితి ఏంటి అన్నది ఒక్కసారి చర్చిస్తే.. కనీసం ఆయన నాయకుడు అన్న విషయాన్ని మరిచిపోయి రెచ్చిపోయేది వైసిపి ఆయన ఒక ఫెయిల్యూర్ నాయకుడిగా సంబోధించేది. గత ఐదేళ్లలో టిడిపి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంది. చంద్రబాబు అరెస్టుతో పాటు కొన్ని ఇతర సందర్భాల్లో కూడా లోకేష్ నాయకత్వం స్పష్టంగా బయటకు వచ్చింది. ఆ సమయంలో కేంద్ర పెద్దల సాయాన్ని కోరుతూ ఏకంగా ఢిల్లీ వెళ్లారు లోకేష్. అంతకుముందు ఏపీలో సుదీర్ఘకాలం పాదయాత్ర చేశారు. నాటి వైసిపి సర్కార్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనకడుగు వేయలేదు. సంయమనంతో ముందుకు సాగారు. పార్టీలో తనదైన ముద్ర వేసుకున్నారు. ఏపీలో కూటమిపై అనేక రకాల విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా కూటమిలో పవన్తో పాటు లోకేష్పాత్ర పై ప్రత్యర్థులు రకరకాల ప్రచారం చేస్తున్నారు. లోకేష్ విషయంలో జనసేన నుంచి అభ్యంతరాలు ఉన్నాయని కూడా చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో అటువంటి పరిస్థితి ఏమీ కనిపించడం లేదు. లోకేష్ పవన్ విషయంలో ప్రత్యేక గౌరవంతో ముందుకు సాగుతున్నారు. ఇటీవల గన్నవరం ఎయిర్పోర్ట్ లో ఎదురుపడిన పవన్ కళ్యాణ్ సాదరంగా స్వాగతం పలికారు. ఆత్మీయంగా అలింగనం చేసుకున్నారు. అయితే లోకేష్ విషయంలో జనసేన అభిప్రాయం అంటూ ప్రత్యర్థులు దిగిన విమర్శలు, ప్రచారం ఉత్తనేనని తేలిపోయింది. అయితే మొన్నటికి మొన్న తెలంగాణ బిజెపి సైతం లోకేష్ కు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం విశేషం. అసలు తెలుగుదేశం పార్టీతో తెలంగాణలో బిజెపికి అస్సలు సంబంధాలు లేవు. అయినా సరే అక్కడ ఫ్లెక్సీలలో లోకేష్ కు చోటు దక్కిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. చంద్రబాబు, పవన్



అంటే ఎన్ డి ఏ పక్ష నేతలు. కానీ వారి సరసన లోకేష్ ను గుర్తించారంటే ఆయన ఎంత గానో ప్రభావం చూపుతున్నారో అర్థం చేసుకోవచ్చు, ప్రధాని మోదవిశాఖలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ల్లో సైతం లోకేష్ కనిపిస్తున్నారు. చివరకు ప్రధాన పత్రికలతో పాటు మీడియాకి ఇచ్చిన యాడ్స్ లో సైతం ఆ ముగ్గురు నేతల సరసన లోకేష్ ఫోటో కనిపిస్తుండడంతో టిడిపి శ్రేణుల్లో జోష్ నెలకొంది.

# సిక్కోలులో ఘరానా మోసం

భారత శక్తి ప్రతినిధి

శ్రీకాకుళం, జనవరి 9, ( ఏపీలో ఘరానా మోసం జరిగింది. నెల్లూరు జిల్లాలోని 'ఆర్ఆర్ ట్రేడర్స్ ఉ ఆర్డర్స్ సప్లయర్స్' డిస్కౌంట్ పేరిట జనాలనుంచి కోటి రూపాయలు దోచేశారు. గృహ అవసర వస్తువులు అది తక్కువ ధరలకు ఇస్తామంటూ తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకున్న దుండగులు అడ్వాన్సులు కట్టించుకుని రాత్రికి రాత్రే పరారయ్యారు. గత నెల రోజులుగా కోట బజారులో అద్దెకు రూములు తీసుకొని ఫర్నిచర్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్, దబారులు, బిందెలు మొదలుగు వస్తువులపై భారీ డిస్కౌంట్ ఇస్తామని నమ్మించి కోటి రూపాయలకుపైగా నగదుతో పరారయ్యారు. ఈ మేరకు 'ఖీఖీ ట్రేడర్స్' డిసెంబర్, జనవరి నెలల్లో కొద్దికొద్దిగా కట్టించుకుని తీరా మొత్తం కట్టగానే పారిపోయారంటూ బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆడిపిల్లల పెళ్లిళ్ల కోసం దాచుకున్న నగదు సైతం తీసుకుని మోసం చేశారని కన్నీరుమున్నీరవుతున్నారు. కోట మండల కేంద్రంలో గత నెలరోజుల ముందు ఆర్ఆర్ ట్రేడర్స్ ఉ ఆర్డర్స్ సప్లయర్స్ పేరుతో రెండు దుకాణాలను అద్దెకు తీసుకుంది. పదిమంది ఎంప్లాయిస్ తో గృహ అవసరాలకు అవసరమయ్యే వస్తువులన్నిటిని డిస్ ప్లేలో పెట్టి మార్కెట్ రేటుకంటే సగం రేటుకే వస్తుందంటూ జనాలను నమ్మించింది. మొదట కట్టిన వారికి 10 నుంచి 20 రోజుల్లో వస్తువులు ఇచ్చి నమ్మించారు. తక్కువ సమయంలోనే వస్తువులు ఇవ్వడంతో ఆ నోట ఈ నోట భారీ స్థాయిలో పబ్లిసిటీ పెరిగింది. అధిక జనాలు లక్షల రూపాయలు కట్టడంతో ఒక్కసారిగా సుమారు కోటి రూపాయల పైన నగదుతో రాత్రికి రాత్రే ఖాళీ చేసి వెళ్లిపోయారు. షాపుల్లో పనిచేయడానికి స్థానికంగా పెట్టుకున్న ఎంప్లాయిస్ వారికి ఫోన్లు చేసి వారి ఇళ్ల దగ్గరకు వెళితే వారు కనిపించకపోవడంతో విషయాన్ని బాధితులకు చేరవేశారు. విషయం తెలుసుకున్న బాధితులు భారీ స్థాయిలో దుకాణాల వద్ద ఆందోళనకు దిగారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# టీటీడీ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలి

## తొక్కిసలాట.. ఎవరి పాపం - ఎవరికి శాపం..?

### బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్..

భారత శక్తి ప్రతినిధి

తిరుమల జనవరి 9, స్వామి వారి వైకుంఠ ద్వారా దర్శనం కోసం వచ్చిన భక్తుల తోపులాట, తొక్కిసలాట కారణంగా ఆరుగురు మరణించడం అత్యంత బాధాకరమైన విషయమని.., బీసీ యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.. స్వామి వారి దర్శనం కోసం లక్షలాదిగా భక్తులు వస్తారని ముందుగానే అంచనా ఉన్నప్పటికీ.. టీటీడీ పాలకమండలి, అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని, ఇది తగదని పేర్కొన్నారు.. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ టీటీడీ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలనీ ఆయన డిమాండ్ చేసారు.. అధికార పార్టీ పెద్దలు, ప్రజా ప్రతినిధుల సేవలో తరిస్తూ, సామాన్య భక్తుల మరణాలకు పరోక్షంగా కారణమైన టీటీడీ పాలకమండలి మొత్తం రద్దు చేయాలని.., చైర్మన్ వెంటనే తప్పుకోవాలని ఆర్సీవై డిమాండ్ చేశారు

ఈ మేరకు బుధవారం రాత్రి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.. "టీటీడీ అధికారులు కానీ, పాలకమండలి కానీ.. ఉత్తుత్తి ప్రచారానికి ఇస్తున్నంత సమయం ఏర్పాట్ల కోసం ఇవ్వలేదు అనిపిస్తుంది. టోకెన్ల జారీ కేంద్రాలు సమాచారం సరిగా లేదు, లక్షలాది భక్తులకు తగిన ఏర్పాట్లు లేవు, భక్తుల భద్రత విషయంలో ఏమరుపాటు తగదు.. ఇంకా దర్శనాలు ఆరంభం కాకుండానే ఈ ఘటన జరగడం దురదృష్టకరం.. మృతుల కుటుంబాలకు టీటీడీ తరపున ఆదుకోవాలి.. వీలైతే వారి కుటుంబ సభ్యులకు టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలి.. అలాగే రానున్న రోజుల్లో ఏ ఒక్క ప్రాణము పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత మొత్తం టీటీడీ పాలకమండలి, ప్రభుత్వంపై ఉంది.. దీనిలో ఏమాత్రం అలసత్వం తగదు.. వైకుంఠ ద్వారా దర్శనాలు జరిగినన్ని రోజులు మరింత అప్రమత్తంగా ఉంటూ.. వీఐపి తాకిడి, సేవ తగ్గించి, సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తారని ఆశిస్తున్నాను" అని రామచంద్ర యాదవ్ ప్రకటన జారీ చేశారు...!!

# తగ్గేదెలా... 100 కోట్లపైనే బెట్టింగ్స్

(భారత శక్తి ప్రతినిధి

ఏలూరు, జనవరి 9, సంక్రాంతి పండుగకు మరో వారం ఉండగానే ఏపీలో పందెం కోళ్ల హంగామా నడుస్తోంది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో గుట్టు చప్పుడు కాకుండానే పందెం రాయుళ్లు కాలుదువ్వుతున్నారు. పెద్దగా హంగామా చేయకుండా రాత్రి వేళల్లో రహస్యంగా పందేలు నిర్వహిస్తున్నారు. చీకటి పడగానే 7 గంటలకు పందెం మొదలుపెట్టి లైట్ల వెలుతురులోనూ తెల్లారేలోపు కంప్లీట్ చేస్తున్నారు. ఉండి, భీమవరం ప్రాంతాల్లో ఒక్కో వారం ఒక్కో ప్రాంతంలో పందేలు వేస్తున్నారు. బరిలోకి దిగేవారికి సీక్రెట్ గా సమాచారం ఇచ్చి ఐడీ కార్డులను పంచుతున్నారు. అంతేకాదు ఇక వీరి పందేలను ఫొటో, వీడియో తీయకుండా ముందు జాగ్రత్తలు తీసకుంటున్నారు. ఇక ఒక్కో పందెం రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షల చొప్పున నడుస్తున్నాయట. కొన్నిసార్లు రూ. 50 లక్షలకు వరకూ బెట్టింగులు పెడుతున్నారు. పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలోని తదితర మండలాల్లో కోళ్లను కొనుగోలు చేసి రంగంలోకి దిగుతున్నారట. నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి భారీ సంఖ్యలో కోళ్లు గోదావరి జిల్లాకు తరలివెళ్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటికే దాదాపు రూ. 100 కోట్లు చేతులు మారినట్లు అంచనా వేస్తున్నారు. పందేలు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏలూరు రేంజి డీఐజీ అశోక్‌కుమార్ సీరియస్ వార్నింగ్ ఇస్తున్నప్పటికీ బెట్టింగ్ రాయుళ్లు గుట్టు చప్పుడు కాకుండా కాసులు దండుకోవడం సంచలనం రేపుతోంది.



ఎక్కెడక్కడ జరుగుతాయంటే

సంక్రాంతి పండగ వచ్చిందంటే చాలు కోడిపందాలు జోరున సాగుతుంటాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లోని కోస్తా తీర ప్రాంతంలో కోడిపందాలు చాలా ప్రసిద్ధి చెందినవి. కోడిపందాలు అనేవి ఇక్కడ సాంప్రదాయంలో ఒక భాగం. ఏపీలో సంక్రాంతి కోడిపందాలు ఏ ఏ ఊళ్ళల్లో పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ లో పెద్ద ఎత్తున కోడిపందాలు నిర్వహించే పట్టణాల్లో భీమవరం ఒకటి భీమవరం చుట్టుపక్కల ఉన్న అనేక గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున కోడిపందాలు నిర్వహిస్తారు. ఇక్కడ కోడిపందాలను చూసేందుకు దేశ విదేశాల నుంచి ఔత్సాహికులు వస్తారు. ఇక్కడ కోడిపందాల సమయంలో వందల కోట్లు చేతులు మారుతుందని స్థానికులు చెబుతుంటారు. తూర్పుగోదావరి జిల్లాలోని అమలాపురంలో పెద్ద ఎత్తున కోడిపందాలు నిర్వహిస్తారు. ఇక్కడ కోడిపందాలు చూసేందుకు పెద్ద ఎత్తున ఔత్సాహికులు తరలి వస్తుంటారుపశ్చిమగోదావరి జిల్లాలో ఉన్నటువంటి ఏలూరు ప్రాంతంలో కూడా పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున కోడిపందాలు నిర్వహిస్తారు. ఇక్కడ కోడిపందాలను చూసేందుకు దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తారు. గోదావరి జిల్లాలో ఉన్నటువంటి దాదాపు అన్ని మండల కేంద్రాల్లో కూడా కోడిపందాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. నిజానికి వీటి పైన ప్రభుత్వం నిషేధం పెట్టినప్పటికీ కూడా అనధికారికంగా ఈ పొందాలను ఎక్కువగా నిర్వహిస్తుంటారు. అయితే అనధికారికంగా నిర్వహించే కోడిపందాల బరుల్లోకి వెళ్ళినట్లయితే పోలీసులు వారిని అదుపులోకి తీసుకునే అవకాశం ఉంది. కనుక చట్టాన్ని అతిక్రమించకుండా ఉంటే మంచిది. మరోవైపు ఈ కోడి పందాల్లో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారుతుంది. కోడి పందాల పందెం రాయుళ్లు పెద్ద ఎత్తున పందాలు కాస్తుంటారు. అయితే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కోడిపందాలపై నిషేధం విధించిన కారణంగా, కోడిపందాలలో పాల్గొన్న వారి పైన పోలీసులు కఠినంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. మరోవైపు కోడిపందాలతో పాటు సాంప్రదాయ క్రీడలు కూడా ఆంధ్రప్రదేశ్ లో పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. సంక్రాంతి సందర్భంగా పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహించడం ప్రతి గ్రామంలోనూ చూస్తాము. ముఖ్యంగా మహిళలు ఈ ముగ్గుల పోటీలో పెద్ద ఎత్తున పాల్గొంటారు.

# కోళ్లకే కాదు గుడ్లకు డిమాండే

భారత శక్తి ప్రతినిధి

ఒంగోలు జనవరి 9, సంక్రాంతి సమీపిస్తోంది. కోడిపందాలకు శిబిరాలు సిద్ధమవుతున్నాయి. పందెం కోళ్ళు ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంటున్నాయి. దీంతో కోస్తాంధ్రలో సందడి నెలకొంటోంది. అక్కడా ఇక్కడా అన్న తేడా లేకుండా ఇదే సందడి నెలకొంది. పందెం కోళ్ళకే కాదు.. అవి పెట్టే గుడ్లకు కూడా భలే డిమాండ్. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 700 రూపాయల వరకు పలుకుతోంది ఒక్క గుడ్డు ధర. పందెంకోడి ఏంటి? గుడ్లు పెట్టడం ఏంటి? అని అనుకుంటున్నారు కదా? తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదివావాల్సిందే. ప్రకాశం జిల్లా తీర ప్రాంతంలోని కొత్తపట్నం, సింగరాయకొండలో గుడ్లను జాతి పెట్టలతో పొదిగించి.. పుంజులను ప్రత్యేకంగా సంరక్షిస్తుంటారు. వాటినే పందెం కోళ్ళుగా బరిలో దింపుతారు. కోస్తాంధ్రతో పాటు ఉభయగోదావరిజిల్లాల్లో కోళ్ల పందాలు జరుగుతాయి. కానీ అక్కడి పుంజులను మాత్రం అందించేది ప్రకాశం జిల్లాపందెం కోళ్లలో రకరకాల కోళ్లు ఉంటాయి. వీటిలో ప్రధానంగా తూర్పుకోడి, పెర్విన్ కోడి, భీమవరం కోడి, ఎర్ర మైల, అబ్రాస్ మైల, కాకి నెమలి, తెల్ల నెమలి, నల్లపడ కోడి, కాకి డేగ, ఎర్ర కక్కెర, తెల్ల కోడి, కాకి నెమలి, పెట్టమారు వంటి పుంజులు సంక్రాంతి బరిలో దిగుతాయి. అయితే ఈ పుంజులకు సంబంధించి పుట్టుక వెరైటీగా ఉంటుంది. నల్ల పెట్ట, డేగ పెట్ట, తెల్ల పెట్ట, బూడిద రంగు పెట్ట, అబ్రాసు పెట్ట, కక్కెర పెట్టలు పందెం కోడిపుంజులతో కలవడం ద్వారా.. గుడ్లు పెడతాయి. కానీ ఇది పొదగవు. ఈ గుడ్లను ప్రత్యేక నాటు కోళ్లతో పొదిగిస్తారు.



అందుకే ఈ గుడ్డుకు అంత ధర. ఒక్కో గుడ్డు 400 నుంచి 700 వరకు విక్రయిస్తారు. డిమాండ్ బట్టి వీటి ధర పెరిగిపోతుంటుంది. అయితే ఈ గుడ్లు తినే కంటే.. పందెం కోళ్ళగా తీర్చిదిద్దేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతుంటారు. భరత్ పెరగడానికి అదే కారణం. నాటు కోళ్లతో పొదిగించే క్రమంలో.. గుడ్డు పెట్టిన తర్వాత మూడు వారాలకు పిల్ల అవుతుంది. అప్పటినుంచి రెండేళ్ల పాటు వాటికి ప్రత్యేక ఆహారం పెడతారు. సుమారు ఏడాదిన్నర పాటు రాగులు, సజ్జలు పెడుతుంటారు. తరువాత ఆరు నెలలు కాలం బాదం, ఖర్జూరం, అంజూర్, యాలుక, రసగుల్లా, రంగుల ద్రాక్ష, క్రిస్మస్, నాటు కోడి గుడ్డు వంటి బలవర్ధకమైన ఆహారాన్ని పెడతారు. కొన్నింటికి పోతు మాంసం కూడా పెడుతుంటారు. దీనిని తినడం ద్వారా పుంజు బలంగా ఉండడమే కాక బరిలో అవతలి పుంజును సమర్ధవంతంగా ఎదుర్కొంటుంది. అయితే కొత్తపట్నం, సింగరాయకొండ మండలాల్లో ఇదో కుటీర పరిశ్రమగా మారింది. కొంతమంది కోడిగుడ్లను అమ్ముకుంటూ ఉపాధి పొందుతుండగా.. మరికొందరు పందెం పుంజులను విక్రయించి జీవనం సాగిస్తున్నారు.

## ఎకరానికి 30 నుంచి 50 లక్షలు

భారత శక్తి ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 9, తెలంగాణలో గేమ్ ఛేంజర్ అవుతుందని భావిస్తోన్న రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలోనే.. మొదటగా నిర్మించదలచిన రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగం నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియలోనూ స్పీడు పెంచారు అధికారులు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో యాదాద్రి జిల్లా అధికారులు.. భూములు కోల్పోతున్న రైతులతో చర్చలు జరుపుతున్నారు. ఇప్పటికే తుర్కపల్లి పరిధిలో రెండు గ్రామాల రైతులతో మాట్లాడారు. మెరుగైన పరిహారం ఇస్తే భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఆ రెండు గ్రామాల రైతులు స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. ఇక.. మిగిలిన గ్రామాల రైతులతోనూ అధికారులు చర్చలు జరపనున్నారు.అయితే.. రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంలో మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, యాదాద్రి జిల్లాల్లో కలిపి మొత్తం 164 కిలో మీటర్లు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. కాగా.. యాదాద్రి భువనగిరి జిల్లాలో 5 మండలాల్లోని 24 గ్రామాల్లో 59 కిలో మీటర్ల నిర్మాణానికి 1800 ఎకరాలకు పైగా భూమి సేకరించాల్సి ఉండగా.. కొన్ని ప్రాంతాల్లోని రైతులు భూములు ఇచ్చేందుకు ఆసక్తి చూపడంలేదు.ఉన్న రైతులకు మంచి పరిహారం ఇచ్చి ఒప్పించి మెప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు.. అధికారులు గ్రామాల బాట పట్టారు. రైతులను బుజ్జగించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలోనే జిల్లా కలెక్టర్హనుమంత రావు క్షేత్రస్థాయికి వెళ్లి బాధిత రైతులతో నేరుగా మాట్లాడుతున్నారు. ముందుగా తుర్కపల్లి మండలంలోనే రీజినల్ రింగ్ రోడ్డు ప్రారంభమవుతుండగా అక్కడి రైతులతో చర్చించారు.భువనగిరి మండలంలో196 ఎకరాలను సేకరించాల్సి ఉండగా.. రాయగిరి గ్రామంలోని 105 ఎకరాలకు చెందిన రైతులు భూమి ఇచ్చేందుకు వ్యతిరేకిస్తున్నారు. సర్వే నంబర్ 215తో పాటు పలు సర్వే నంబర్లలో ఎకరానికి రూ.13.12 లక్షలు, సర్వే నంబర్ 379తో పాటు మిగతా నంబర్లలో రూ.29.40 లక్షలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించగా.. మరింత పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే క్రమంలో.. సర్వే నంబర్ 682 తో పాటు పలు నంబర్లలో రూ.36.75 లక్షల వరకు రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ఉండగా.. బహిరంగ మార్కెట్ ఎకరానికి కోట్లలో పలుకుతోంది. అయితే.. రిజిస్ట్రేషన్వ్యాల్యూను బట్టి రూ.50 లక్షల నుంచి రూ.70 లక్షలకు పైగా గ్రామానికి చెందిన రైతులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్తుండగా.. ఆమేరకు ప్రపోజల్స్ రెడీ చేస్తున్నట్టు పేర్కొన్నారు.మరోవైపు.. తుర్కపల్లి మండలం కోనాపురం, ఇబ్రహీంపూర్లో 38 ఎకరాలకు చెందిన రైతులను కలెక్టర్తో పాటు అడిషనల్ కలెక్టర్ కలిసి మాట్లాడారు. బహిరంగ మార్కెట్లో ఎకరానికి కోటి రూపాయల డిమాండ్ ఉందని.. తమకు కనీసం రూ.50 లక్షలైనా ఇవ్వాలని రైతులు కోరారు. అయితే.. నేషనల్ హైవే రూల్స్ ప్రకారం ఇక్కడ రిజిస్ట్రేషన్వ్యాల్యూకు మూడు రెట్లు మాత్రమే పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని.. ఇలా చూస్తే ఎకరానికి రూ.19 లక్షలే వస్తుందని అధికారులు వివరించారు. అయినప్పటికీ.. ఎకరానికి రూ.30 లక్షల చొప్పున పరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అధికారులు చెప్పిన మాటలకు.. రైతులు సానుకూలత వ్యక్తం చేశారని అధికారులు తెలిపారు. మిగిలిన 22 గ్రామాల రైతులతోనూ మాట్లాడి.. అందరిని ఒప్పిస్తామని అధికారులు ధీమా వ్యక్తం చేశారు.

## గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుందరీకరణ పనులకు శ్రీకారం

భారత శక్తి ప్రతినిధి

గోదావరిఖని స్థానిక 6వ. డివిజన్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సుందరీకరణ పనులకు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ శ్రీకారం చుట్టారు.గోదావరిఖని నగరంలో మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం డిగ్రీ కళాశాలకు చెందిన ప్లే గ్రౌండ్ మొత్తం కేటాయించడం వలన కళాశాల విద్యార్థులకు ఆట స్థలం కొరత ఏర్పడినట్లు, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న కళాశాల ఆవరణం మధ్య నుండి ప్రవహిస్తున్న మురికి కాలువ డైవర్షన్ పనులు, విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం కోసం ఆర్. ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు నిమిత్తం కళాశాల ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓఝా తోటి అధ్యాపక బృందంతో కలిసి విజ్ఞాపన పత్రాన్ని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి అందజేసారు.కళాశాల ప్రిన్సిపాల్ అర్జీ పత్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సత్వరమే స్పందించి సంబందిత మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో ఇదే రోజు సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సుందరీకరణ పనులను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళీ స్వామి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓఝా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి, కార్పొరేటర్ మహంకాళి స్వామి కి, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముస్తఫా, ఇతర నాయకులు కాంపెల్లి సతీస్, పాతిపెల్లి ఐలయ్య, గట్ల రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ. సాంబశివరావు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా. సుబ్బారావు, సీనియర్ అధ్యాపకులు ఎన్. సి. సి. లెఫ్టినెంట్ బి. తిరుపతి, పి. సవిత, ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు డా. నరేష్, డా. కిరణ్మయితో పాటు డా. శారద, డా. శంకరయ్య, పి. శ్రీదేవి, డా. సురేష్, వి. ఆంజనేయులు, డా. అజయ్ కుమార్, డా. రామకృష్ణ, డా. నరేష్, డా. స్రవంతి, కే. అరుణ, ఎస్. సారయ్య, ఇతర అధ్యాపకేతర సిబ్బంది, ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్లు, ఎన్. సి. సి. కాడెట్స్ పాల్గొన్నారు.

# కేసీఆర్ మౌనం ఎన్నాళ్లు...

భారత శక్తి ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 9, (తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు జనంలోకి ఎప్పుడు వస్తారు? 2023వ సంవత్సరం నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఓడిపోయిన తర్వాత నుంచి ఆయన తన గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లోనే ఉంటున్నారు. సంవత్సరం గడిచిపోయినా ఇప్పటివరకు ఆయన



శాసనసభలోకి అడుగుపెట్టలేదు. శాసనసభ్యుడిగా శాసనసభ స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. చిన్న ప్రమాదం కారణంగా కొద్ది మాసాలపాటు విశ్రాంతిలో ఉన్నప్పటికీ ఆయన ఫామ్ హౌస్ నుంచే రాజకీయాలు చేస్తూ ఉన్నారు. కొద్ది రోజులు ఓటమి భారం, ఆ తర్వాత ప్రమాదంలో గాయపడి విశ్రాంతి, ఆ వెనువెంటనే కూతురు కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కొన్ని మాసాలపాటు జైలుకు వెళ్లడం.. వీటితోటే మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుకి సంవత్సర కాలం గడిచిపోయింది.ఆయన ఆరోగ్యం బాగుపడింది. కవిత జైలు నుంచి వచ్చారు. అయినా ఆయన ఇంకా బయటికి రావడంలేదు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్దలు ఎన్నిసార్లు ఎన్ని విధాలుగా కవ్వించినా ఆయననుండి ఎటువంటి స్పందనా లేదు. 'కెసిఆర్ సభకు వస్తే ఏ విషయం మీదనైనా చర్చకు మేము సిద్ధం, ఎన్నిరోజులైనా శాసనసభ సమావేశాలు నిర్వహించడానికి వెనుకాడం' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సవాల్ చేశారు. అయినా కెసిఆర్ నుంచి ఎటువంటి స్పందనా లేదు. నిన్ననే పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఒక మాట అన్నారు. శాసనసభకు రాని వ్యక్తికి ప్రతిపక్ష నాయకుడి హోదా ఎందుకు? అని. ఇంతకూ కెసిఆర్ ఎప్పుడు బయటికి వస్తారు? ఇప్పుడు దీనిమీదనే చర్చ జరుగుతోంది రాజకీయ వర్గాల్లో. ఆయన బయటికి రాకపోవడం గురించి భారత రాష్ట్ర సమితి కార్యాధ్యక్షుడు, మాజీ మంత్రి కెటి రామారావు పత్రికల వారితో మాట్లాడుతూ 'ఓడిపోతే రెస్ట్ తీసుకుంటానన్న కెసిఆర్ అదే పని చేస్తున్నారు ఇప్పుడు. సరైన సమయంలో ఆయన బయటకు వస్తార'ని చెప్పారు. ఆ సరైన సమయం ఎప్పుడు వస్తుందా అని భారత రాష్ట్ర సమితి రెండవ శ్రేణి నాయకులు, కార్యకర్తలు, కెసిఆర్ అభిమానులకంటే ఎక్కువగా ప్రత్యర్థి రాజకీయ వర్గాలే ఎదురు చూస్తున్నట్లుగా ఉంది.ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో జరిగే పార్టీ సభల గురించి కెటి రామారావు ఇటీవల ప్రస్తావించారు. ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ సభను వరంగల్‌లో ఘనంగా నిర్వహించనున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో కెసిఆర్ పునరాగమనం గురించిన ఊహాగానాలు పెద్ద ఎత్తున చెలరేగుతున్నాయి. కెసిఆర్ బయటకు రావడమా, రాకపోవడమా, వస్తే ఎప్పుడు రావడం, ఏ విధంగా రావడం, ఆయన రాజకీయ వ్యూహాలు ఏమిటి అనేది పూర్తిగా ఆ పార్టీకి సంబంధించిన వ్యవహారమే అయినా దాని మీద చర్చ జరగడాన్ని ఎవరూ ఆపలేరు కదా. 1970లలో సిద్దిపేటలో యువజన కాంగ్రెస్ నాయకుడిగా జీవితం ప్రారంభించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోకి దూకి 2014 లో రాష్ట్రాన్ని సాధించుకునే వరకు ఆయన రాజకీయాల్లో చురుకైన పాత్ర నిర్వహించడం కూడా కెసిఆర్ సంవత్సర కాలంగా రాజకీయాలకు ఎందుకు దూరంగా ఉన్నారని చర్చించుకునేందుకు ఆస్కారం కల్పించింది. ఇంతకూ కెసిఆర్ సంవత్సరకాలంగా బయటకు రాకపోవడానికి కారణం ఏమిటి? ముఖ్యమంత్రిగా ఉంటే తప్ప శాసనసభకు వెళ్లరా? సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన కెసిఆర్ ఇలా ఎలా ఆలోచిస్తారు?.ప్రజా తీర్పును మన్నించి ప్రతిపక్షంలోకి వచ్చినవాళ్లు మళ్లీ ఐదు సంవత్సరాలు కష్టపడి ప్రజల మన్నన పొంది తిరిగి అధికారంలోకి రావడానికి పని చేస్తారు. ఇలా అధికారం కోల్పోయిన సీనియర్ రాజకీయ నాయకులు అనేక మంది ప్రతిపక్షంలో ఉండి పని చేయడం, నిర్మాణాత్మక సలహాలు ఇవ్వడం, ప్రభుత్వం సరిగ్గా నడుస్తున్నదీ లేనిదీ గమనించడం, తప్పులు జరిగితే నిలదీయడం, పోరాటాలు చెయ్య డం అనేది అనేక సందర్భాల్లో జరుగుతూ వచ్చేదే. వయసులో తనకంటే చిన్నవాడు ముఖ్యమంత్రి అయ్యారనో, తనకు గిట్టనివాడు ముఖ్యమంత్రి అయ్యారనో శాసనసభ ముఖం చూడని నాయకులు చాలా తక్కువ మంది ఉంటారు. 1980 ద శకంలో ఈశాన్య రాష్ట్రమైన అసోంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించారు. ఆల్ అ స్సాం స్టూడెంట్స్ యూనియన్ (ఆసు)కు నాయకత్వం వహించిన యువకుడు ప్రఫుల్ల కుమార్ మహంత ఆ వెంటనే జరిగిన ఎన్నికల్లో గెలిచి అస్సామ్ గణపరిషత్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అయినప్పుడు, అంతకుముం దు ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హితేశ్వర సైకియా ప్రతిపక్షంలో కూర్చున్నారు. తర్వాత మళ్ళీ ప్రఫుల్లని ఓడించి ఆయన ముఖ్యమంత్రి అయ్యారు మరోసారి. తొలిసారి ముఖ్యమంత్రి అయ్యేనాటికి ప్రఫుల్ల కుమార్ మహంతకు రాజకీయాలతో అసలు సంబంధమే లేదు. విశ్వవిద్యాల యం నుంచి నేరుగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించాడు. హితేశ్వర్ సైకియా కంటే వయసులో కూడా ప్రఫుల్ల చాలా చిన్నవాడు. మరి ఆనాడు హితేశ్వర్ సైకియా తనకంటే ఇంత చిన్నవాడు తనను ఓడించి ముఖ్యమంత్రి అయ్యారని చెప్పి శాసనసభకు పోకుండా ఉన్నాడా? ఇలాంటి ఉదాహరణలు మనకు అనేకం కనిపిస్తాయి. ఇవేవీ చంద్రశేఖరరావు గారిని శాసనసభకు తీసుకువచ్చేందుకు ఉపయోగపడలేదు.ప్రస్తుత శాసనసభలో తన స్థాయి నాయకులెవరూ లేరు కాబట్టి రాకూడదు అనుకుంటున్నారేమో తెలియదు. ఆయన అలా అనుకుంటూ ఉంటే మాత్రం పొరపాటు చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితిగా రూపాంతరం చెందిన తెలంగాణ రాష్ట్ర సమితిలో ఇతర నాయకులు ఎంతమంది ఉన్నా ప్రత్యక్ష రాజకీయాల్లో ఆయన లేకుండా పోవడంవల్ల జరిగే నష్టాన్ని నివారించలేరు. భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి వస్తుందా రాదా అనే విషయం పక్కనపెడితే చంద్రశేఖరరావు ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండటంవల్ల అసలుకే మోసం వస్తుందేమో!ఏప్రిల్ 27న వరంగల్‌లో జరుగుతుందని చెప్తున్న పార్టీ ఆవిర్భావ సభలో కెసిఆర్ ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించబోతున్నారనే విషయం మీద చర్చ జరుగుతున్నది. ఈ సంవత్సర కాలం ఆయన బయటకు రాకుండా ఫామ్ హౌస్‌లో 2023 ఎన్నికల ఓటమికి సంబంధించిన సమీక్షలు జరిపి దిద్దుబాటు చర్యలకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించి వాటిని ఏప్రిల్ నుంచి అమలు చేయడానికి బయటకు వస్తారా? భారత రాష్ట్ర సమితిలో నెలకొన్న ప్రస్తుత పరిణామాలు అలాంటి అభిప్రాయం అయితే కలిగించడం లేదు.ఈ సంవత్సర కాలం పార్టీ కార్యాధ్యక్షుడిగా రాజకీయ వ్యవహారాలన్నీ చక్కబెడుతున్న కెటి రామారావు ఫార్ములా ఈ- కార్ రేసుల వ్యవహారంలో ఎసిబి, ఇడి విచారణని ఎదుర్కోబోతున్న సమయంలోనే ఆయన సోదరి కవిత బిపి కార్డు చేత పట్టుకుని బయటకు రావడం చర్చనీయాంశమైంది. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కొద్ది మాసాలపాటు జుడీషియల్ రిమాండులో తీహారు జైల్లో ఉండి వచ్చిన కవిత నిన్నమొన్నటిదాకా చాలా మౌనంగా ఉన్నారు. ఉద్యమకాలంలో ఆమె ప్రారంభించిన తెలంగాణ జాగృతి కార్యకలాపాలు దాదాపుగా మూతపడ్డాయి. కవిత ఇక రాజకీయాలనుంచి విరమించుకుంటారు అనే ఒక అభిప్రాయం అందరిలో కలుగుతున్న తరుణంలో ఆమె ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డిజిగ్నేటెడ్ కమిషన్‌కు ఒక మెమొరాండం ఇవ్వడం ద్వారా మళ్లీ తెర మీదికి వచ్చారు. స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల విషయం నిర్ధారించడం కోసం రాష్ట్రప్రభుత్వం డెజిగ్నేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.కవిత బయటకు వచ్చిననాటికి ఇంకా కెటిఆర్ మీద ఎసిబి కేసు పెట్టలేదు. మంత్రివర్గ నిర్ణయం లేకుండా ఒక విదేశీ సంస్థకు కోట్లాది రూపాయలు చెల్లించారన్న విషయంలో కేసు పెట్టబోతున్నారనే వార్త మాత్రం బయటకు వచ్చింది. ప్రస్తుతం ఈ కేసును కొట్టివేయాలని చెప్పి కెటి రామారావు కోర్టుకు వెళ్లడం, కోర్టు ఇప్పుడే ఆయనను అరెస్ట్ చేయవద్దని ఎసిబికి ఆదేశాలు జారీ చేయడం తెలిసిందే. ఈ కేసులో కెటి రామారావు అరెస్ట్ కాక తప్పదు, జైలుకుపోక తప్పదు కాబట్టి ప్రత్యామ్నాయంగా కెసిఆరే కవితను బయటికి తీసుకొచ్చారు అని కూడా చెప్పుకుంటున్నారుబయటకు వస్తూనే బిసి రిజర్వేషన్ల అంశం తీసుకుని కవిత ముందుకు పోవడానికి ఇంకో కారణం కూడా ఉండొచ్చు. 2014లో రాష్ట్రం ఏర్పడి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండీ భారత రాష్ట్ర సమితి రైతులకే ప్రాధాన్యత ఇచ్చిన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్న తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో పదకొండు దశల్లో 70 లక్షల మంది రైతులకు 73 వేల కోట్ల రూపాయలు రైతుబంధు పథకం కింద సాయం అందించినా పరాజయం తప్పకపోవడంతో ఇప్పుడు వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ అంశాన్ని ఎత్తుకోవాలని ఆ పార్టీ ఆలోచిస్తున్నట్టు అర్థం అవుతున్నది. రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్న గ్రామీణ తెలంగాణాలోనే భారత రాష్ట్ర సమితికి గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో ఎక్కువ నష్టం జరిగిన విషయం తెలిసిందే.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో తెలంగాణ జనాభాలో 55 శాతం బిసిలే అన్న లెక్కలు తేలడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్ల శాతం నిర్ణయించడానికి ప్రభుత్వం డిజిగ్నేటెడ్ కమిషన్‌ను నియమించడం, ఆ కమిటీ కూడా రేపో మాపో తన నివేదిక సమర్పించనుండటం కూడా బిఆర్ఎస్ బిసి అంశాన్ని తీసుకుని ముందుకు పోవాలనుకోవడానికి కారణం కావచ్చు. అధికారంలో ఉన్నంత కాలం బిసిలను బిఆర్ఎస్ పట్టించుకోలేదని, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక కూడా నాయకత్వం ఒకే కుటుంబం చేతుల్లో ఉన్నదనే విమర్శలు అధికారపక్షం నుండి ఎదుర్కోవాల్సి రావడం కూడా మరో కారణం కావచ్చు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విలేఖరులతో మాట్లాడుతూ బిసిల మీద అంత ప్రేమ ఉంటే బిఆర్ఎస్ మూడు ప్రధాన పదవుల్లో (పార్టీ అధ్యక్షుడు, కార్యాధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకుడు) ఒకటి బిసిలకు ఇవ్వొచ్చు కదా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిల రిజర్వేషన్లను ఖరారు చేసి వచ్చే నెల ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికలకు పోవచ్చునన్న వార్త వినిపిస్తున్నది. మరి కవిత ప్రస్తుతం ఎత్తుకున్న బిసి జెండా బిఆర్ఎస్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్ఫలితాలను ఇస్తుందో లేదో చూడాలి.

## ఢిల్లీకి చేరిన తెలంగాణ వ్యవహారాలు

# సుప్రీం కోర్టుకు ఇరు పక్షాలు



హైదరాబాద్, జనవరి 9, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఫార్ములా ఈ- రేసు వ్యవహారంలో ఎసిబి నమోదు చేసిన కేసును కొట్టి వేయాలంటూ కెటిఆర్ క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు కెటిఆర్ క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ వ్యూహాలను పదును పెట్టాయి. ఫార్ములా ఈ- రేసు వ్యవహారంలో ఎసిబి నమోదు చేసిన కేసు వ్యవహారం బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ సర్కార్‌గా ఒక పార్టీ నేతలు ఆరోపణలు చేస్తే మరో పార్టీ నేతలు ప్రత్యారోపణలు చేస్తున్నారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో కెటిఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లానున్నారంటూ వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం వెంటనే సుప్రీం కోర్టుకు వెళ్లింది. ఈ కేసులో ముందుగానే కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పుపై కెటిఆర్ ఒకవేళ పిటిషన్ వేస్తే తమ వాదనలూ వినాలని ప్రభుత్వం అందులో కోరింది. అలాగే హైకోర్టు క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన నేపథ్యంలో నందినగర్‌లోని కెటిఆర్ నివాసం వేదికగా గులాబీ నేతలు భవిష్యత్ వ్యూహరచనలో పడ్డారు. లీగల్ టీంతో కెటిఆర్ సంప్రదింపులు జరిపారు.ఈ కేసులో తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని వ్యాఖ్యానించారు. హైకోర్టు తీర్పు అనంతరం తనను కలిసిన నేతలతో సమావేశమైన ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. ఫార్ములా ? ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని అంశాలను తాను పలుమార్లు స్పష్టంగా చెప్పానని, తప్పిదాలు ప్రశ్నిస్తున్నందుకే ప్రభుత్వం కక్ష గట్టి అక్రమ కేసు పెట్టిందని కెటిఆర్ నేతలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక దృష్టి మరల్చే ప్రయత్నంలో భాగంగా అక్రమ కేసులు పెడుతోందని, జరగబోయే అన్నింటికీ సిద్ధంగానే ఉన్నానని కెటిఆర్ నేతలతో అన్నట్లు సమాచారం. ప్రజల పక్షాన పోరాడాలని, కాంగ్రెస్ గ్యారంటీలు, హామీల అమలు పైనే దృష్టి సారించాలని బిఆర్ఎస్ నాయకత్వానికి చెప్పినట్లు తెలిసింది. ఫార్ములా ఈ రేసు కేసు వ్యవహారంలో ప్రభుత్వం ముందస్తుగా సుప్రీం కోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో కెటిఆర్ ముందస్తు బెయిల్ కోసమైనా, లేకపోతే హైకోర్టును తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుకు వెళితే, ప్రభుత్వం తరపున వాదనలు విన్న తర్వాతే సుప్రీంకోర్టు తదుపరి ఉత్తర్వులు జారీ చేయనుందిఫార్ములా- ఈ కార్ రేస్ కేసులో కెటిఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కెటిఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను రాష్ట్ర హైకోర్టు మంగళవారం కొట్టివేయడంతో ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. బిఆర్ఎస్ న్యాయవాదుల బృందం కేసును సుప్రీంకోర్టులో దాఖలు చేసింది. బుధవారం లేదా గురువారం కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని కెటిఆర్ తరఫు న్యాయవాదులు తెలిపారు.ఫార్ములా ఈ- రేసు కేసు వ్యవహారంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను కూడా ఎత్తివేసిన నేపథ్యంలో ఏక్షణమైనా కెటిఆర్ అరెస్ట్ ఖాయమనే ప్రచారం జరుగుతోంది. ఎసిబి కెటిఆర్‌కు రెండు సార్లు నోటీసులు ఇచ్చింది. ఈనెల 6న రావాలని కెటిఆర్‌కు ఎసిబి నోటీసులు ఇవ్వగా.. విచారణ కోసం ఎసిబి కార్యాలయానికి వెళ్లారు. అయితే న్యాయవాదితో విచారణకు రావడంతో పోలీసులు లోపలికి అనుమతించలేదు. న్యాయవాది ఉంటేనే విచారణకు వస్తానని కెటిఆర్ పట్టుబట్టిన విషయం తెలిసిందే. చివరకు ఎసిబికి కెటిఆర్ లిఖితపూర్వకంగా లేఖ రాసి, విచారణకు హాజరుకాకుండాను వెనుతిరిగి వెళ్లిపోయారు. దీంతో కెసిఆర్‌కు ఎసిబి మరోసారి నోటీసులు ఇచ్చింది. ఈనెల 9న విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో ఎసిబి పేర్కొంది.ప్రస్తుతం క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో ఇడి, ఎసిబి నోటీసులపై కెటిఆర్ స్పందన ఎలా ఉండబోతుంది.. విచారణకు హాజరు అవుతారా.. లేదా..? అనే ఉత్కంఠ నెలకొంది. ఒకవేళ కెటిఆర్ అరెస్టు అయితే తర్వాత కేసును న్యాయపరంగా ఎదుర్కోవడంతో పాటు పార్టీ వ్యవహారాలు ఎవరు చూసుకుంటారనే చర్చ పార్టీ వర్గాలో జరుగుతున్నట్లు సమాచారం. కెటిఆర్ అరెస్టు అయితే ఎన్ని రోజులు జైలులో ఉండాల్సి వస్తుంది?? ఈ కేసులో త్వరగా బెయిల్ లభిస్తుందా..లేదా..? తదితర అంశాలను బేరీజు వేసుకుని ముందుగానే బిఆర్ఎస్ పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలపై కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సమాచారం

## అరపైసా అవినీతి చేయలేదు

హైదరాబాద్ , జనవరి 9

తెలంగాణ ప్రతిష్ఠ పెంచడానికి, గతంలో ఎన్నో ప్రయత్నాలు చేశాం. ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి వెళ్లి మీలా దొరికిపోయిన దొంగను కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం అయన మీడియాతో మాట్లాడాతూ నేను అరపైసా అవినీతి కూడా చేయలేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను అంతర్జాతీయం చేయడానికి ప్రయత్నించాం. మీలా బావమరుదులకు కోట్లాది రూపాయల కాంట్రాక్టు మేం కట్టబెట్టలేదు. నిజం నిలకడమీద తెలుస్తుందని అన్నారు.

420 హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటాం. వెయ్యి కేసులు పెట్టినా ఎదుర్కొంటాం. న్యాయస్థానాలపై మాకు గౌరవం ఉంది. మేం నిజాయితీగా ఉంటాం, మీలా నీచపు పనులు చేయలేదు. అవసరమైతే చస్తా తప్ప లుచ్చా పనులు చేయనని అన్నారు.

========================

# కేసుల నుంచి బయిట పడేదెలా..

భారత శక్తి ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 9, (బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై వరసగా ఫిర్యాదులు అందుతున్నాయి. ఆయన పదేళ్ల కాలంలో ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారని అందరికీ తెలిసిందే. పేరుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అయినా ఎక్కువగా నిర్ణయాలు కేటీఆర్ తీసుకునే వారు అని అందరూ ఒప్పుకునే విషయమే.



కేసీఆర్ ప్రగతి భవన్ బయటకు రారు. సచివాలయానికి కూడా ఆయన రాక అరుదుగా ఉండేది. అందుకే కేటీఆర్ పైనే ఎక్కువ మంది ఆధారపడే వారు. ఆయన చెప్పినట్లుగానే అధికారులు సయితం నిర్ణయం తీసుకునేవారు. ఇది అందరికీ తెలిసిందే. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సయితం కేటీఆర్ ఆదేశాల ప్రకారం నడుచుకునే వారు. ఆయన తీసుకునే నిర్ణయమే ఫైనల్ అయ్యేది. ఒకరకంగా చెప్పాలంటే కేటీఆర్ షాడో సీఎంగా చెలాయించారన్నది అందరికీ తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయనపై వరసగా కేసులు నమోదవుతున్నాయి. ఫార్ములా ఈ రేసు కేసులో కూడా క్విడ్ ప్రోకో జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తుంది. ఏసీబీ ఈ మేరకు కేసు నమోదు చేసింది. రేపు విచారణకు వెళ్లాల్సి ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ముూలా ఈ కారు రేసు వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా ఈఎఫ్ఓకు నిధులు బదలాయింపు.. అగ్రిమెంట్‌కు ముందే నిధులు చెల్లింపు వల్ల ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఏసీబీ ఆరోపిస్తుంది. అదే సమయంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా విచారణ చేస్తున్నారు. అవుటర్ రింగ్ రోడ్డు అక్రమాణలపై అవినీతి జరిగిందని బీసీ నేత యుగంధర్ గౌడ్ ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఓఆర్ ఆర్ టెండర్లలో 7,380 కోట్ల మేరకు అవినీతి జరిగిందంటూ అందిన ఫిర్యాదు కూడా కేటీఆర్ మెడకు చుట్టుకునే అవకాశాలు లేకపోలేదు. అయితే ఇప్పటివరకూ ఏసీబీకి ఫిర్యాదు మాత్రమే అందింది. కేసు ఇంకా నమోదు చేయలేదు. ఇంత పెద్దమొత్తంలో నిధులు దుర్వినియోగం జరిగాయన్న ఫిర్యాదు అందడంతో ఖచ్చితంగా ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. దీంతో కేటీఆర్ పై వరస కేసులు నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే సమయంలో దీంతో పాటు మరికొందరు కూడా కేటీఆర్ పై ఫిర్యాదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఓఆర్ఆర్ లో జరిగిన అవీనీతిపై ఈడీకి కూడా ఫిర్యాదు చేశారు.

## కేసీఆర్ మిస్సింగ్ ప్రకటనల కలకలం

భారత శక్తి ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 9, ( : బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ బీజేపీ భారీ షాకిచ్చింది. ఏకంగా మాజీ సీఎం కేసీఆర్ కనిపించడం లేదంటూ, ఓ పోస్టర్ ను రిలీజ్ చేసిన బీజేపీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. తెలంగాణ ఎన్నికల అనంతరం మాజీ మంత్రి కేసీఆర్ పార్టీ వ్యవహారాలు చూస్తున్నట్లుగా భావించవచ్చు. కానీ ఒక్కసారి మాత్రమే అసెంబ్లీ వైపుకు వచ్చిన కేసీఆర్, మరలా అటువైపు కూడ రాలేదు. అసెంబ్లీ సమావేశాల సమయంలో మాత్రం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాలకు వస్తారని అందరూ భావించారు కానీ అలా జరగలేదు. అలాగే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాపం తెలిపేందుకు స్పీకర్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అందుకు కూడ కేసీఆర్ గైర్హాజరయ్యారు. ముందుగా బీఆర్ఎస్ నేతలు మాత్రం ఆరోజు తప్పక వస్తారని కూడ భావించారు. కానీ కేసీఆర్ రాకపోవడంతో, పార్టీ నేతలు కూడ షాక్ కు గురయ్యారట. ఎన్నికల సమయం నుండి కేసీఆర్ కంటే కేటీఆర్ స్పీడ్ పెంచి పార్టీ వ్యవహారాలు చూస్తున్నారు. అంతలోనే ఎమ్మెల్సీ కవితకు కూడ బెయిల్ రావడంతో వీరిద్దరూ, జిల్లాల పర్యటనలు కూడ సాగిస్తున్నారు. తాజాగా ఫార్ములా ఈ కార్ రేస్ కు సంబంధించి కేటీఆర్ పై కేసు కూడ నమోదైంది. ప్రస్తుతం ఈ విషయం న్యాయస్థానం వరకు వెళ్ళింది.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కేసీఆర్ బయటకు వస్తారని అందరూ భావించారు. అంతేకాదు పలుమార్లు కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి కూడ పలుమార్లు బహిరంగ సభ వేదికల ద్వార కోరారు. తమ ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని కూడ సీఎం కోరారు. వాటికి కేసీఆర్ నుండి ఎటువంటి స్పందన కనిపించకపోగా, కేటీఆర్ మై హూనా అంటూ స్పందించారు. తాజాగా ఇదే విషయంపై బీజేపీ ఓ ట్వీట్ చేసింది.పదేళ్లు అధికారం అనుభవించిన మాజీ సీఎం కేసీఆర్ కనుబడుట లేదని, ఆయన హోదా ప్రతిపక్ష నేత అంటూ పోస్టర్ ను బీజేపీ విడుదల చేసింది. తెలంగాణను పదేళ్లు దోచుకొని, ప్రజలు ఓడిస్తే ప్రతిపక్షంలో కూడ కూర్చోకుండ కాంగ్రెస్ ను ప్రశ్నించకుండ ఉన్నట్లు పోస్టర్ లో ప్రచురించారు. బీజేపీ సోషల్ మీడియా ద్వార విడుదలైన ఈ పోస్టర్ ఇప్పుడు వైరల్ గా మారింది. మరి దీనికి బీఆర్ఎస్ రిప్లై ఎలా ఉంటుందో వేచిచూడాలి.

## వామపక్షాల నిరసన ర్యాలీ

విశాఖపట్నం

రాష్ట్రంలో కూటమిప్రతం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా విశాఖ వచ్చిన ప్రధాని మోడీ, ఉత్తరాంధ్ర ప్రజలను తీవ్రంగా మోసగించారని, మోడీ ఒక దేశద్రోహి అని వామపక్ష పార్టీల నాయకులు ఆరోపించారు.విశాఖ సాక్షిగా మోదీ మరోసారి ద్రోహం చేశారని మండి పడ్డారు.ఈ మేరకు విశాఖ జగదాంబ జంక్షన్ వద్ద వామపక్షా నాయకులు నిరసనకు దిగారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఉపసంహరణ,సొంత ముడి ఇనుప గనులు కేటాయింపు, కాపిటల్ రీ స్ట్రచ్చరింగ్ క్రింద 18 వేల కోట్లు పై ప్రధాని ప్రకటన చేయక పోవటం విశాఖకు, ఉత్త రాంధ్రకు మరో సారి ద్రోహం చేయడమే అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు కనీసం విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఒక్క మాట కూడా మాట్లాడకుండా ఆర్సిలార్ మిట్టల్ స్టీల్ కి అవసరమైన ముడి ఇనుప గనుల సరఫరా, ఇతర అనుమతులు గురించి సాగిల పడి మాట్లాడటం విశాఖ స్టీల్ ప్లాంట్ కి ద్రోహం చేయడమేనన్నారు. కేంద్ర బిజెపి,రాష్ట్ర టిడిపి, జనసేన కూటమి కలిసి విశాఖ స్టీల్ ప్లాంట్ ను మిట్టల్ కి బలిచ్చేలా కుట్ర పన్నినట్టు ఈ రోజు మోడీ బహిరంగ సభతో తేలిపోయిందన్నారు. దీనికి టిడిపి, జనసేన కూటమి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

# భారత్ మెట్రో... నయా రికార్డ్...

భారత శక్తి ప్రతినిధి

న్యూఢిల్లీ, జనవరి 9, )ప్రపంచవ్యాప్తంగా రెండవ అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌తో దేశంగా అవతరించేందుకు భారతదేశం సిద్ధమవుతోంది. అర్బన్ మొబిలిటీలో ప్రధాన మైలురాయిని సాధించడానికి సిద్ధంగా ఉంది. భారత్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్ 1000 కి.మీలకు పెరిగింది. ఇంత పెద్ద నెట్‌వర్క్‌తో, చైనా, అమెరికా తర్వాత ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద మెట్రో రైలు నెట్‌వర్క్ కలిగిన దేశంగా భారతదేశం అవతరించింది.ఈ క్రమంలోనే మెట్రో సేవలను మరింత విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఢిల్లీ మెట్రో మెజెంటా లైన్ పొడిగింపును ప్రధాని నరేంద్ర మోదీ నేడు ప్రారంభించనున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్, ఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ మధ్య నిర్మించిన ఢిల్లీ–ఘజియాబాద్–మీరట్ నమో భారత్ కారిడార్‌లోని 13 కిలోమీటర్ల పొడవైన సెక్షన్‌ను కూడా ఆయన ప్రారంభిస్తారు. సాహిబాబాద్, న్యూ అశోక్ నగర్ మధ్య నమో భారత్ కారిడార్‌లోని 13 కిలోమీటర్ల అదనపు ఢిల్లీ సెక్షన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు. కొత్తగా ప్రారంభించే 13 కి.మీ విభాగంలో, ఆరు కి.మీ భూగర్భంలో ఉంది. కారిడార్‌లోని ఆనంద్ విహార్‌లోని ప్రముఖ స్టేషన్‌ను కలిగి ఉంది. భూగర్భంలో నమో భారత్ రైళ్లు నడపడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు.వేగవంతమైన పట్టణీకరణ ద్వారా ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవడంలో అర్బన్ మొబిలిటీ ప్రాముఖ్యత పెరుగుతోంది. ప్రస్తుతం, భారతదేశంలోని 23 నగరాల్లో 993 కిలోమీటర్ల మెట్రో రైలు పరుగులు పెడుతోంది. అదనంగా, మరో 28 నగరాల్లో మరో 997 కిలోమీటర్ల మెట్రో నెట్‌వర్క్ నిర్మాణంలో ఉంది. మెట్రో ప్రాజెక్టులతో పాటు, భారతదేశం ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్స్ లో కూడా పెట్టుబడి పెడుతోంది. ఇది ప్రధాన నగరాలు, పట్టణ కేంద్రాలను కలుపుతూ ఏకీకృత పట్టణ చలనశీలత పర్యావరణ వ్యవస్థను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రాంతీయ కనెక్టివిటీలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని భావిస్తోంది ఖీఖీమీ.పట్టణీకరణలో ఒక సంచలనాత్మక ఆవిష్కరణ 'వన్ నేషన్ వన్ కార్డ్' కార్యక్రమం. మార్చి 2019లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ (ఔఅఓఅ) ఒకే కార్డుతో మెట్రో, రైలు, బస్సు, ఇతర ప్రజా రవాణా వ్యవస్థల్లో అతుకులు లేని ప్రయాణాన్ని అనుమతిస్తుంది. ఈ చొరవ



లక్షలాది మంది ప్రయాణికులకు ప్రజా రవాణాను సులభతరం చేయడం, ఏకీకృతం చేయాలనే ప్రభుత్వ దృక్పథానికి ఉదాహరణ.మెట్రో నెట్‌వర్క్, పట్టణ రవాణా వ్యవస్థలను విస్తరించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలు స్థిరమైన, సమర్థవంతమైన పట్టణ చలనశీలతను ప్రోత్సహించడానికి ఒక పెద్ద దృష్టిలో భాగం. 2025 నాటికి, దాదాపు 2,000 కిలోమీటర్ల మెట్రో రైలు 51 నగరాల్లో పని చేయడం లేదా నిర్మాణంలో ఉండటంతో, భారతదేశం అర్బన్ మొబిలిటీ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్‌గా స్థిరపడుతుంది. పట్టణ వాసులకు వేగవంతమైన రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. భారతదేశం వేగంగా విస్తరిస్తున్న మెట్రో నెట్‌వర్క్, వినూత్న అర్బన్ మొబిలిటీ సొల్యూషన్‌లు నగరాల పనితీరును మారుస్తున్నాయి. సమర్థవంతమైన రవాణా వ్యవస్థను రూపొందించడంపై ప్రభుత్వం దృష్టి సారించడం పట్టణ నివాసితులకు ఉజ్వల భవిష్యత్తును హామీ ఇస్తుంది. ప్రయాణాన్ని వేగంగా, మరింత అందుబాటులోకి తీసుకువస్తుంది. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్ పట్టణ చైతన్యాన్ని పునర్నిర్వచించే దిశగా భారతదేశం ప్రతిష్టాత్మక ప్రయాణం ప్రారంభం మాత్రమే.

# పవిత్ర పరమ దినం ముక్కోటి ఏకాదశి

ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే 'మార్గం' మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం వద్ద భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు. ఈ రోజు మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా చెబుతారు. ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం, అమృతం రెండూ పుట్టాయి. ఈ రోజునే శివుడు హాలాహలం మింగాడు. మహాబారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉంది.

ఈ రోజున వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, ప్రవచనాలు, ప్రసంగాలు ఉంటాయి. ఈ రోజున ముఖ్యమైనవి ఉపవాసం, జాగరణ. అటు తర్వాత జపం, ధ్యానం.



విష్ణుపురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకంగా ఉన్నా మహావిష్ణువు వారి కోసం తన వైకుంఠ ద్వారాలను తెరిచాడనీ, తమ కథ విని, వైకుంఠ ద్వారం గుండా వస్తున్న విష్ణు స్వరూపాన్ని చూసిన వారికి వైకుంఠం ప్రవేశం కల్పించాలనీ వారు కోరారు. అందుజేతనే ఆ రోజును వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు. మామూలు రోజుల్లో దేవాలయాల ఉత్తర ద్వారాలు మూసి ఉంచుతారు. కానీ ఈ రోజు భక్తులు ఆ ఉత్తరద్వారం గుండా వెళ్ళి దర్శనం చేసుకొంటారు. తిరువతిలో కూడా ఈ రోజును వైకుంఠద్వారం పేరిట ఉన్న ప్రత్యేక ద్వారాన్ని తెరిచి ఉంచుతారు.

పద్మ పురాణం ప్రకారం విష్ణువునుంచి ఉద్భవించిన శక్తి ముర అనే రాక్షసుడిని సంహరించిన రోజు వైకుంఠ ఏకాదశి. ముర అనే రాక్షసుడి దురాగతాలు భరించలేక దేవతలు విష్ణువు శరణువేడగా ఆయన వాడితో తలపడి వాడిని సంహరించేందుకు ప్రత్యేక అస్త్రం కావాలని గ్రహించి బదరికాశ్రమంలోని హైమావతి గుహలోకి ప్రవేశించాడు. అక్కడ విశ్రమిస్తున్న విష్ణువును ముర సంహరించేందుకు ప్రయత్నించగా ఆయన నుంచి ఒక శక్తి ఉద్భవించి తన కంటి చూపుతో మురను కాల్చి వేసింది. అప్పుడు విష్ణువు సంతసించి ఆమెకు ఏకాదశి అని పేరు పెట్టి వరం కోరుకోమని చెప్పాడు. ఆ రోజున ఉపవాసం ఉన్న వారి పాపాలను పరిహరించాలని ఆమె కోరింది. ధనుర్మాస శుక్ల ఏకాదశి రోజున ఉపవాసం ఉన్న వారికి వైకుంఠప్రాప్తి కలుగుతుందని విష్ణువు వరమిచ్చాడు. వైకుంఠ ఏకాదశి రోజు ముర బియ్యంలో దాక్కుంటాడని, అందుకే బియ్యంతో చేసిన ఏ పదార్థం తినకుండా ఉండాలని అంటారు. ఈ రోజున ఉపవాసం ఉంటే మిగతా 23 ఏకాదశులు ఉపవాసం ఉన్నట్టే అని విష్ణుపురాణం చెబుతోంది. ముర అంటే తామసిక, రాజసిక గుణాలకు, అరిషడ్వర్గాలకు ప్రతీక. వీటిని ఉపవాస జాగరణల ద్వారా జయిస్తే సత్వ గుణం లభించి తద్వారా ముక్తికి మార్గం ఏర్పడుతుంది. వరి అన్నంలో ముర నివాసం ఉంటాడు కనుక మందబుద్ధిని ఇచ్చిని జాగురూకతను దెబ్బతీస్తాడని అంతరార్థం.ఏకాదశినాడు ఉపవాసం ఉండి, ద్వాదశినాడు అన్న దానం చేస్తారు. ఒకరోజు భోజనం చేయక తరువాతి రోజు చేయడం వలన జిహ్వకు భోజనం రుచి తెలుస్తుంది.

గీతోపదేశం జరిగిన రోజు కనుక 'భగవద్గీత' పుస్తకదానం చేస్తారు.

వైకుంఠ ఏకాదశి పేరు

వైకుంఠ ఏకాదశి అనే పేరులో వైకుంఠ, ఏకాదశి అని రెండు పదాలున్నాయి. వైకుంఠ శబ్దం ఆకారాంత పుంలింగం. ఇది విష్ణువునూ, విష్ణువుండే స్థానాన్ని కూడా సూచిస్తుంది. చాక్షుస మన్వంతరంలో వికుంఠ అనే ఆమె నుండి అవతరించినందున విష్ణువు "వైకుంఠః" (వైకుంఠుడు) అయ్యాడు. అదేకాక జీవులకు నియంత, జీవులకు సాక్షి, భూతముల స్వేచ్ఛావిహారాన్ని అణచేవాడు - అని అర్థాలున్నాయి.

# మానుకోటలో గులాబీ దిక్కెవరు

వరంగల్, జనవరి 9, పదేళ్లు చెలాయించిన నేతలు ఓడిపోయిన తర్వాత ఇప్పుడు పార్టీ ఆఫీసు గుమ్మం కూడా తొక్కడం లేదంట. దాంతో అక్కడ బీఆర్ఎస్ ఆఫీసు కూడా మూతపడిందంట. కారు పార్టీకి అంత దారుణమైన పరిస్థితి ఎక్కడ దాపురించింది?నియోజకవర్గ బాస్‌లు ఎమ్మెల్యేలే.. వారు చెప్పిందే ఫైనల్.. వారు సై అంటే సై, నై అంటే నై.. ఇలా గత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ ఫుల్ పవర్స్ ఇచ్చాడు. ఇంకేముంది వారి ఆగడాలు నియోజకవర్గంలో మితిమీరి పోయాయి. సొంత పార్టీ నేతలను సైతం పట్టించుకోలేదు. ఇలా మాజీ ఎమ్మెల్యేలు అందినకాడికి దోచుకున్నారు. ఈ క్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గంలో సైతం అప్పటి ఎమ్మెల్యే బాణోత్ శంకర్ నాయక్ అవినీతి కి అడ్డు అదుపు లేకుండా పోయింది. పార్టీ ని పక్కన పెట్టి తన సొంతవారి కోసం చేయాల్సిదంతా చేసుకున్నారు. ముందు నుంచి గులాబీ జెండా పట్టిన వారికి మొండి చేయి చూపించారు.తహశీల్దార్ మొదలుకొని కలెక్టర్ వరకు, ఎస్సై నుండి ఎస్పీ వరకు బెదిరింపులు పాల్పడినట్లు శంకర్‌నాయక్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఆయన చెప్పిన పని చేయకుంటే గులాబీ బాస్ కేసీఆర్ కి చెప్పి ట్రాన్స్‌ఫర్ చేయించి, ఎక్కడా కూడా పోస్టింగ్ లేకుండా చేయిస్తానని వార్నింగ్ ఇచ్చే వారంట. ఓ ప్రభుత్వ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా తో దురుసుగా వ్యవహరించారు. దాంతో ఆమె జిల్లా ఎస్పీకి, ఎయా సంఘానికి ఫిర్యాదు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని శంకర్ నాయక్ ఏకంగా జిల్లా కలెక్టర్ ను బదిలీ చేయించారు. అప్పట్లో ఆమెకు ప్రాధాన్యత లేని పోస్టింగ్ ఇచ్చారు. అలా శంకర్ నాయక్ చెలరేగి పోవడానికి కేసిఆర్, కేటీఆర్‌ల అండదండటే కారణమంటారు.అదలా ఉంటే బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మకాం మార్చారు. తన సొంత గ్రామం అయిన పాలకుర్తి నియోజకవర్గంలోని ఊకల్ గ్రామం కు పరిమితం అయ్యారు. దాంతో మహబూబాబాద్ బీఆర్ఎస్ శ్రేణులు బాగోగులు ఎవరికి చెప్పుకోవాలి అని తలలు పట్టికున్నాయి. నియోజకవర్గంలో ఉన్న ఇంటికి తాళం వేసి ఉండడంతో నిరాశ తో వెనుతిరిగుతున్నారు. ఇక జిల్లా పార్టీ అధ్యక్షురాలు గా ఉన్న మాజీ ఎంపీ కవిత కూడా హైదరాబాద్ లో ఉంటున్నారు. ఈమె సైతం కేటిఆర్ కు బినామీ ఉంటూ అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎంపీగా ఉన్నప్పుడు పార్టీ శ్రేణులను పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి.కవిత ఇంటికి కూడా తాళం వేసి ఉంటుంది. ఎప్పుడో ఓ సారి అలా వచ్చి ఇలా వెళ్లిపోతున్నారంట. ఇక ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ , జిల్లా నుండి స్త్రీ ,శిశు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గా ప్రాతినిధ్యం వహించారు. ఈమె కూడా వ్యక్తిగతంగా వందల కోట్ల ఆస్తులు కూడా బెట్టారని జిల్లాలో టాక్. ఒక్క గిరిజనుడిని కూడా ఎదగనివ్వలేదన్న విమర్శలున్నాయి. ఆమె కూడా జిల్లా లో అందుబాటులో ఉండటం లేదు. ఆమె ఇంటికి కూడా తాళమే స్వాగతం పలుకుతుంది. ఇక జిల్లా కేంద్రంలో లో మిగిలింది ఎమ్మెల్సీ తక్కళ్ల పల్లి రవీందర్ రావు.. ఈయన రూటే సెపరేటు. పార్టీ క్యాడర్ కానీ, పార్టీ పనులు కానీ పట్టించుకోరు. నిత్యం కేసీఆర్ భజన చేయడమే ఆయన పని. ఆయన కేవలం తన వర్గం కోసమే పనిచేస్తారంట.అప్పుడు అధికారం లో ఉన్నప్పుడు పార్టీ తో రాజభోగాలు అనుభవించి, వ్యక్తి గతంగా ఎంతో లాభపడి ప్రస్తుతం ఎవరూ నియోజకవర్గంలో అందుబాటులో లేకపోవడంతో క్యాడర్ మొత్తం గుర్రు గా ఉన్నారు. జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ , మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ కవిత వేర్వేరు గా క్యాంపు కార్యాలయాలను పోటాపోటీగా ఏర్పాటు చేసుకున్నారు. ఇక అప్పటి బీఆర్ ఎస్ ప్రభుత్వం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని నిర్మించింది. ఇప్పుడు అవన్ని మూతపడ్డాయి. అధికారం పోయాక జనాలు మాకు ఎందుకు అనుకున్నారో ఏమో అటు జనానికి, ఇటు కేడర్‌కి ఎవరూ అందుబాటులో లేకుండా పోయారు. మొత్తానికి మానుకోటలో బీఆర్ఎస్ నేతల క్యాంపు కార్యాలయాలకు , బీఆర్ఎస్ కార్యాలయానికి తాళం పడటం చర్చనీయాంశంగా మారింది. అందుబాటులో ఉంటే పార్టీ క్యాడర్ కు బాధలు,కష్టలలో పాలు పంచుకోవాల్సి వస్తుందని, ఆర్థిక భారం మీద పడుతుందని కూడా జిల్లా కార్యాలయంతో పాటు అందరి క్యాంపు కార్యాలయం కు తాళం వేసుకున్నట్లు ప్రజల్లో టాక్ వినిపిస్తుంది. గత ఏడాది మొత్తం లో కేవలం 5 సార్లు మాత్రమే పార్టీ కార్యాలయం తాళం తీశారని, తీసినప్పుడల్లా గంట సమయం కు మించి ఉంచలేదని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. దీన్ని బట్టి చూస్తే బీఆర్ ఎస్ శ్రేణుల్లో వారి పట్ల , పార్టీ పట్ల ఎంత వ్యతిరేకత ఉందో అర్థం అవుతుంది.

## ఆయన గానం స్వరరాగ గంగా ప్రవాహం

**-నేడు గాన గాంధర్వుడు కెజె యేసుదాసు జన్మదినం**

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ఆయన గానం స్వరరాగ గంగా ప్రవాహం. ఆయన పాడుతుంటే.. దేవతలు సైతం తన్మయత్వంలో పొందుతారు..ఆయనేగాన గాంధర్వుడు కెజె యేసుదాసు.

కట్టస్సేరి జోసెఫ్ యేసుదాస్ 1940 జనవరి 10న కేరళ లోని కొచ్చిలో ఓ క్యాథలిక్ కుటుంబానికి చెందిన అగస్టిన్ జోసెఫ్, ఎలిజబెత్ జోసెఫ్ దంపతులకు జన్మించారు. అతని తండ్రి మలయాళ శాస్త్రీయ సంగీత గాయకుడు, రంగస్థల నటుడు. అతనికి నటునిగా, భాగవతార్ గా ఆయనకు మంచి పేరుండేది. ఆయనకు మంచి ప్రతిభ ఉన్నా ఆర్థికంగా మాత్రం వెనుకబడి ఉండేవారు. యేసుదాసు తన ఐదుగురు పిల్లలో పెద్దవాడు, అతని తరువాత ముగ్గురు తమ్ముళ్ళు, ఒక చెల్లెలు ఉన్నారు.

కె జె ఏసుదాసు భారతీయ శాస్త్రీయ సంగీత కళాకారుడు, భారతీయ సినిమా నేపథ్య గాయకుడు. అతను భారతీయ శాస్త్రీయ, భక్తి, సినిమా పాటలు పాడాడు. అతను తన ఐదు దశాబ్దాల కళా జీవితంలో వివిధ భారతీయ భాషలైన మలయాళం, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, బెంగాలీ, ఒరియా భాషలతో పాటు అరబిక్, ఆంగ్లం, లాటిన్, రష్యన్ భాషలలో సుమారు 80వేల పాటలను పాడాడు. అతనిని గాన గంధర్వన్ గా కూడా పిలుస్తారు. అతను అత్యంత బహుముఖ, ఆల్ టైమ్ గ్రేటెస్ట్ ఇండియన్ సింగర్ గా పరిగణించబడ్డాడు. అతను భారతీయ భాషలలో పంజాబీ, అస్సామీ, కొంకణి, కాశ్మీరీ భాషలు తప్ప అన్ని భారతీయ భాషలలో కూడా పాటలు పాడాడు. అతను 1970, 1980 లలో అనేక మలయాళ చలనచిత్ర పాటలను కూడా కూర్చాడు. అతను ఉత్తమ పురుష నేపథ్య గాయకునిగా జాతీయ పురస్కారాలను ఎనిమిది సార్లు, దక్షిణాది ఫిలిం ఫేర్ పురస్కారాలను ఐదు సార్లు, ఉత్తమ నేపథ్య గాయకునిగా రాష్ట్ర పురస్కారాన్ని నలభై మూడు సార్లు అందుకున్నాడు. రాష్ట్ర పురస్కారాలను అందించే ప్రభుత్వాలలో కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు కూడా ఉన్నాయి. అతను 1975లో పద్మశ్రీ పురస్కారాన్ని, 2002లో పద్మ భూషణ్ పురస్కారాన్ని, 2017లో భారత రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్ను కూడా అందుకున్నాడు. అతను ఐదు దశాబ్దాలలో 80,000 పాటలు పాడినందుకు గాను 2011లో సి.ఎన్.ఎన్-ఐ.బి.ఎన్ అత్యుత్తమ సాధన పురస్కారాన్ని అందుకున్నాడు. 2006లో చెన్నైలోని ఎ.వి.ఎం స్టుడియోలో ఒకే రోజు నాలుగు భారతీయ భాషలలో 16 సినిమా పాటలను పాడాడు. దాదాపు 14 భాషల్లో సినిమాలు, ప్రైవేటు ఆల్బంలు, భక్తిరస గీతాలు కలుపుకుని సుమారు లక్షకుపైగా పాటలు పాడిన సింగింగ్ లెజెండ్ ఆయన. శబరిమల ఆలయంలో స్వామివారికి రోజూ పవళింపు సేవ సమయంలో ఈ మహా గాయకుడు పాడిన జోలపాటనే వినిపిస్తారు. స్వామివారి పవళింపు సేవ వేళ పాడే 'హరివరాసనం' పాట ఎంతో గుర్తింపు పొందింది.

## ఐదుగురు మహిళలు.. ఒకరు పురుషుడు

భారత శక్తి ప్రతినిధి

తిరుపతి జనవరి 9, తొక్కిసలాటలో 40 మంది గాయపడ్డారు. 28 మందిని రుయా ఆసుపత్రికి తరలించారు.12 మందిని సిమ్స్ ఆస్పత్రికి తరలించారని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ వెల్లడించారు. రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 28 మందిలో నలుగురు, సిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 12 మందిలో ఇద్దరు మృతి చెందారు. మృతిచెందిన ఆరుగురిలో ఐదు మంది మహిళలు ఉండగా ఒకరు మాత్రమే పురుషుడు. ఇరువురిని మాత్రమే గుర్తించడం జరిగింది. మరో నలుగురిని చిరునామా తెలియాల్సి ఉందని అయన అన్నారు.తిరుపతి తొక్కిసలాట క్షతగాత్రుల కోసం కంట్రోల్ రూం ఏర్పాటు చేసారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్: 08772236007.

## తొక్కిసలాటకు కారణం ఏమిటీ

భారత శక్తి ప్రతినిధి

తిరుమల జనవరి 9, వైకుంఠ ద్వార దర్శన కోసం పది రోజులపాటు నిర్వహిస్తామని విస్తృతంగా ప్రచారం చేసిన టీటీడీ ఏర్పాట్ల విషయంలో మాత్రం శ్రద్ధ తీసుకోలేదని భక్తులు విమర్శలు చేస్తున్నారు. ఉదయం నుంచి ఈ టోకెన్ల కోసం ఎదురు చూస్తున్న భక్తులు కేంద్రాల వద్ద పడిగాపులు కాశారు. హోల్డింగ్ పాయింట్ల వద్ద వేల మంది నిలిపేశారు. సాయంత్రానికి వారందరినీ ఒక్కసారి ఓపెన్ చేయడంతో తోపులాట జరిగింది. ఉదయం నుంచి టోకెన్ల కోసం ఎదురు చూస్తున్న వారని కౌంటర్లకు వదిలిపెట్టారు. దీనికి తోడు ఉదయం నుంచి ఇస్తారనుకున్న టికెట్లు జనాన్ని కంట్రోల్ చేయడానికి ముందుగానే ఇవ్వడం ప్రారంభించారు. ఇదే విషయం తెలియడంతో మరింత ఆందోళనకు గురయ్యారు. ఇదే విషయం పోలీసులకు చెప్పలేదు. అన్ని ప్రాంతాల్లో ఉన్న హోల్డింగ్ పాయింట్ల వద్ద భారీగా జనం రాకతో పరిస్థితి కంట్రోల్ తప్పింది. ఇంతలో టికెట్లు ఇస్తున్నారని తెలియడంతో భక్తులు వాటిని దక్కించుకోవడానికి పరుగులు పెట్టారు. ఇలా అందర్నీ ఒకేసారి వదలడంతో తోపులాట జరిగింది. ఇలాంటి సమయంలో కింద పడిన భక్తులను తొక్కుకుంటూ వెళ్లిపోయారు. అధికారులకు, పోలీసులకు మధ్య సమన్వయ లోపం కనిపిస్తోందని భక్తులు చెబుతున్నారు. గతంలో ప్రత్యేక గదుల్లో ఉంచి టికెట్లు ఇచ్చే వాళ్లని చెబుతున్నారు. అదే పద్ధతిని కొనసాగించాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# లీడర్లు కావలెను..

# సాగర తీరంలో వైసీపీ వెతుకులాట

(భారత శక్తి ప్రతినిధి

విశాఖపట్టణం, జనవరి 9, రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన భీమిలి నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిన మాజీమంత్రి అవంతి శ్రీనివాస్ ఇటీవల పార్టీకి రాజీనామా చేశారు. అప్పటి నుంచి భీమిలిలో వైసీపీని నడిపించే నాయకుడు లేరు. అలాగే విశాఖ ఈస్ట్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎంవీవీ సత్యనారాయణ పార్టీని వీడలేదు. అలాగని యాక్టివ్ గా లేరు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వ్యాపార, వ్యవహారాలు చక్కబెట్టుకుంటున్నారు. అలాగే గాజువాక నియోజకవర్గంలో పోటీ చేసిన ఓడిన గుడివాడ అమర్..నియోజకవర్గాన్ని వదిలేశారు. అంతకుముందు ఇంచార్జ్ గా ఉన్న తిప్పల నాగిరెడ్డి వయోభారంతో యాక్టివ్ కాలేకపోతున్నారు.అనకాపల్లి నియోజకవర్గంలో ఎన్నికలకు కొద్ది రోజుల ముందు జరిగిన అనూహ్య పరిణామాలతో మలసాల భరత్ అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత ఆయన పత్తా లేకుండా పోయారు. దీంతో అనకాపల్లి శ్రేణులకు నాయకుడు లేక క్యాడర్ అనాథలా మారింది. అలాగే పాయకరావుపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన గొల్ల బాబూరావు రాజ్యసభకు వెళ్లిపోయారు.ఎన్నికల్లో రాజాం నుంచి వచ్చి పోటీ చేసిన కంబాల జోగులు ఓటమి తర్వాత అంటీ ముట్టనట్టు ఉంటున్నారు. స్థానికేతరుడు కావడంతో అప్పుడప్పుడు వస్తుపోతున్నారు తప్ప శ్రేణులకు అందుగా ఉండటం లేదనే వాదన ఉంది. ఇక యలమంచిలి నియోజకవర్గం నుంచి పోటీ చేసి కన్నబాబు రాజు ఓడిపోయారు. ఆయనకు వయోభారంతో యాక్టివ్ గా లేరు. నియోజకవర్గంలో తనకు పట్టున్నందున తన కుమారుడు సుకుమార



వర్మకు పగ్గాలు అప్పగించాలని కోరుతున్నారు.ఇలా ఉమ్మడి విశాఖ జిల్లాలో ఇలా అరడజను నియోజకవర్గాలకు వైసీపీని నడిపించే నాథుడు కరువయ్యారు. దీంతో క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు తీవ్ర మనోవేదనకు, ఇబ్బందులకు గురవుతున్నారు. కూటమి నేతలకు తాము టార్గెట్ మారిన నేపథ్యంలో సమస్యలు చెప్పుకునేందుకు..తమకు కనీసం నాయకుడు లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఓ వైపు రెడ్ బుక్ పేరుతో స్థానికంగా ఉన్న కూటమి నేతలు టార్గెట్ చేస్తుండటంతో తమకు మానసిక స్థైర్యం ఇచ్చే నాయకుడు లేకపోవడంతో అల్లాడుతున్నారు. ముఖ్యంగా యలమంచిలి, పాయకరావుపేట, విశాఖ ఈస్ట్, భీమిలి నియోజకవర్గాల్లోని కార్యకర్తలు తీవ్ర ఆందోళనలో ఉన్నారట.ఎన్నికల్లో ఓడినప్పటికీ కాస్తో కూస్తో పట్టున్న ప్రాంతాల్లో కూడా లోకల్ లీడర్లకు అండ కరువైంది. గ్రామాల్లోనూ, స్థానికంగా వైసీపీ వర్గీయులుగా ముద్రపడినవారు ధైర్యంగా ఏ అంశానికి బయటకు రాలేకపోతున్నారు. ఏదైనా జరిగితే ఎవరు చూసుకుంటారనే భయం వెంటాడుతోందట. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమే ఇటీవల వైసీపీ చేపట్టిన నిరసనలు.కరెంట్ చార్జీలు పెంపు, అన్నదాతకు అండగా వైసీపీ అంటూ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చిన కార్యక్రమాలు సక్సెస్ కాకపోవడానికి నియోజకవర్గ స్థాయిలో నాయకుడు లేకపోవడమే అంటున్నారు. ఒక ఇంచార్జ్ అంటూ ఉంటే కష్టమో..నష్టమో ఆయన వెంట నడిచే అవకాశం ఉంటుంది. ఏ దిక్కూ లేకపోతే ఎక్కడికి పోతామంటూ క్యాడర్ నిట్టూర్చుతున్నారు.పార్టీ అధినేత జగన్ విశాఖ జిల్లాలో పలు నియోజకవర్గాలకు ఇంచార్జ్లను నియమించారు. కానీ ఈ అరడజను స్థానాలపై దృష్టి పెట్టడం లేదంటున్నారు కార్యకర్తలు. అంతేగాక ఇటీవల వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్గా బాధ్యతలు చేపట్టిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సమావేశాలు పెట్టి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరుతున్నా..నాయకుడు లేకుంటే తాము ఏం చేస్తామని ఎదురు ప్రశ్నిస్తున్నారట.పోనీ నియోజకవర్గ స్థాయిలో నాయకుడు లేకున్నా జిల్లాస్థాయిలోనైనా సరే ఎవరైనా ఉన్నారంటే అదీ కూడా గగనంగా మారిందట. పొరుగు జిల్లాకు చెంది విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బొత్ససత్యనారాయణను అతికష్టం మీద కలుసుకుని బాధలు చెప్పుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు.అయితే వైసీపీకి నియోజకవర్గాల్లో నాయకులు లేని దుస్థితిపై రాజకీయవర్గాల్లోనూ జోరుగా చర్చ సాగుతోంది. అస్సలు నియోజకవర్గ స్థాయిలో పార్టీని నడిపించే సమర్థత ఉన్న నేతలు లేక జగన్ వదిలేశారా..? ఇప్పుడే ఇంచార్జ్లను నియామకం అవసరం లేదని ఖాళీగా ఉంచేశారా అన్న చర్చ జరుగుతోంది. చూడాలి మరి రాబోయే రోజుల్లో వైసీపీ అధినేత ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో..

# ఢిల్లీలోని సీఎం బంగ్లాపై రాజకీయం

భారత శక్తి ప్రతినిధి

న్యూఢిల్లీ, జనవరి 9, ప్రస్తుతం ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసం దగ్గర హైడ్రామా కొనసాగుతోంది. 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పుడు నెల రోజుల కంటే తక్కువ సమయం ఉంది. మరోవైపు ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం కొనసాగుతోంది. ఢిల్లీ ఎన్నికల్లో గెలవడానికి బీజేపీ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ సీఎం అధికారిక బంగ్లాను విలాసవంతంగా అప్గ్రేడ్ చేయడానికి ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తున్నారని బీజేపీ ఆరోపణలకు గుప్పిస్తుంది. ఈ సందర్భంలో ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ మీడియా ప్రతినిధులతో కలిసి బంగ్లా వద్దకు చేరుకుని, 'మేము నిజం చూపిస్తాం' అని అన్నారు. అయితే, శాంతిభద్రతల సమస్యల కారణంగా పోలీసులు వారిని ఆపారు. పోలీసులు తమను ఎందుకు ఆపుతున్నారని అడుగుతూ ఆప్ నాయకులు ఆందోళనకు దిగారు. ఢిల్లీ సీఎం బంగ్లాలో బంగారు టాయిలెట్, స్విమ్మింగ్ పూల్, మినీబార్ ఉన్నాయని బీజేపీ ఆరోపిస్తుంది. అంతకుముందు మంగళవారం ఢిల్లీ సీఎం అతిషి తనకు సీఎం బంగ్లాను లాక్కున్నారని ఆరోపించారు. అయితే ముఖ్యమంత్రులకు బంగ్లాలు ఎలా కేటాయిస్తారో తెలుసా?ఆప్ నేతలు సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ బుధవారం ఉదయం సీఎం నివాసానికి చేరుకున్నారు. పోలీసులు వారిని ఎక్కడ అడ్డుకున్నారు. సాక్షాత్తూ సీఎం నివాసాన్ని శీష్ మహల్ అని, సీఎం నివాసంలో బంగారంతో తయారు చేసిన టాయిలెట్, బార్, స్విమ్మింగ్ పూల్ ఉన్నాయని ఆరోపణలను బట్టబయలు చేసేందుకు ఆప్ పార్టీ నేతలు సీఎం సభకు వెళ్లారు. పోలీసులు అడ్డుకోవడంతో ఆప్ నేతలు సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ సీఎం నివాసం ఎదుట నిరసనకు దిగారు. రెండోసారి కూడా తనకు సీఎం నివాసం ఇవ్వలేదని, తనను నివాసం నుంచి గెంటేశారని గతంలో సీఎం అతిషి పేర్కొన్నారురాజధాని ఢిల్లీలో పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ (పిడబ్ల్యుడి) ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో సహా మంత్రులందరికీ బంగ్లాలను కేటాయిస్తుంది. అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా తర్వాత అతిషి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ (పిడబ్ల్యుడి) వారికి సివిల్ లైన్స్, 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్లో ఉన్న ముఖ్యమంత్రి నివాసాన్ని కేటాయించింది. అయితే ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి నివాసం ఆమ్ ఆద్మీ పార్టీ, భారతీయ జనతా పార్టీల మధ్య రాజకీయ సమస్యగా మారింది. దీనికి సంబంధించి రెండు పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి. సీఎం అతిశికి రెండుసార్లు సీఎం నివాసం కేటాయించినా తీసుకోలేదని బీజేపీ ఆరోపించింది.అన్ని రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి, మంత్రుల నివాసాల కేటాయింపు కోసం శాఖలు ఉన్నాయి. ఉదాహరణకు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ తో సహా అనేక రాష్ట్రాల్లో, ఇది రాష్ట్ర రెవెన్యూ శాఖ బాధ్యత. ముఖ్యమంత్రి, మంత్రుల నివాసాలను కేటాయించేది రాష్ట్ర రెవెన్యూ శాఖ ..

# శివంగిలా...సుశీలా

భారత శక్తి ప్రతినిధి

జైపూర్, జనవరి 9, ( శివంగిలాగా బౌలింగ్ చేసే ఆ బాలిక పేరు సుశీల మీనా ఈమె టాలెంట్ ను సోషల్ మీడియా వేదికగా దిగ్గజ ఇండియన్ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ వెలుగులోకి తెచ్చాడు. దీంతో ఆనాటి నుంచి సుశీల మీనా సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ అయింది. ఈమె గురించి చాలామంది ఆరా తీయడం మొదలుపెట్టారు. అలా ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. సుశీలా మీనా రాజస్థాన్ రాష్ట్రంలో పేద కుటుంబంలో జన్మించింది. అయినప్పటికీ క్రికెట్ మీద ఆమెకు విపరీతమైన ఇష్టం. అందువల్లే అవకాశం వచ్చిన ప్రతి సందర్భంలో తన టాలెంట్ ను నిరూపించుకుంది. అయితే ఆ అమ్మాయి చేస్తున్న బౌలింగ్ సచిన్ టెండూల్కర్ కు ఆసక్తి కలిగించింది. అందువల్లే ఆమె బౌలింగ్ చేస్తున్న వీడియోను తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నాడు. అది కాస్త మిలియన్ వ్యూస్ సొంతం చేసుకు. దీంతో ఒక్కసారిగా ఆమె గురించి దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. ఈక్రమంలో కేంద్ర క్రీడల శాఖ మంత్రి రాజవర్ధన్ సింగ్ రాథోడ్ ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలో పర్యటించారు. ఆ సమయంలో సుశీల తో సరదాగా క్రికెట్ ఆడారు. సుశీల వేసిన ఒక బంతి రాజ వర్ధన్ సింగ్ రాథోడ్ బ్యాట్ మధ్యలో నుంచి వెళ్లి వికెట్లను పడగొట్టింది. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో పెను సంచలనంగా మారింది.సుశీలలో ఉన్న ప్రతిభను చూసిన రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్( ఆమెకు ట్రైనింగ్ ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. దీనికి సంబంధించిన ఖర్చును మొత్తం రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ భరిస్తోంది. సుశీలలో అద్భుతమైన ప్రతిభ ఉందని.. ఆ ప్రతిభకు సరైన శిక్షణ తోడైతే ఆమె అద్భుతంగా రాణిస్తుందని మాజీ క్రికెటర్లు వ్యాఖ్యానిస్తున్నారు. " సుశీల వయసు చిన్నదే. అయినప్పటికీ ఆమె బౌలింగ్ వేసే విధానం అద్భుతం. అందువల్లే సచిన్ టెండూల్కర్ మనసును దూరగొన్నది. తన ఏకంగా ఆమె వీడియోను తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆమె బౌలింగ్ వేసే విధానం ఎంత నచ్చితే సచిన్ ఆ పని చేశారో అర్థం చేసుకోవచ్చు. సుశీలకు ఇదేవిధంగా ట్రైనింగ్ ఇస్తే ఆమె భవిష్యత్ కాలంలో టీమిండియా మహిళల జట్టును కచ్చితంగా లీడ్ చేయగలుగుతుంది. ఎందుకంటే ఆమె మట్టిలో పుట్టిన మాణిక్యం. కచ్చితంగా క్రికెట్ కు సరికొత్త సొబగులు అద్దుతుంది. ఇందులో ఏమాత్రం అనుమానం లేదని'' మాజీ క్రికెటర్లు వ్యాఖ్యానిస్తున్నారు.రాజస్థాన్ బాలిక సుశీల మీనా.. అచ్చం జహీర్ ఖాన్ మాదిరిగా బౌలింగ్ వేస్తూ అదరగొడుతోంది. గతంలో ఈమె టాలెంట్ ను సచిన్ బయటపెట్టాడు. తాజాగా ఈ బాలిక బౌలింగ్లో కేంద్రమంత్రి రాజ్య వర్ధన్ సింగ్ రాథోడ్ ను క్లీన్ బౌల్డ్ చేసింది.

# రెండు రోజుల్లో రూ.71 వేల కోట్ల లాభం

భారత శక్తి ప్రతినిధి

ముంబై, జనవరి 9, దేశంలోని అతిపెద్ద కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు మరోసారి ఊపందుకున్నాయి. గత రెండు రోజుల్లో కంపెనీ షేర్లు 4 శాతానికి పైగా ఎగిశాయి. కంపెనీకి చెందిన 36 లక్షల మంది వాటాదారులు భారీ లాభాలను ఆర్జించారు. రెండు రోజుల్లో కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.71 వేల కోట్లు పెరిగింది. ఆ తర్వాత దేశంలోనే అతిపెద్ద కంపెనీ మార్కెట్ క్యాప్ మరోసారి రూ.17 లక్షల కోట్లు దాటింది. గతేడాది కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు ప్రతికూల రాబడులను అందించాయి. ఇన్వెస్టర్లకు కంపెనీ షేర్లు నష్టాలను కలిగించడం కొన్నాళ్ల తర్వాత కనిపించింది. స్టాక్ మార్కెట్లో కంపెనీ గణాంకాలు ఎలా కనిపిస్తున్నాయో చూద్దాం.ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు వరుసగా రెండో రోజు కూడా పెరిగాయి. అది కూడా ట్రేడింగ్ రోజులో సెన్సెక్స్, నిఫ్టీలు పూర్తి ఒత్తిడిలో ఉన్నప్పుడు కూడా రిలయన్స్ షేర్లు లాభాలను చూశాయి. స్టాక్ మార్కెట్ ముగిసిన తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 1.70 శాతం లాభంతో రూ.1,262 వద్ద ముగిశాయి. ట్రేడింగ్ సెషన్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు కూడా రూ.1,270.70 వద్ద గరిష్ఠ స్థాయికి చేరాయి. అయితే, కంపెనీ షేర్లు ఒక రోజు ముందు రూ.1,240.90 వద్ద ముగియగా, బుధవారం రూ.1,251.20 వద్ద పెరుగుదలతో ప్రారంభమయ్యాయి. ముగింపు ధరను బట్టి లెక్కిస్తే, రెండు రోజుల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో 3.59 శాతం పెరుగుదల కనిపించింది. బుధవారం గరిష్ఠ స్థాయి నుంచి లెక్కిస్తే, రెండు రోజుల్లో కంపెనీ షేర్లు 4.30 శాతం వరకు పెరిగాయి. సోమవారం కంపెనీ షేర్లు రూ.1,218.20 వద్ద ముగియగా, బుధవారం కంపెనీ షేర్లు రూ.1,270.70కి చేరాయి. ఈ కాలంలో కంపెనీ షేర్లలో రూ.52.5 పెరుగుదల కనిపించింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రాబోయే రోజుల్లో కంపెనీ షేర్లు మరింత పెరిగే అవకాశం ఉంది. కంపెనీ షేరు మాత్రం 52 వారాల గరిష్ఠ స్థాయి కంటే 21.56 శాతం దిగువన ట్రేడవుతోంది. అంటే కంపెనీ షేర్లు ఇప్పటికీ రికార్డు స్థాయి కంటే రూ.346.95 దిగువన ట్రేడవుతున్నాయి. జూలై 8న కంపెనీ షేర్లు 52 వారాల గరిష్ఠ స్థాయి రూ.1,608.95కి చేరాయి. కాగా డిసెంబర్ 20న కంపెనీ షేర్లు 52 వారాల కనిష్ఠ స్థాయి రూ.1,202.10కి చేరాయి. కొన్నాళ్ల తర్వాత, గతేడాది కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు ప్రతికూల రాబడులను అందించాయి. రెండు రోజుల్లో కంపెనీ మార్కెట్ క్యాప్ భారీగా లాభపడింది. డేటా ప్రకారం, సోమవారం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.16,48,448.55 కోట్లు. రెండు రోజుల్లో రూ.17,19,490.70 కోట్లకు పెరిగింది. అంటే రెండు రోజుల్లో ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాప్ రూ.71,042.15 కోట్లు పెరిగింది. అయితే, 52 వారాల గరిష్ఠ సమయంలో కంపెనీ మార్కెట్ క్యాప్ రికార్డు స్థాయి రూ.21,77,205.13 కోట్లకు చేరుకుంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.4,57,714.43 కోట్లుగా ఉంది.

## జై హనుమాన్ చిత్రంపై కోర్టులో కేసు దాఖలు

హైదరాబాద్

మైత్రి మూవీ మేకర్స్ నిర్మించనున్న జై హనుమాన్ చిత్రంపై న్యాయవాది మామిడాల తిరుమల్ రావు నాంపల్లి క్రిమినల్ కోర్టులో కేసు దాఖలు చేశారు. ఈ మేరకు హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. జై హనుమాన్ చిత్రం టీజర్లో హనుమంతుడిని కించపరిచే విధంగా దృశ్యాలు ఉన్నాయన్నారు. గత సంవత్సరం 2024 అక్టోబర్ 30న విడుదలైన టీజర్లో హనుమంతుని ముఖ చిత్రం బదులు నటుడు రిషబ్ శెట్టి మొహం చూపించడాన్ని అభ్యంతరం వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు హనుమంతుడు అంటే ఎవరో అని గుర్తించలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ అంశం హిందువుల మనోభావాలను దెబ్బతింటాయన్నారు. దీనికి బాధ్యులుగా చిత్ర దర్శకుడు ప్రశాంత్ వర్మ , మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ , నటుడు రిషబ్ శెట్టి లపై ఫిర్యాదు చేశామన్నారు.నాంపల్లి 14వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ (ఏసీఎంఎం) కోర్టులో ఈ పిటిషన్ను స్వీకరించిందని... తదుపరి విచారణలో ఈ అంశంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. దీనితో పాటు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ( అఆఈఅ) లో చిత్ర విడుదల నిలిపివేయాలని ఫిర్యాదు చేశామన్నారు. చిత్ర యూనిట్ వారి తప్పును సరిచేసి , రిషబ్ శెట్టి కు హనుమంతుడి మొహం తో చిత్రాన్ని విడుదల చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.

## తొక్కిసలాటలో శ్రీవేంకటేశ్వరస్వామి భక్తుల మృతిపై మాజీ సీఎం వైయస్ జగన్ సంతాపం

భారత శక్తి ప్రతినిధి

తాడేపల్లి: జనవరి 9, తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వైకుంఠ దర్శనంకోసం తిరుపతిలో టోకెన్లు జారీచేస్తున్న కేంద్రం వద్ద తొక్కిసలాటలో భక్తులు మరణించడం పై మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్. జగన్మోహన్రెడ్డి తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడ్డవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. వైకుంఠ ఏకాదశి దర్శనం కోసం వచ్చిన భక్తులు ఇలా ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారకరమన్నారు. తక్షణం అక్కడ పరిస్థితులను చక్కదిద్దడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారు కోలుకోవాలని ఆకాంక్షించారు.

=====================

## మసీదు వేడుకలో ఏనుగు బీభత్సం.. తొక్కిసలాట

భారత శక్తి ప్రతినిధి

తిరువనంతపురం , జనవరి కేరళలోని మలప్పురం జిల్లా తిరూర్ సమీప మసీదులో నిర్వహిస్తున్న ఓ ఆధ్యాత్మిక వేడుకలో ఏనుగు ఉన్మాదంగా దాడికి పాల్పడింది. దాంతో జరిగిన తొక్కిసలాటలో 23 మందికి గాయాలయ్యాయి. వీరిలో ఏనుగు తొండంతో ఎత్తి గిరాటు వేసిన ఒక వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. వేడుక కోసం ప్రత్యేకంగా అలంకరించిన అయిదు ఏనుగులను తెచ్చి వరుసగా నిలబెట్టారు. ఇందులో ఓ ఏనుగు జనసమూహాన్ని చూసి రెచ్చిపోయి గుంపు మీదకు దూసుకుపోయింది. చివరకు మావటీల ప్రయత్నంతో కాసేపటికి అది శాంతించింది..

## 20 నాటికి భరోసా లబ్దిదారుల జాబితా

భారత శక్తి ప్రతినిధి

నల్గొండ, జనవరి 9, తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా నిధులను ఈ నెల 26వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. అయితే ఇప్పటికే దీనికి సంబంధించిన విధివిధానాలకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. పూర్తిగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా నిధులు వర్తిస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాళ్లు, రప్పలు, కొండలు, గుట్టలు కాకుండా, రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఉపయోగించిన భూమిని మినహాయించి మిగిలిన అన్ని భూములకు ఈ రైతు భరోసాను అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి రైతు ఖాతాలో పన్నెండు వేల రూపాయలు దీంతో పాటు వ్యవసాయ కూలీలకు కూడా పన్నెండు వేల రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి ప్రకటన చేసిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ వ్యవసాయ యోగ్యమైన భూముల వివరాలను సేకరిస్తున్నారు. అలాగే లబ్దిదారుల వివరాలను కూడా నోట్ చేసుకుంటున్నారు. కానీ పంట భూముల్లో వేయకపోయినా ఆ భూమి వ్యవసాయ యోగ్యమైనదిగా ఉంటే చాలు దానికి రైతు భరోసా నిధులు ఇవ్వాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలిసింది. పంట ఎప్పుడు వేశారన్నది కాకుండా.. ఎప్పుడైనా పంట వేసుకునే అవకాశం ఉన్న భూములన్నింటికీ రైతు భరోసా నిధులను ఆ యా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. జనవరి 26వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో విడతల వారీగా ఈ నిధులను జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అరవై లక్షల మంది వరకూ... ఈ పథకం కింద దాదాపు అరవై లక్షల మంది రైతుల వరకూ లబ్ది పొందే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 20వ తేదీ నాటికి లబ్దిదారుల జాబితాను తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని ఆదేశించింది. తొలి విడతగా ఎకరానికి ఆరు వేల రూపాయలు చెల్లించనున్నారు. అలాగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలలకు కూడా రెండు విడతలుగా నగదు చెల్లించాలని నిర్ణయించారు. ఇందుకోసంఇప్పటికే నిధులను కూడా సిద్ధం చేశారు. ఒక్క వ్యవసాయ కూలీలకు ఇచ్చే ఆత్మీయ భరోసాకు 700 కోట్ల రూపాయలు అవసరమవుతాయని అంచనా వేసి ఈ మేరకు నిధులను సిద్ధం చేసి పెట్టింది. రైతు భరోసాకు సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలను అధికారికంగా ప్రభుత్వం విడుదల చేయనుంది.

## తిరుపతి తొక్కిసలాట మరణాలకు ఎవరు నైతిక బాధ్యత వహిస్తారు

### తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి ప్రెస్ మీట్

తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీలో తొక్కిసలాట, ఆరుగురు భక్తులు మరణించడంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యం కారణంగా జరిగిన తొక్కిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోవడం, పదుల సంఖ్యలో భక్తులు గాయపడడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఇప్పటివరకు ఆరుగురు భక్తులు మరణించడం బాధాకరం, వారికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున నివాళులర్పిస్తున్నాం, ఎంతో భక్తిశ్రద్దలతో ఉండాల్సిన టీటీడీ ఛైర్మన్‌కు మీడియా పిచ్చి, రాజకీయ పిచ్చి, టీటీడీ ఛైర్మన్‌గా ఆయన పూర్తిగా విఫలమయ్యారు. కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి, కూటమి ప్రభుత్వంలో పూర్తిగా టీటీడీని రాజకీయ వేదికగా మార్చారు, పవిత్రమైన తిరుపతిలో ఇంత అపవిత్రం జరిగింది, గతంలో వైయస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఏ రోజూ ఏ తప్పు జరగలేదుతిరుపతి తొక్కిసలాట మరణాలకు ఎవరు బాధ్యత వహిస్తారు, సీఎం చంద్రబాబు వహిస్తారా లేక, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ లేక, టీటీడీ ఛైర్మన్ వహిస్తారా, పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం అంటుంటారు, మరి ఇప్పుడు ఏమయ్యారు, పూర్తిగా పరిపాలనా వైఫల్యం వల్లే ఈ తప్పిదం జరిగింది. కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌పై పెట్టిన శ్రద్ద ప్రజల సమస్యలపై పెట్టలేదు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు దారుణంగా మాట్లాడుతున్నారు, ఈ మరణాలపై వెంటనే ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం

## అవినాష్ బండారం బయిట పడినట్టేనా

భారత శక్తి ప్రతినిధి )



కడప, జనవరి 9,ఎంపీ అవినాష్‌రెడ్డి ఎందుకు భయపడుతున్నాడు? పోలీసుల విచారణలో పీఏ రాఘవరెడ్డి గుట్టు విప్పేడా? బండారం మొత్తం బయట పెట్టేసి నట్టేనా? ఈ కేసులో అవినాష్‌కు చిక్కులు తప్పవా? అవుననే అంటున్నారు ఆ పార్టీ నేతలు.అధికారంలో ఉన్నప్పుడు ఓ రేంజ్‌లో విరుచుకుపడ్డారు వైసీపీ నేతలు. నేతలు, కార్యకర్తలు, సోషల్ మీడియా వ్యక్తులు ఇలా అందర్నీ వినియోగించుకుంది వైసీపీ. దాని ఫలితమే ఇప్పుడు అనుభవిస్తున్నారు. సోషల్ మీడియా కేసులో రేపు ఏం జరుగుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది.రీసెంట్‌గా మంగళవారం మధ్యాహ్నం పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలియగానే వైసీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలీసుస్టేషన్‌కు చేరుకున్నారు. ఒకానొక దశలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.న్యాయస్థానం రాఘవరెడ్డికి ముందస్తు బెయిల్ తోసిపుచ్చింది. వెంటనే రంగంలోకి దిగేశారు పోలీసులు. సాయంత్రం అయినా రాఘవరెడ్డి పోలీసులు విడుదల చేయక పోవడంతో అరెస్ట్ చేశారని వార్తలు జోరందుకున్నాయి. చివరకు రాత్రి 9 గంటల సమయంలో పోలీసులు అతడ్ని విడిచిపెట్టారు. మరోసారి విచారణకు రావాలని పోలీసులు చెప్పినట్టు తెలుస్తోంది. పోలీసుల విచారణలో రాఘవరెడ్డి ఏం చెప్పాడు? విషయాలు చెప్పకుంటే ఎందుకు రాత్రి 9 గంటల తర్వాత విడుదల చేశారు? ఇదే భయం ఎంపీ అవినాష్‌రెడ్డిలో మొదలైంది. సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో నిజం చెబితే తాను ఎక్కడ ఇరుక్కుంటోనని బెంబేలెత్తుతున్నాడని కడప వైసీపీ నేతల మాట.రాఘవరెడ్డి అరెస్ట్ తర్వాత అవినాష్‌రెడ్డితో మాట్లాడేందుకు జిల్లాకు చెందిన పార్టీ నేతలు కొందరు వెళ్లారట. పెద్దగా ఎవరితో మాట్లాడటానికి ఇష్టపడలేదని, ఏదో పోగొట్టుకున్నట్లు ఉన్నారని అంటున్నారు. ఈ లెక్కన అవినాష్ కు టెన్షన్ మొదలైందని అంటున్నారు.రాఘవరెడ్డి పోలీసుస్టేషన్ నుంచి బయటకు వచ్చిన తర్వాత నేరుగా అవినాష్ రెడ్డికి దగ్గరకు వెళ్లాడట. స్టేషన్‌లో జరిగిదంతా పూసగుచ్చి మరీ చెప్పాడని అంటున్నారు. పోలీసులు ప్రశ్నించిన అన్ని విషయాలు చెప్పాడా? అసలు మేటర్ దాచాడా?అన్నదే ఆసక్తికరంగా మారింది.ఈ కేసు ఇంకాస్త లోతుల్లోకి వెళ్దాం. సోషల్ మీడియాలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనితలపై అనుచిత పోస్టులు పెట్టిన వ్యవహారంలో వర్రా రవీందర్‌రెడ్డిని నవంబర్ 11న పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన కడప జైలులో ఉంటున్నాడు.భార్గవరెడ్డి సూచనల మేరకు టీడీపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీ నేతలపై అసభ్యకర పోస్టులు పెట్టినట్టు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చాడు. రాఘవరెడ్డి నుంచి తనకు కంటెంట్ వచ్చేదని చెప్పాడు. వెంటనే అతడ్ని నిందితుడి గా పేర్కొన్న విషయం తెల్సిందే. అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశాడు రాఘవరెడ్డి. కడప న్యాయస్థానం చివరకు హైకోర్టుని ఆశ్రయించినా ఆయనకు ఊరట దక్కలేదు.

## వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల కౌంటర్లు మూసివేత

తిరుపతి , జనవరి 9 వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ పూర్తి అయ్యాయి. కోటా పూర్తవడంతో గురువారం ఉదయం కౌంటర్లు మూసివేసారు. మూడు రోజులకు లక్షా 20 వేల టోకెన్లు టీటీడీ జారీ చేసింది. రోజుకు 40 వేల చొప్పున టోకెన్లు జారీ చేసారు. ఈ నెల 13వ తేదీ నుంచి తిరిగి టోకెన్లు జారీచేయనున్నారు.

## టిఫిన్ సెంటర్ లో క్షుద్ర పూజలు

అన్నమయ్య , జనవరి 9

రాజంపేట పట్టణం ఆకుల వీధిలో క్షుద్ర పూజల కలకలం రేపాయి. బుధవారం రాత్రి అన్నం రాజు సుబ్బారాయుడు టిఫిన్ సెంటర్ లో గాజు పెంకులు, నిమ్మకాయలు, పసుపు, టెంకాయ, కుంకుమ, అక్షింతలతో క్షుద్ర పూజలు చేసినట్లు గుర్తించారు. ఎవరో తామంటే గిట్టని వాళ్ళు ఈ పని చేసుంటారని టిఫిన్ సెంటర్ యజమానులు వాపోతున్నారు. పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసారు.

## తిరుపతి ఘటనలో మృతుల కుటుంబాలకు పరిహారం

తిరుపతిబుధవారం తిరుపతిలో జరిగిన ఘటనలో మృతి చెందిన వారికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ప్రభుత్వం ప్రకటించింది. మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

## నేతలకు రెండు సార్లు మాత్రమే పదవులు లోకేష్ క్లారిటీ

భారత శక్తి ప్రతినిధి

కాకినాడ, జనవరి 9, ( తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సీనియర్ నేతలకు క్లారిటీ ఇచ్చారు. ఎవరూ రెండుసార్లు ఒకే పదవిలో ఉండటానికి వీలు లేదని చెప్పారు. వరసగా రెండుసార్లు పదవిలో ఉంటే అంతకంటే ఉన్నత పదవికైనా వెళ్లాలి.. లేదంటే పూర్తిగా ఒక విడత విరామాన్ని ప్రకటించాలని ఆయన చేసిన ప్రకటన సీనియర్లను ఉద్దేశించి చేసినట్లుగానే కనపడుతుంది. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతలు పార్టీకి ఇబ్బందిగా మారారు. నియోజకవర్గాలను వారు వదలరు. అలాగే గెలిచిన తర్వాత మంత్రి పదవుల కోసమో.. మరో ముఖ్యమైన పదవుల కోసమో పట్టుబట్టడం మామూలయి పోయింది. అయితే ఈసారి కొంత చంద్రబాబు యువకులకు కేబినెట్ లో అవకాశం కల్పించారు. అందుకే కొందరు సీనియర్లు గుర్రుగా ఉన్నారు. తమకు పదవులు దక్కలేదన్న ఆక్రోశంతో ఉన్నారు. యనమల రామకృష్ణుడు వంటి నేతలయితే ఒకడుగు ముందుకేసి పార్టీ లైన్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. తూర్పు గోదావరి, నెల్లూరు, రాయలసీమ లోని అనేక జిల్లాల్లో సీనియర్ నేతలు టీడీపీలోనే ఎక్కువగా ఉన్నారు. నెల్లూరు జిల్లాను తీసుకుంటే టీడీపీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి మంత్రిపదవి దక్కేది. అలాగే తూర్పు గోదావరి జిల్లాలో యనమల రామకృష్ణుడు, చిత్తూరు జిల్లాలో గతంలో బొజ్జల, గాలి ముద్దు కృష్ణమ నాయుడు లాంటి వారికి మంత్రి పదవులు దక్కేవి.ఈ ఇద్దరు దివంగతులు కావడం వల్లనే కొత్త వారికి అవకాశం లభిస్తుంది. శ్రీకాకుళం జిల్లాలో అచ్చెన్నాయుడు, కళావెంకట్రావు వంటి వారికి మాత్రమే పదవులు లభించేవి.. కానీ ఈసారి సంప్రదాయాన్ని చంద్రబాబు పూర్తిగా మార్చేశారు. అచ్చెన్నాయుడుకు మాత్రం పదవి ఇచ్చారు. విజయనగరం జిల్లాలో సీనియర్ నేతలున్నప్పటికీ కొందరికి టిక్కెట్లు ఇవ్వడానికి నిరాకరించారు. గెలిచిన తర్వాత మంత్రి పదవులకు కూడా దక్కలేదు. మొన్నటి కేబినెట్ లోనే లోకేష్ చెప్పిన ఈ విధానాన్ని దాదాపు అమలు చేయడంతో సీనియర్ నేతలకు ఎవరికీ పదవులు దక్కలేదు. గుంటూరు జిల్లాలో పత్తిపాటి పుల్లారావు వంటి నేతలను కూడా పక్కన పెట్టారు.దీంతో లోకేష్ జామానా మొదలయిందన్న కామెంట్స్ ఎక్కువగా వినిపించాయి. సీనియర్ నేతలను పక్కన పెడుతున్నారన్న ప్రచారం ఆ పార్టీలో కిందిస్థాయి నుంచి బాగా



బలపడిం. తాజాగా లోకేష్ ఇచ్చిన క్లారిటీతో ఒకవ్యక్తికి రెండుసార్లు మాత్రమే పదవి వస్తుందని చెప్పడంతో ఒకింతగా ఆశావహులు పార్టీ బలోపేతం కోసం పనిచేసే అవకాశాలున్నాయి. ముఖ్యంగా యువత ముందుకు రావాలనే ఈ రకమైన కామెంట్స్ ను లోకేష్ చేసినట్లు కనపడుతుంది. అచ్చెన్నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న టెక్కలి వంటి నియోజకవర్గాలలో ఆయనను తప్పించి మరొకరికి టిక్కెట్ లభించే ఛాన్స్ లేదని భావించి పార్టీ కార్యకర్తగానే తాము ఎల్లకాలం పనిచేయాలన్న ధోరణిలో ఉన్న వారికి లోకేష్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కొత్త ఆశలను చిగురింప చేశాయనే చెప్పాలి. యువతను ఆకట్టుకునేందుకు, పార్టీలో వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు లోకేష్ వ్యాఖ్యలు మరింతగా ఉపయోగపడతాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

## సామినేని స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారు...

భారత శక్తి ప్రతినిధి



విజయవాడ, జనవరి 9, ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వైసిపిలో కొత్త తలనొప్పి మొదలైందట. ఎన్నికల ఫలితాల తరువాత ఆ పార్టీని నడిపించే నాయకుడు లేక నియోజకవర్గం నేతలు తలలు పట్టుకుంటున్నారట. ఏరి కోరి మరీ వైసీపీ బాధ్యతలు అప్పగించిన ఉదయభాను పార్టీని వీడడంతో.. చివరికి నియోజకవర్గంలో నడిపించే నాయకుడు లేక.. కొత్త నాయకుడు రాకపోతాడా? అంటూ ఎదురు చూపులు చూస్తున్నారు.ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి కంచుకోట. అలాంటి నియోజకవర్గంలో వైసీపీ జెండాను ఒక్కసారి రెపరెపలాడించి.. ఆ పార్టీ కి నియోజకవర్గంలో ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్‌లకి వీర విధేయుడైన సామినేని ఉదయభాను . కాంగ్రెస్ పార్టీని వీడి జగన్ పక్షాన చేరిన తర్వాత గత మూడు పర్యాయాలుగా నియోజకవర్గ నాయకుడిగా ఆయనే వైసీపీని నడిపిస్తూ వచ్చారు . 2014 , 2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరపున తన అదృష్టాన్ని పరీక్షించుకున్న సామినేని ఉదయభాను 2019 ఎన్నికల్లో మాత్రమే వైసీపీ తరపున గెలిచారు.వైసీపీ జెండాను జగ్గయ్యపేట నియోజక వర్గంలో పార్టీ ఎగరేశామన్న ఆనందం ఉదయభానుకి ఒక్కసారే దక్కింది. 2014 ఎన్నికల్లో వైసీపీ నుంచి సామినేని ఉదయభాను పోటీచేసినా టీడీపీ అభ్యర్థి శ్రీరాం తాతయ్య చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం 2019 సార్వత్రిక ఎన్నికల్లో శ్రీరామ్ తాతయ్యను ఓడించగలిగారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ సామినేని ఉదయభానుకి పరాజయం తప్పలేదు. అంతవరకు బాగానే ఉన్నా 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలవ్వగానే ఉదయభాను వైసీపీకి రాజీనామా చేసి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరి కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. దాంతో ఇప్పుడు జగ్గయ్యపేట నియోజకవర్గానికి వైసీపీ నాయకుడు ఎవరు అనే చర్చ మొదలైంది.నియోజకవర్గంలో సామినేని ఉదయభాను పార్టీని వీడటంతతో ఇప్పుడు ఆ పార్టీని నడిపించే నాయకుడు నియోజకవర్గంలో లేరని ఆ పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి పదవి ఇవ్వలేదని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో సైతం తిరిగి సీటు కేటాయించే విషయంలో సైతం మీన మేషాలు లెక్కించారని అలకబూనిన సామినేని ఉదయభాను ఎన్నికల ఫలితాలు తర్వాత వైసీపీకి గుడ్ బై చెప్పేసారు. దాంతో నియోజకవర్గంలో నెలకొన్న పరిణామాలు, వస్తున్న మార్పులతో నియోజకవర్గానికి కొత్త నాయకుడు రాకపోతారా? అని ఆ పార్టీ శ్రేణులు ఎదురు చూస్తున్నాయి.నియోజకవర్గంలో బలమైన నేతలుగా టీడీపీ నుంచి ఉన్న ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, జనసేన పార్టీలో జాయిన్ అయిన సామినేని ఉదయభాను లాంటి నేతలను ఎదుర్కోవాలంటే జగ్గయ్యపేట లాంటి నియోజకవర్గం లో అన్ని రకాలుగా బలమైన నాయకుడు అవసరమని వైసీపీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. ఉదయభాను జగ్గయ్యపేటలో కాంగ్రెస్ తరపున రెండు సార్లు, వైసీపీ నుంచి విజయం సాధించారు. శ్రీరాం తాతయ్య టీడీపీ అభ్యర్థిగా మూడో సారి గెలిచారు. అలాంటి లీడర్లు ఇద్దరు ఇప్పుడు మిత్రపక్షాల్లో ఉండటంతో వైసీపీకి సమర్థుడైన నేతను వెతకడం కత్తి మీద సామే అంటున్నారు.సామినేని ఉదయభాను పార్టీ మారినా క్యాడర్ మాత్రం వైసీపీని వదలలేదని లీడర్ గురించి క్యాడర్ వెనకడుగు వేయాల్సిన అవసరం లేదని అ పార్టీ శ్రేణులు అంటున్నాయి. అదేమంటే గత ఎన్నికల్లో కూటమి వేవ్‌లో సైతం వైసీపీ 52 వేల ఓట్లు దక్కించుకుని 16 వేల ఓట్ల తేడాతోనే ఓడిపోయిందని ధీమా వ్యక్తం చేస్తున్నాయి . అంత వరకు బానే ఉన్నా సామినేని ఉదయభాను పార్టీని వీడగానే ఆయన ప్రధాన అనుచరుడు కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ అయిన తన్నీరు నాగేశ్వరావు కు తాత్కాలికంగా జగ్గయ్యపేట నియోజకవర్గం ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. శ్రీరామ్ తాతయ్య, సామినేని ఉదయభాను లాంటి నేతలను ఎదుర్కోవడానికి ఆయన సరిపోరన్న అభిప్రాయం వ్యక్తం అవుతుందిఅదలా ఉంటే మార్పులు చేర్పులతో జగ్గయ్యపేట నియోజకవర్గం రాజకీయం ఆసక్తిగా మారింది. శ్రీరాం తాతయ్య, సామినేని ఉదయభాను ఒకప్పుడు కాంగ్రెస్‌లో మిత్రులుగానే కొనసాగారు. కాంగ్రెస్ పార్టీలో కీలక నేతలుగా పని చేశారు. శ్రీరాం తాతయ్య రాష్ట్ర విభజన ఎఫెక్ట్‌తో టీడీపీలో చేరారు. సామినేని ఉదయభాను మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగి అనంతరం వైసీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో చేరి అభ్యర్థిగా బరిలోకి తిరిగి రెండుసార్లు ఓటమి చెంది ఒకసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.ఇప్పుడు ఇద్దరూ కూటమి పార్టీల్లోనే ఉండటంతో రాజకీయ మిత్రులయ్యారు. వారిద్దరినీ ఎదుర్కొనేంత బలమైన నాయకుడిని జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎవరున్నారా అని వైసీపీ వెతుక్కునే పనిలో పడింది. ప్రస్తుతం జగ్గయ్యపేట వైసీపీలో కన్ఫ్యూజన్ నెలకొన్న పరిస్థితుల్లో కొత్త నాయకుడికి పగ్గాలు అప్పగించాలని, అన్ని విధాలా సమర్థుడైన నాయకుడ్ని తెర మీదకు తీసుకు రావాలని వైసీపీ వర్గాలు ఆశిస్తున్నాయి. చూడాలి మరి అత్యంత కీలకమైన జగ్గయ్యపేట నియోజకవర్గంలో వైసీపీకి అంత బలం ఉన్న నాయకుడు ఎవరు దొరుకుతారో?

## మతిస్థిమితం కోల్పోయి కేటీఆర్ మాట్లాడుతున్నారు

హైదరాబాద్‌మాజీ మంత్రి కేటీఆర్ పై ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మండిపడ్డారు. కల్వకుంట్ల తారక రామారావు అలియాస్ కేటీఆర్ ఒక డ్రామా ఆర్టిస్ట్ లాగా గుర్తింపు పొందారు. సుప్రీంకోర్టు, హైకోర్టులలో కేటీఆర్ కు ఊరట లభించలేదు. మతిస్థిమితం కోల్పోయి కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేటీఆర్ కు హైదరాబాద్ పై ఒక స్పష్టత లేదు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో బావ, బామ్మర్ది ఎన్నో స్కామ్లకు పాల్పడ్డారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో అడ్డమైన జీవోలు ఇచ్చి ప్రభుత్వ భూములను ప్రైవేటు రంగానికి, బిల్డర్లకు ఇచ్చి డబ్బులు దోచుకు తిన్నారు. కేటీఆర్ చేసిన అక్రమాలకు ఇప్పుడు కొంతమంది ఐఏఎస్ అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. కరీంనగర్ అక్రమ ఇసుక రవాణా చేసింది మీ తమ్ముడు, మీ బాబాయ్ కాదా... లిక్కర్ స్కామ్ లో చెల్లె కవిత ఇరుక్కుని ఊచలు లెక్క పెట్టింది నిజం కాదా.. చత్తీస్గఢ్ లో అదానీ తో కెసిఆర్ చేసుకున్న అక్రమ ఎలక్ట్రిసిటీ ఒప్పందాల సంగతేంటి. ఫోన్ టాపింగ్ విషయంలో ఆర్థిక, రాజకీయ అంశాలను చేర్చి దోపిడీకి తెరలేపింది కేటీఆర్ ఏ. కెసిఆర్ కుటుంబం వల్ల తెలంగాణ రాష్ట్రం దోపిడీకి గురైందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు కేటీఆర్ కు లేదు. ఐటీ రంగంలో హైదరాబాదును అభివృద్ధి చేశామని ఒక బోగస్ ప్రచారానికి కేటీఆర్ తెరలేపాడు. ) ప్రభుత్వ శాఖల్లో కేటీఆర్ చేసిన అవినీతి చిట్టాను ఒక్కొక్కటిగా వెలుగులోకి తెస్తున్నాం. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ స్కీమ్ తీసుకువచ్చిన స్కామ్ కు దారి తీసింది. ఏసీబీకి పూర్తిస్థాయిలో సహకరించి నీ నిర్దోషత్వాన్ని నిరూపించుకోవాలి. దోపిడీకి పాల్పడిన కేటీఆర్ కుటుంబాన్ని తెలంగాణ సమాజం నమ్మే పరిస్థితి లేదని అన్నారు.

## మరోసారి బీజేపీ మంథని మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన విరబోయిన రాజేందర్

మంథని మరోసారి మంథని మండల బీజేపీ అధ్యక్షుడుగా విరబోయిన రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బీజేపీ జిల్లా ఎన్నికల అధికారి అయ్యన్నగారి భూమయ్య ప్రకటించారు.

# రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారమే లక్ష్యంగా పనిచేయాలి : జిల్లా ఎన్నికల ఇంచార్జీ విజయ్ చందర్ రెడ్డి



ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 09 (భారత శక్తి) : రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారమే లక్ష్యంగా బిజెపి నాయకులు కార్యకర్తలకు పనిచేయాలని ములుగు జిల్లా బిజెపి ఎన్నికల ఇన్చార్జి విజయ చందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యమున గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ములుగు జిల్లాలోని మండలాల వారిగా నూతన కమిటీలను వెల్లడించి,గత నాలుగు నెలల నుండి భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించి క్రియాశీల సభ్యత్వాల, బూత్ అధ్యక్షులను అదేవిధంగా మండల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందని విజయ చందర్ రెడ్డి తెలిపారు. మండలాలు గా నూతన అధ్యక్షులు ములుగు మండల అధ్యక్షుడిగా రాయించు నాగరాజు, వెంకటాపూర్ మండల అధ్యక్షుడిగా పైడాకుల మల్లేష్, గోవిందరావుపేట మండల అధ్యక్షుడిగా మార్క సతీష్, ఎటునాగారం మండల అధ్యక్షుడిగా వినుకోలు చక్రవర్తి, తాడ్వాయి మండల అధ్యక్షుడిగా తాళ్లపల్లి లక్ష్మణ్, మంగపేట మండల అధ్యక్షుడిగా రావుల జానకి రావు, కన్నయ్య గూడెం మండల అధ్యక్షురాలుగా దుర్గం సమ్మక్క, కొత్తగూడెం మండల అధ్యక్షుడిగా యాదగిరి మురళి, గంగారం మండల అధ్యక్షుడిగా స్వర్ణ పాక నరేందర్ లను ఎన్నికల్లో నియమించడం జరిగిందని అన్నారు. నూతన మండల అధ్యక్షులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గత రెండు రోజుల క్రితం జరిగిన దాడికి నిరసనగా జిల్లా కేంద్రంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందని అన్నారు. ధర్నాలు చేసే నాయకుల పై కార్యకర్తలపై కేసులు పెట్టడం కాంగ్రెస్ పార్టీ పిరికిపంద చర్యలని పేర్కొన్నారు. కావాలని ములుగు మండల స్థానిక ఎస్సై ఇరవై ఒక్క మందిపై కేసు పెట్టడం చాలా విడ్డూరమని ఒక ఎస్సై రాజకీయ నాయకుల పై కేసు పెట్టి జైలుకు పంపించే దిశగా కాంగ్రెస్ పరిపాలన జరుగుతుందని అన్నారు. ప్రశ్నించే గొంతును నొక్కడం ఇదెక్కడి న్యాయం, సంవత్సర కాలంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు చేసింది శూన్యం. 420 హామీలు ఆరు గ్యారెంటీలు ఇచ్చి ఇష్టానుసారంగా హిందూ దేవి దేవతలపై ప్రమాణాలు వేసి తెలంగాణ ప్రజల ఓటులను లబ్ధి పొంది గద్దె ఎక్కిన సీఎం రేవంత్ రెడ్డి హామీలను నెరవేర్చకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుచేటు అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి ఒకటే విన్నపం చేస్తున్నాము రాబోయే రోజులలో స్థానిక ఎలక్షన్లలో తప్పకుండా మేము తగిన బుద్ధి చెబుతామని అన్నారు. సీఎం రేవంత్ కుర్చీని ఎవరు గుంజుకుంటారో భయంతో నెలకు 20 సార్లు ఢిల్లీకి వెళ్లి ముడుపులు అప్పజెప్పి రావడం జరుగుతుందని తెలిపారు. మంత్రుల మధ్య సైక్యత లేక మంత్రి పదవులను కూడా వద్దని రాజీనామా చేసే పరిస్థితి కాంగ్రెస్ పార్టీకి ఏర్పడిందని అన్నారు. సంవత్సరం కాలంలోనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడిందని అన్నారు.

వ్యతిరేకతను ప్రజలు మరిచిపోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై దాడి చేసిందని అన్నారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే ఇచ్చిన హామీలతో పాటు ఆరు గ్యారెంటీలు స్థానిక ఎలక్షన్లలో తక్షణమే అమలు చేసి యావత్ తెలంగాణ ప్రజానీకానికి అంకితం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఇస్తున్న నిధులతోటి రాష్ట్రంలో సీఎం కుర్చీ నడుస్తుందని, లోటు బడ్జెట్ తో ఉద్యోగస్తులకు నెల జీతాలు ఇవ్వని దుస్థితి తెలంగాణలో ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీర కృష్ణవేణి నాయక్, ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, ములుగు అసెంబ్లీ కన్వీనర్ జాడి వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్ రావు ములుగు మండల నూతన అధ్యక్షుడు రాయంచు నాగరాజు, వెంకటాపూర్ మండల అధ్యక్షులు పైడాకుల మల్లేష్, గోవిందపేట మండల అధ్యక్షులు మార్క సతీష్, మండల అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మణ్, ఎటునాగారం మండల అధ్యక్షులు వినుకోలు చక్రవర్తి ,మంగపేట మండల అధ్యక్షులు రావుల జానకిరావు, కన్నాయి గూడెం మండల అధ్యక్షులు దుర్గం సమ్మక్క, కొత్తగూడెం మండల అధ్యక్షులు యాదగిరి మురళి గంగారం మండల అధ్యక్షులు స్వర్ణపాక నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సేవల ఫీడ్‌బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్

## క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను ప్రారంభించిన పోలీస్ కమిషనర్




ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జనవరి 09:పోలీసుల వనితీరు, పోలీసులపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పోలీసు శాఖ రూపొందించిన క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు.

డీజీపీ కార్యాలయం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీ లతో గురువారంజరిగిన సమావేశం డీజీపీ డాక్టర్ జితేందర్ గారు క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను లాంఛనంగా ప్రారంభించారు.బాధితులు సమస్యలు విన్నవించేందుకు పోలీస్‌స్టేషన్లకు వెళ్లిన అనంతరం పోలీసు సిబ్బంది వ్యవహరించిన తీరు, ఫిర్యాదులు మొదలు పాస్‌పోర్ట్ వెరిఫికేషన్, ఈ – చలాన్, ఎఫ్ ఐ ఆర్, ఇతర సేవల గురించి పోలీస్ సిబ్బందిపై ప్రజలకు ఉన్న అభిప్రాయాలను సేకరించేందుకు క్యూఆర్‌కోడ్ అందుబాటులో తీసుకొని రావడం జరిగిందని, ఈ పోస్టర్లు పోలీస్ కమిషనర్ కార్యాలయంతోపాటు అన్ని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్, ఏసీపీ కార్యాలయాల్లో స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.అన్ని పోలీస్ స్టేషన్లలో అందుబాటులో వుండే క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ ప్రజలు సద్వినియోగం చేసుకోని సలహాలు , సూచనలు ఇవ్వాలని సూచించారు.

కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా%అర్డర్ ప్రసాద్ రావు, ట్రైనీ ఐపిఎస్ అధికారి రుత్విక్ సాయి పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన నిర్మల్ ఉత్సవాలు.

## నాల్గవ రోజు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.

## ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 09: నిర్మల్ జిల్లా చరిత్రను, సాంస్కృతిక వారసత్వాన్ని తెలియజేప్పేందుకు నాలుగు రోజులపాటు నిర్వహించిన నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం నేటితో ముగిసింది. నాలుగు రోజుల పాటు ఈ కార్యక్రమానికి వేలాదిగా ప్రజలు హాజరయ్యి ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. నాల్గవ రోజు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజల సమన్వయ కృషితోనే నిర్మల్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నామని తెలిపారు. నిర్మల్ జిల్లా చరిత్రను, సాంస్కృతిక వారసత్వాన్ని నేటి తరానికి తెలియజెప్పడానికి నిర్మల్ ఉత్సవాలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుటకు కృషి చేసిన జిల్లా అధికారులకు, పలువురు స్టాళ్ల నిర్వాహకులకు, సాంస్కృతిక కార్యక్రమాలలో పలు పంచుకున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇటువంటి మరిన్ని విన్నూత్న కార్యక్రమాల నిర్వహణకు సహకారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన హోంగార్డ్ ను సత్కరించిన సిపి




హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)జనవరి9:సుదీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హోంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హోం గార్డ్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ గురువారం క్యాంప్ కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సిపి పదవి విరమణ చేసిన హోం గార్డ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నాం

## దొంగతనాలు నియంత్రణకు పటిష్టమైన రక్షణ చర్యలు

## సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి: పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జనవరి 09:సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నామని ఆయన తెలిపారు. దీనికి అనుగుణంగా ప్రజలు సైతం తమకు సహకరించాలని కోరారు. ఊరికి వెళ్లే ప్రజలు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు విలువైన వస్తువులను తమ వెంట తీసుకుని వెళ్లాలని లేదా.. బ్యాంకు లాకర్ లో అయినా దాచి పెట్టుకోవాలని సూచించారు. దొంగతనాల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో వీధుల్లో పెట్రోలింగ్ ,బీట్ గస్తీ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట కాలనీలతో పాటు కమిషనరేట్ పరిధిలోనిబస్టాండ్, ఆటో అడ్డా, రైల్వే స్టేషన్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించామని తెలిపారు.

:: పోలీసుల సూచనలు.::

ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా కప్పి ఉంచాలి. మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి.. పక్క డోర్లకు తాళం వేయడం మంచిది.ఊరు వెళ్లేముందు ఇంట్లో బంగారం, వెండి, డబ్బు వంటి విలువైన వస్తువులను బీరువాలో పెట్టకూడదు. బ్యాంక్ లాకర్లలో దాచుకోవడం మంచిది. విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు.బీరువా తాళాలు ఇంట్లో కప్ బోర్డులు లేదా ఇతర ప్రదేశాలలో ఉంచకూడదు.ఊరు వెళితే ఇంటి పక్కనవారికి, సంబంధిత పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలి.అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి.మీ మొబైల్ కి నోటిఫికేషన్ వచ్చేలా.. ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులు కవర్ అయ్యేలా కెమెరాలు పెట్టాలి.స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్‌ను తమ ఫోన్లలో ఉంచుకోవడం మంచిది.చుట్టుప్రక్కల వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం, ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి.ఇంట్లో ఎవరైనా మహిళలు, వృద్ధులు వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని చెప్పాలి.ప్రతి ఒక్కరు ఈ సూచనలను పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా ఏకగ్రీవ ఎన్నిక



ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జనవరి 09: ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా యలమందల జగదీష్,గుండ్లపల్లి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘ కమిటీ సభ్యులు 12 మంది తెలియజేశారు.గత పాలక కమిటీ గడువు ముగిసినందున సభ్యత్వం తర్వాత అధ్యక్ష కార్యదర్శుల కొరకు షెడ్యూల్ విడుదల చేయడమైనదని, పోటీకి ఎవరూ రానందున ఇద్దరు వ్యక్తులు మాత్రమే అధ్యక్ష కార్యదర్శి పదవులకు నామినేషన్ వేశారని, నిర్ణీత సమయంలో ఎవరూ నామినేషన్ వేయనందున వచ్చిన ఇద్దరినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.అధ్యక్షులుగా యలమందల జగదీష్,కార్యదర్శిగా గుళ్ళపల్లి శ్రీనివాసరావు లను మూడు సంవత్సరాల పాటు అధ్యక్ష కార్యదర్శులు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన యలమందల జగదీష్ మాట్లాడుతూ నేటి నుంచి సంఘ అభివృద్ధికి తోడ్పడుతూ, సంఘంలో ఏ సభ్యుడికి ఆపద వచ్చినా అన్నివేళలా అందుబాటులో ఉండి సమస్యను పరిష్కరిస్తానని, త్వరలో సభ్యులందరికీ ఐడి కార్డులు అందజేపిస్తానని తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతను అప్పగించిన సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆలేటి వెంకటప్పయ్య, దోమకొండ నాగేశ్వరరావు,సూరభి సైదులు, రావులపాటి శ్రీనివాస్, గుండె మెడ గిరి ప్రసాద్, సూత్రపు శ్రీనివాస్,రామా,తుపాకుల కృష్ణయ్య, నాగవల్లి ప్రభాకర్ , రాసామల్ల నరసింహారావు, గాధ శ్రీనివాసరావు, గజ్జల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# మద్యం మత్తులో ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి పైన కేసు నమోదు ఎస్సై జి అశోక్.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 09: నిర్మల్ జిల్లా లోకేశ్వరం మన్మడ్ ఎక్స్ రోడ్ వద్ద లోకేశ్వరం ఎస్సై జి అశోక్ మరియు సిబ్బంది వాహనాల తనిఖీ చేయుచుండగా మన్మధ గ్రామానికి చెందిన అబ్దుల్లాపూర్ భోజారెడ్డి అనే అతను మద్యం తాగి అతని వాహనం నడుపుతున్నాడు. ఎస్సై జి అశోక్ ఆధ్వర్యంలో అతనిని ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయుచుండగా లోకేశ్వరం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ప్రఫుల్ తో దురుసుగా ప్రవర్తించి అతని విధులకు ఆటంకం కలిగించినందున అబ్దుల్లాపూర్ భోజారెడ్డి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# ఫిబ్రవరి15 లోపు ఎయిడ్ టు వాలంటరీ సంస్థలు దరఖాస్తు చేయాలి: గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి

ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జనవరి 09:ఫిబ్రవరి15 లోపు ఎయిడ్ టు వాలంటరీ సంస్థలు దరఖాస్తు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయ లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

కమీషనర్ గిరిజన సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారి ఆదేశానుసారం జిల్లా లోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధి కొరకు పాటుపడే (ఎయిడ్ టు వాలంటరీ ఆర్గనైజేషన్) ప్రభుత్వేతర, స్వచ్ఛంద సంస్థల నుండి 2024-25 సంవత్సరానికి దరఖాస్తులు కోరుతున్నట్లు, అర్హత కలిగిన వారు ఫిబ్రవరి 15 లోగా ఆన్ లైన్ వెబ్ సైట్ (http:/ngo.tribal.gov.in ద్వారా దరఖాస్తు చేసి హార్డ్ కాపీలను ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఖమ్మం నందు సమర్పించాలని, పూర్తి వివరాల కొరకు కార్యాలయ పని రోజులలో సంప్రదించాలని ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గోదావరి జలాలతో సస్యశ్యామలం :రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

## తల్లాడ మండలం నూతనకల్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయ భవనం, గోదాంను ప్రారంభించిన మంత్రి తుమ్మల



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 09:గోదావరి జలాలతో ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయబోతున్నామని, ఆ దిశగా సీతారామ ఎత్తిపోతల పథకం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.గురువారం మంత్రి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో నాబార్డు నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయ భవనం, గోదాంను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,తల్లాడ మండలంతో తనకు చాలా రోజులుగా అనుబంధం ఉందని తెలిపారు. రైతు ప్రాధాన్యతగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సాగర్ పై లిఫ్ట్ పెట్టి చివరి భూముల వరకు సాగునీరు తీసుకుని వచ్చామని, చెక్ డ్యాం లు నిర్మించామని, తన చిరకాల కోరిక అయిన గోదావరి జలాలు కూడా రైతుల పొలాలకు త్వరలో రాబోతున్నాయని మంత్రి తెలిపారు. గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు రావాలని తాను ఆకాంక్షించానని, కృష్ణా జలాలు రాని పరిస్థితుల్లో కూడా గోదావరి నీటితో ఖమ్మం జిల్లాలో సాగునీరు అందాలని, ఈ ప్రాంతం పచ్చగా ఉండాలని ఆలోచించి ఎత్తిపోతల ద్వారా ఖమ్మం జిల్లాకు గోదావరిని తీసుకు వస్తున్నామని, ఇటీవలే పెండింగ్ పనులు పూర్తి చేస్తానని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని అన్నారు. రాబోయే సంవత్సరంలో కృష్ణ జలాలు రావడం ఆలస్యమైనప్పటికీ, గోదావరి నీటితో రైతులకు సకాలంలో సాగునీరు అందిస్తామని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల పరిధిలో సాగునీటికి సంపూర్ణ భరోసా అందించేలా సీతారామ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని అన్నారు. రాబోయే సంవత్సరానికి సత్తుపల్లి, వైరా నియోజక వర్గాలకు గోదావరి జలాలు చేరుతాయని మంత్రి తెలిపారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మొదటి సంవత్సరంలో రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతులు ఖాతాలలో జమ చేశామని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రుణాలు తీసుకుని మాఫీ కానీ అర్హులైన రైతులు ఉంటే వివరాలు అందించాలని, వాటికి కూడా రుణమాఫీ చేస్తామని అన్నారు. రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతో 12 వేల రైతు భరోసా నిధులు రైతు ఖాతాలలో జమ చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని, రాబోయే రోజులలో మంచి పంటలు పండి రాష్ట్ర ఆదాయం పెరిగితే రైతులకు ఇచ్చిన మాటను నిలుపుకుంటామని అన్నారు. వివిధ కారణాలతో రైతు మరణిస్తే ఆ కుటుంబానికి వారం రోజులలో 5 లక్షలు చేరే విధంగా రైతు బీమా పథకాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. రాబోయే ఖరీఫ్ పంట నుంచి ప్రతి పంటకు బీమా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. దిగుమతి తగ్గితే, పంట రాని పక్షంలో ఆ లోటును రైతుకు బీమా కంపెనీల ద్వారా భర్తీ చేసే విధంగా పంటల బీమా పథకాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. రైతులు వరి పంట మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలు వైపు దృష్టి సారించాలని, ఆయిల్ పామ్, జాజి, వక్క వంటి పంటలు సాగు చేయాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అవసరమైన మౌలిక వసతులు, గోదాం, పనిముట్లు, తదితరఅందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉ ందని అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని, పరిపాలన పరంగా రైతులకు వెసలుబాటు ఉండే విధంగా నూతన సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే పరమావధిగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నాయకత్వంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ పని చేస్తున్నదని, 2 లక్షల వరకు రైతుల రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందని, సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతులకు త్వరలో వస్తాయని, వరి పంటకు మద్దతు ధరతో పాటు, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ రైతులకు అందడం పట్ల చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు.సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా సత్తుపల్లి పరిధిలో యాతాలకుంట వద్ద టన్నెల్ నిర్మాణం ఆగిపోయిందని, ఈ ప్రాజెక్టుపై మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని పనులు పున ప్రారంభించారని అన్నారు. వైరా నియోజకవర్గానికి ప్రత్యామ్నాయ కాలువ నిర్మించారని తెలిపారు. మలేషియా నుంచి పామాయిల్ సాగు ఆధునిక పద్ధతులను పరిశీలించి ఇక్కడ మన రైతులచే అమలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సిఇఓ వెంకట ఆదిత్య, పిఏసీఎస్ గంగదేవిపాడు చైర్మన్ తూము వీరభద్రరావు, డైరెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉలి చెక్కిన కల




విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, జనవరి 09:ఆంధ్ర చెక్క కళాకారుల వారసత్వం చెక్క మలిచే కళాకారుల పరస్పర సహకార సంస్థ ఆంధ్రప్రదేశ్ యొక్క శిల్పకళాకారుల వారసత్వాన్ని ప్రదర్శిస్తుంది. 1970లలో పి. ముని ఆచారి గారిచే స్థాపితమైన ఈ సహకార సంఘం ఎంతో కష్టతరమైన దేవుడు మరియు దేవత విగ్రహాలు, గోడ పలకలు, ఫర్నిచర్, బొమ్మలు మరియు ఆలయ అవసరాలకు తగినట్లుగా డిజైన్ చేయడంలో ప్రత్యేకత కలిగి ఉ ంది. 2016 నుంచి నాబార్డ్ మద్దతుతో, 200 నుంచి 500 మంది కళాకారులకు ఈ సమూహం పెరిగింది. నెలకు రూ.20,000 %-% 30,000 సంపాదిస్తుంది. అలాగే, నెలల తరబడి అంకితభావంతోనూ పని చేస్తుంది. వైఎస్ఆర్ జీవిత సాఫల్య అవార్డు (2021) మరియు ఏపీ రాష్ట్ర వార్షిక పర్యాటక ప్రతిభ అవార్డు (2023 %-% 24) వంటి ప్రశంసలతో గుర్తింపు పొందిన ఈ సహకార సంస్థ సంప్రదాయం మరియు అవకాశాలకు దీటుగా నిలిచింది. ఒక కళాఖండాన్ని మలచడానికి నెలవారీగా 15 నుంచి 25 రోజుల పనిని అందించడం ద్వారా ఇది జీవనోపాధిని అందించడమే కాకుండా, ఆంధ్రుల కళానైపుణ్యాన్ని ఎల్లప్పుడూ సజీవంగా ఉంచుతుంది. ఈ సహకార సంస్థ నాబార్డ్ మరియు ఆర్థిక సేవల విభాగం ద్వారా న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన జాతీయ గ్రామీణ భారత్ మహోత్సవ్‌లో పాల్గొంటోంది.

# రైతులతో చర్చలు విఫలం

హుజూర్‌నగర్, జనవరి 9: ఎత్తిపోతల పథకానికి సంబంధించి చింతలపాలెం మండలం వెల్లటూరు రైతులతో అధికారుల చర్చలు విఫలమయ్యాయి. కృష్ణానదిపై వందల కోట్లతో చేపట్టిన ఎత్తిపోతల పథకానికి సంబంధించి పంప్‌హౌస్ నిర్మాణం కోసం వెల్లటూరు గ్రామానికి చెందిన 35 మంది రైతులతో సుమారు 68.50 ఎకరాలకు సంబంధించిన భూసేకరణ చేయాల్సి ఉంది. ఆరు నెలలుగా సర్వేచేసిన అధికారులు భూసేకరణకు సహకరించాలని కోరగా రైతులు అందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా మార్కెట్ రేటు ప్రకారం భూమి ధర ఇవ్వాలని రైతులు కోరారు. గతంలో రెండు విడతలుగా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్‌తో రైతులు భేటీ అయ్యారు. కాగా రెవెన్యూ అధికారులు, రైతుల మధ్య ధర విషయంలో అనేకసార్లు చర్చలు జరిగాయి. శుక్రవారం ఉ దయం ఆర్డీవో కార్యాలయంలో అధికారుల విజ్ఞప్తి మేరకు 50 మంది రైతులు సమావేశానికి హాజరయ్యారు. ఎకరానికి రూ.25లక్షలు ఇవ్వాలని రైతులు కోరగా అధికారులు రూ.18లక్షలు వరకు ఇస్తామన్నారు. దీంతో అంగీకరించని రైతులు సమావేశం నుంచి అర్ధంతరంగా వెళ్లిపోయారు. ప్రభుత్వం సముచితంగా పరిహారం ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

: ఎత్తిపోతల పథకానికి సంబంధించి చింతలపాలెం మండలం వెల్లటూరు రైతులతో అధికారుల చర్చలు విఫలమయ్యాయి. కృష్ణానదిపై వందల కోట్లతో చేపట్టిన ఎత్తిపోతల పథకానికి సంబంధించి పంప్‌హౌస్ నిర్మాణం కోసం వెల్లటూరు గ్రామానికి చెందిన 35 మంది రైతులతో సుమారు 68.50 ఎకరాలకు సంబంధించిన భూసేకరణ చేయాల్సి ఉంది. ఆరు నెలలుగా సర్వేచేసిన అధికారులు భూసేకరణకు సహకరించాలని కోరగా రైతులు అందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా మార్కెట్ రేటు ప్రకారం భూమి ధర ఇవ్వాలని రైతులు కోరారు. గతంలో రెండు విడతలుగా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్‌తో రైతులు భేటీ అయ్యారు. కాగా రెవెన్యూ అధికారులు, రైతుల మధ్య ధర విషయంలో అనేకసార్లు చర్చలు జరిగాయి. శుక్రవారం ఉదయం ఆర్డీవో కార్యాలయంలో అధికారుల విజ్ఞప్తి మేరకు 50 మంది రైతులు సమావేశానికి హాజరయ్యారు. ఎకరానికి రూ.25లక్షలు ఇవ్వాలని రైతులు కోరగా అధికారులు రూ.18లక్షలు వరకు ఇస్తామన్నారు. దీంతో అంగీకరించని రైతులు సమావేశం నుంచి అర్ధంతరంగా వెళ్లిపోయారు. ప్రభుత్వం సముచితంగా పరిహారం ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

కాగా సమావేశాన్ని మరోసారి నిర్వహిస్తామని అధికారులు ప్రకటించారు. సమీక్షా సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఆర్ఐ ఆత్రేయ, చల్లా శ్రీనివాస్, కృష్ణారెడ్డి, జగనమోహనరెడ్డి, సుబ్బమ్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాగా సమావేశాన్ని మరోసారి నిర్వహిస్తామని అధికారులు ప్రకటించారు. సమీక్షా సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఆర్ఐ ఆత్రేయ, చల్లా శ్రీనివాస్, కృష్ణారెడ్డి, జగనమోహనరెడ్డి, సుబ్బమ్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు

-ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.








భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 09: నిర్మల్ జిల్లా లో ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణ నియంత్రణ, ధరణి దరఖాస్తుల పరిష్కారం, తదితర రెవిన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేయాలనీ సూచించారు. మండలాల వారీగా నది, వాగులు వంటి ఇసుక అందుబాటులో ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, రహదారులు, భవనాలు, సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణాలు వంటి వాటికి ప్రభుత్వ రికార్డులను పరిశీలించి ఇసుక అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణాలు, వాణిజ్య తదితర వాటికి రుసుము చెల్లించిన వారికే ఇసుక రవాణా కు అనుమతులు ఇవ్వాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణ జరుగకుండా గుర్తించిన ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు ప్రధాన రహదారులపై తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. మండల స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ, తహసీల్దార్ లు సమన్వయంతో అక్రమంగా ఇసుక రవాణా చేసే వాహనాలను గుర్తించి సీజ్ చేయాలనీ, భారీ జరిమానాలు విధించడంతో పాటు సంబంధిత వ్యక్తులపై పిడి యాక్ట్ నమోదు చేయాలనీ ఆదేశించారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖల అధికారులు ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలని సూచించారు.అలాగే ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మొత్తమ్ 1665 దరఖాస్తు లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలలో ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా చర్చించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ, దేవాదాయ, అటవీ, వక్స్ తదితర భూములను సర్వే నెంబర్ల వారీగా రికార్డులను సిద్ధం చేయాలనీ ఆదేశించారు. కోర్టు కేసులకు సంబందించిన రిపోర్టులను అందజేయాలన్నారు. అలాగే మండలాల వారిగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ఆర్డీఓ లు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ సుదర్శన్, ఈడిఎం నదీమ్, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డాక్యుమెంట్స్ టాంపరింగ్ చేసి మరీ రిజిస్ట్రేషన్ కు డాక్యుమెంట్లు తయారు చేస్తున్న డాక్యుమెంట్ రైటర్

ట్యాంపరింగ్ డాక్యుమెంట్లను వెరిఫికేషన్లు చేయకుండానే రిజిస్ట్రేషన్ చేస్తున్న సూర్యాపేట సబ్ రిజిస్ట్రార్ అంబేద్కర్

తన దృష్టికి వచ్చినా కాని వాటిపై చర్యలకు సబ్ రిజిస్ట్రార్ ససేమిరా





mee seva
TSGGDH
GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 09 :సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి తాండావించడం ఒక ఎత్తు అయితే రెవెన్యూ డాక్యుమెంట్స్ కూడా ట్యాంపరింగ్ చేసి రిజిస్ట్రేషన్ చేయడం మరో ఎత్తయింది. మరణించిన ఒక వ్యక్తి పేరున ఉన్న భూమిని తమ కుటుంబ సభ్యుల పేరున మార్చుకునేందుకు గ్రామపంచాయతీ/మున్సిపాలిటీ నుండి మరణ ధ్రువీకరణ పత్రం, రెవిన్యూ డిపార్ట్మెంట్ నుండి కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం పొందిన తర్వాత కుటుంబ సభ్యుల పేరున రిజిస్టార్ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది.కుటుంబ సభ్యులలో ఎవ్వరు లేకున్నా రిజిస్ట్రేషన్ చేయడం కుదరదని తహశీల్దార్ కార్యాలయం నుండి కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం నలుగురు కుటుంబ సభ్యులతో జారీ అయిన ఒరిజినల్ కుటుంబ సభ్యుల ధ్రువీకరణ ధ్రువీకరణ పత్రంలో ఒక కుటుంబ సభ్యున్ని కంప్యూటర్ ద్వారా టాంపరింగ్ చేసి( తొలగించి) డాక్యుమెంట్ రెడీ చేసి సూర్యాపేట డాక్యుమెంట్ రైటర్ సబ్ రిజిస్టార్ వద్ద రిజిస్ట్రేషన్ కు పెట్టడంతో తనిఖీ చేయకుండానే రిజిస్ట్రేషన్ చేయడంతో ఒక కుటుంబ సభ్యుని ఆస్తి హక్కును కాల రాసినట్లైంది. డాక్యుమెంట్ రైటర్, సబ్ రిజిస్టార్ తమ కమిషన్ల కోసం ఒక వ్యక్తి హక్కులను కాలరాసిన సంఘటన సూర్యాపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో వెలుగులోకి రావడంతో ఇట్టి విషయంపై మీడియా ప్రతినిధులు డిస్ట్రిక్ట్ రిజిస్టార్ ను సంప్రదించగా డాక్యుమెంట్ ట్యాంపరింగ్ చేస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకోండి లేదా తనకు ఫిర్యాదు చేయాలని



తెలియజేయడం గమనర్హం. ఇప్పటికైనా సూర్యాపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్ల పై సమగ్ర విచారణ జరిపి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# సత్తుపల్లి లో 114 మంది బైండోవర్‌లి : సత్తుపల్లి ఇన్స్పెక్టర్

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 09:సంక్రాంతి పండుగ రానున్న నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా కఠిన చర్యలు చేపట్టామని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ కరణ్ అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కోడిపందేలను నియంత్రించేందుకు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పేకాటరాయుళ్లు, కోడిపందెం కేసుల్లో ఉన్న పాత నిందితులను, కోడి కత్తులను తయారు చేసే, కోడి కత్తులు కట్టేవారిని మొత్తం 114 మందిని మెజిసేట్ ఎదుట హాజరపరిచి బైండోవర్ చేసినట్లు సత్తుపల్లి పట్టణం సీఐ కిరణ్ తెలిపారు. బుధవారం 54 మందిని గురువారం 63 మందిని సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సంక్రాంతి పండుగను ఉద్దేశించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడిపందేల నిర్వహించకుండా మండల, గ్రామస్థాయిలో నిఘా ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బంధీగా ప్రణాళికలు రూపొందించి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందేలు, జూదం నిర్వహణకు తోటలు, భూములు, గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చెస్తామని హెచ్చరించారు.



# ఆ ఒక్క షరతుతో.. ఛాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా?



ప్రస్తుతం భారత క్రికెట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై చర్చ సాగుతోంది. ఆస్ట్రేలియా పర్యటనలో అదరగొట్టిన బుమ్రా 32 వికెట్లతో టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు సొంతం చేసుకున్నాడు. కానీ, సిడ్నీ వేదికగా జరిగిన చివరి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయలేదు. మొదటి ఇన్నింగ్స్ సమయంలోనే వెన్ను నొప్పితో ఇబ్బందిపడినట్లు బుమ్రా పేర్కొన్నాడు. బీసీసీఐ వైద్యబృందంతో కలిసి స్కానింగ్‌కూ వెళ్లొచ్చాడు. అయితే, అతడి గాయం పరిస్థితిపై మాత్రం అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. ఇంగ్లండ్‌తో టీ20, వన్డే సిరీస్‌లకు బుమ్రా విశ్రాంతి తీసుకుంటాడని ఇప్పటికే క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. కానీ, వచ్చే నెలలో ఛాంపియన్స్ ట్రోఫీ (%జష్టువఎ-జూఅశీఅం ఎతీశీజూష్ట్రవ% 2025) జరగనుంది. ఐసీసీ టోర్నీలో బుమ్రా ఆడతాడా? లేదా? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఈక్రమంలో భారత అభిమానులకు సంతోషం కలిగించేలా కథనాలు వస్తున్నాయి.

జస్‌ప్రీత్ బుమ్రాను ( ఇంగ్లండ్‌తో సిరీస్‌కు పక్కనపెట్టి.. ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధమయ్యేలా మేనేజ్‌మెంట్ చూస్తోన్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, అందుకు ఓ షరతును పెట్టినట్లు తెలుస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీకి జనవరి 12వ తేదీలోపు స్క్వాడ్‌ను ప్రకటించాల్సి ఉంది. ఆ తర్వాత కూడా మార్పులు చేసుకొనే అవకాశం ఉంటుంది. ఈక్రమంలో 15 మందితో కూడిన స్క్వాడ్‌లో తొలుత బుమ్రాకు ఛాన్స్ ఇస్తారని.. టోర్నీ ప్రారంభం (ఫిబ్రవరి 19 నుంచి మొదలు) నాటికి బౌలింగ్ వేసేంత ఫిట్‌నెస్ సాధిస్తేనే అతడికి తుది జట్టులో అవకాశం కల్పించాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. మరోవైపు షమీ పరిస్థితి కూడా డోలాయమానంలో ఉంది. కనీసం షమీ తుది జట్టులో ఉన్నా భారత బౌలింగ్‌కు ఇబ్బంది ఉండదు. వీరిద్దరూ లేకపోతే మాత్రం ఇతర జట్లతో పోలిస్తే బౌలింగ్ విభాగం బలహీనంగా మారడం ఖాయం.

**న్యూజిలాండ్ వైద్యుడితో సంప్రదింపులు..**

వెన్నునొప్పితో బాధపడుతోన్న జస్‌ప్రీత్ బుమ్రా (%జీుంజూతీశ్ దీబఎతీుష్ట్ర%) చికిత్స నిమిత్తం న్యూజిలాండ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రోవన్ స్కౌటెన్‌ను సంప్రదించినట్లు సమాచారం. బీసీసీఐ మెడికల్ టీమ్‌తో కలిసి బుమ్రా పరిస్థితిని డాక్టర్ రోవన్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. బుమ్రా వెన్ను నొప్పి తీవ్రతను ఇంకా అంచనా వేయలేదని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. బుమ్రా గాయం గ్రేడ్ 1 విభాగంలో ఉంటే.. అతడు కోలుకోవడానికి కనీసం రెండు నుంచి మూడు వారాల సమయం పడుతుంది. గ్రేడ్ 2 అయితే ఆరు వారాలు పట్టొచ్చు. అన్నింటికన్నా తీవ్రమైన గ్రేడ్ 3 గాయమైతే విశ్రాంతి, పునరావాస కార్యక్రమానికి కనీసం మూడు నెలల సమయం పడుతుంది. అప్పుడు వచ్చే ఐపీఎల్‌లోనూ ఆడటం అనుమానమే.

# మళ్లీ మెరిసిన మహ్మద్ షమీ.. ఫిట్‌నెస్‌పై అనుమానాలకు తెర



దాదాపు 14 నెలల నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్న ఆటగాడు జట్టులో స్థానం కోసం రేసులో నిలవడం చాలా కష్టం. అతడి కెరీర్ దాదాపు ముగిసినట్లే. ఫిట్‌నెస్ సంగతి పక్కనపెడితే.. నాణ్యమైన ఆటతీరు కూడా ఉండదు. కానీ, టీమ్ఇండియా పేసర్ మహ్మద్ షమీ మాత్రం అలా కాదు.. రోజురోజుకూ మరింత ప్రమాదకరమైన బౌలర్‌గా మారిపోయాడు. ఫిట్‌నెస్‌ను అందుకొని ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధమంటూ తన ప్రదర్శనతోనే బీసీసీఐ సెలక్టర్లకు సవాల్ విసురుతున్నాడు. నిన్నటివరకు అతడి ఫిట్‌నెస్ ఎలా ఉంటుందోననే ఆందోళన ఉంది. కానీ, విజయ్ హజారే ట్రోఫీలో మరోసారి అద్భుత ప్రదర్శనతో షమీ మెరిశాడు. బెంగాల్ తరఫున బరిలోకి దిగిన అతడు హరియాణాతో మ్యాచ్‌లో మూడు వికెట్లు తీశాడు. పది ఓవర్ల స్పెల్ వేసిన షమీ 61 పరుగులు ఇచ్చాడు. అంతకుముందు రౌండ్ 7 మ్యాచ్‌లోనూ మధ్యప్రదేశ్‌పై 42 పరుగులు చేసిన షమీ.. ఎనిమిది ఓవర్లు వేసి ఒక వికెట్ పడగొట్టాడు.

**ఛాంపియన్స్ ట్రోఫీ ఆడటం ఖాయమేనా?**

ఫిట్‌నెస్ విషయంలో మెరుగ్గా ఉన్న షమీని ఛాంపియన్స్ ట్రోఫీకి తీసుకుంటారా? పక్కన పెడతారా? అనేది చూడాలి. అయితే, గత ఆసీస్ పర్యటనకు ముందు కూడా దేశవాళీలో రాణించి బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో ఆడేందుకు సిద్ధమయ్యాడు. కానీ, మోకాలిలో వాపు రావడంతో మేనేజ్‌మెంట్ అతడిని తీసుకోలేదు. ఆ తర్వాత కూడా రంజీ ట్రోఫీలో కొనసాగాడు. ఇప్పుడు విజయ్ హజారే ట్రోఫీలో రాణిస్తూ ఫిట్‌నెస్‌ను నిరూపించుకొనేందుకు కష్టపడుతోన్న షమీ.. ప్రధాన పేసర్‌గా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాలని బలంగా కోరుకుంటున్నాడు.

మరోవైపు బుమ్రా ఆడటంపై సందిగ్ధం నెలకొంది. అతడికి స్క్వాడ్‌లో అవకాశం వచ్చినా.. ఫిట్‌నెస్ ఉంటేనే తుది జట్టులో ఆడిస్తామనే షరతు విధించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈక్రమంలో జనవరి 22 నుంచి ఇంగ్లండ్‌తో టీ20, వన్డే సిరీస్‌లను భారత్ ఆడనుంది. వన్డే జట్టులోకి షమీని తీసుకుంటే మాత్రం ఛాంపియన్స్ ట్రోఫీ ఆడటం ఖాయమే అవుతుంది. అయితే, అక్కడ ఎలాంటి ఇబ్బందిలేకుండా బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. ఐసీసీ టోర్నీలంటేనే షమీ చెలరేగిపోతాడు. గతే వన్డే ప్రపంచకప్‌లోనూ తక్కువ మ్యాచ్‌లే ఆడినా అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అవతరించాడు.

# ‘బాస్.. ఇలా చెయ్’మంటూ కోహ్లీకి చెప్పే దశకు గంభీర్ చేరుకోలేదేమో: కైఫ్



బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయడంలో విఫలమయ్యాడు. టెక్నిక్‌పరంగా చాలా ఇబ్బందిపడ్డాడు. కెప్టెన్ రోహిత్ శర్మ కూడా పరుగులు చేయలేక చివరి టెస్టు నుంచి వైదొలిగాడు. గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టాక ప్రతిఒక్కరితో కఠినంగా వ్యవహరిస్తాడని అంతా భావించారు. కానీ, సీనియర్లు ఇబ్బందిపడినా.. చూసీచూడనట్లుగానే వ్యవహరించడం అభిమానులను షాక్‌కు గురి చేసే అంశం. జట్టును సరైన దారిలో పెట్టాల్సిన అవసరం ఉందనేది కొందరి వాదన. వచ్చే నెలలో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. గంభీర్ నేతృత్వంలో తొలిసారి ఐసీసీ టోర్నీలో భారత్ ఆడబోతోంది. ఈక్రమంలో గంభీర్ కోచింగ్‌పై సహచర క్రికెటర్ మహ్మద్ కైఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. స్టార్ క్రికెటర్ల టెక్నిక్‌ను సరిచేయాల్సిన బాధ్యత గంభీర్‌పై ఉందని.. అయితే, అతడు వారికి చెప్పే స్థాయికి చేరలేదేమోనని కైఫ్ పేర్కొన్నాడు.

“ఎప్పుడైనా సరే అత్యుత్తమ కోచ్ అవ్వాలంటే వ్యూహాత్మకంగా మెరుగ్గా ఉండాలి. ఏ పరిస్థితికి ఎలాంటి ఫైనల్ %శ×%ను ఎంపిక చేసుకోవాలనేది అతడికి తెలుసుండాలి. ఆసీస్ వంటి బలమైన జట్టుతో బరిలోకి దిగినప్పుడు తుది జట్టు కూడా ఆ స్థాయిలోనే ఉండాలి. విరాట్ కోహ్లీ ( స్టార్ ఆటగాడు. ఎన్నో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కానీ, ఆసీస్ గడ్డపై తొలిసారి ఇబ్బందిపడ్డాడు. అతడి టెక్నిక్ బాగోలేదు. దానిని సరిచేయాల్సిన బాధ్యత కోచ్‌దే. కానీ, అది జరగలేదు. అందుక్కారణం కోహ్లీకి చెప్పే స్థాయికి గంభీర్ చేరుకోలేదేమోనని అనుకోవాల్సి వస్తోంది. ‘బాస్.. ఇలా ఆడు. అలా చేస్తే నీ సమస్య తీరిపోతుంది’ అని చెప్పి ఉంటే బాగుండేది. ఇలా కావడానికి మరికొంత సమయం అవసరం. వ్యూహాత్మకంగానూ గంభీర్ అత్యున్నతంగా లేదు. ఎందుకో వెనకబడిపోయాడు” అని కైఫ్ వెల్లడించాడు.

**వారిద్దరినీ ఆడించకపోవడంపై..**

“టెస్టు సిరీస్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గంభీర్ ( మాట్లాడాడు. జట్టు ఎక్కడ పొరపాట్లు చేసిందో తెలుసుకోవాలనుకున్నా. సామ్ – విరాట్ మధ్య ఏదో జరిగింది. కానీ, మీరు మాత్రం విషయం నుంచి పక్కకు జరిగిపోయారు. న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌ను స్వదేశంలో కోల్పోయాం. జంబో స్క్వాడ్‌తో ఆసీస్‌కు చేరుకున్నా.. సీనియర్లు అశ్విన్, రవీంద్ర జడేజా లేకుండానే తొలి టెస్టు బరిలోకి భారత్ దిగింది. బుమ్రా అద్భుతం చేయడంతో టెస్టు మ్యాచ్‌ను గెలిచాం. కానీ, వ్యూహాత్మకంగా చాలా తప్పిదాలు జరిగాయి. కనీసం భవిష్యత్తులోనైనా సరిచేసుకోవాల్సిన అవసరం ఉంది. ధ్రువ్‌ను తీసుకున్నారు. తర్వాత పక్కన పెట్టేశారు. ఇటీవలే 150 పరుగుల ఇన్నింగ్స్ ఆడిన సర్ఫరాజ్ ఖాన్‌ను కనీసం ఒక్క మ్యాచ్‌లోనూ ఆడించలేదు. ప్రసిధ్ కృష్ణ కంటే ముందు హర్షిత్ రాణాలో ఏం ప్రత్యేకత ఉంది? ఆసీస్ పిచ్ కండీషన్‌కు ప్రసిధ్ సరైన బౌలర్ ” అని కైఫ్ వ్యాఖ్యానించాడు.

# ఐపీఎల్‌లో కెరీర్ ముగిసింది.. సఫారీ టీ20 లీగ్‌లో మొదలైంది



: ప్రపంచంలోనే అత్యంత విలువైన టీ20 లీగ్ ఐపీఎల్ ఎంతోమంది క్రికెటర్లకు అంతర్జాతీయ అవకాశాలతోపాటు భారీగా ఆదాయం అందించిన టోర్నమెంట్. వయసు పెరిగేకొద్దీ.. ఫామ్ కోల్పోవడం క్రికెట్‌లో సహజం. ఐపీఎల్‌లో అవకాశం దక్కాలంటే వయసుతోపాటు ఫామ్ అత్యంత కీలకం. కానీ, గత మెగా వేలంలో పలువురు స్టార్ క్రికెటర్లను ఏ ఫ్రాంచైజీ తీసుకోలేదు. వారంతా భారత్ అభిమానులకు సుపరిచితులే. అయితే, వారి టీ20 ఆటను ఇక చూడలేమా? అనే సంశయంలో ఉన్న ఫ్యాన్స్‌కు శుభవార్త చెప్పారు. తాము ఐపీఎల్‌లో లేకపోయినా సౌతాఫ్రికా20 ) లీగ్‌లో ఆడేందుకు సిద్ధమని ప్రకటించారు. ఆ జాబితాలో దినేశ్ కార్తిక్, కేన్ విలియమ్సన్, జానీ బెయిర్‌స్టో తదితరులు ఉన్నారు. %బూా%20 లీగ్‌లో జట్లన్నీ ఐపీఎల్ ఫ్రాంచైజీలకు చెందినవే కావడం గమనార్హం.

**ఇటు వ్యాఖ్యానం.. అటు ఆట**

భారత్ తరఫున అంతర్జాతీయ క్రికెట్ ఆడిన దినేశ్ కార్తిక్ .. ఐపీఎల్‌లోనూ అద్భుతమైన ఫినిషర్‌గా పేరు తెచ్చుకున్నాడు. అయితే, గతేడాది అన్నిరకాల క్రికెట్‌కు వీడ్కోలు పలికేశాడు. ఐపీఎల్‌లో అతడికి అవకాశం దక్కకపోవడంతో %బూా%20 లీగ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. భారత్ నుంచి విదేశీ లీగ్‌లో ఆడిన తొలి క్రికెటర్‌గా నిలిచాడు. పార్ల్ రాయల్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఇక అతడితోపాటు జో రూట్ కూడా పార్ల్ రాయల్స్‌కు ఆడనున్నాడు. ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఐపీఎల్‌లో పాల్గొనని ‘ఫ్యాబ్ 4’ బ్యాటర్ జోరూట్ మాత్రమే కావడం గమనార్హం. ఇద్దరు స్టార్ క్రికెటర్లు తమ జట్టులోకి రావడంపై కెప్టెన్ డేవిడ్ మిల్లర్ ఆనందం వ్యక్తంచేశాడు. బ్యాటింగ్ లైనప్ బలోపేతంగా మారుతుందని పేర్కొన్నాడు.

**బెయిర్‌స్టో, కేన్ విలియమ్సన్..**

బ్యాటింగ్‌కు వచ్చాడంటే దూకుడైన ఆటతీరుతో పరుగులు రాబట్టే ఇంగ్లండ్ ఆటగాడు జానీ బెయిర్‌స్టోను ఐపీఎల్ మెగా వేలంలో ఎవరూ పట్టించుకోలేదు. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ (సంగతి తెలిసిందే. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను నడిపించాడు. గత సీజన్‌లో గుజరాత్‌కు వెళ్లాడు. కానీ, మోకాలి గాయం కారణంగా కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. ఇటీవల ముగిసిన మెగా వేలంలో రూ.2కోట్ల కనీస ధరతో వచ్చాడు. ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపించలేదు. దీంతో బెయిర్‌స్టోతోపాటు కేన్ కూడా అన్‌సోల్డ్‌గా మిగిలిపోయారు. ఫాఫ్ డుప్లెసిస్ నాయకత్వంలో జోబర్గ్ సూపర్ కింగ్స్ జట్టు తరఫున బెయిర్‌స్టో ఆడనున్నాడు. కేశవ్ మహరాజ్ సారథ్యంలోని దర్బన్ సూపర్ జెయింట్స్‌కు కేన్ ప్రాతినిధ్యం వహిస్తాడు.

# ‘ఛాంపియన్స్’కు ఎవరెవరు?

ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో ఎవరుంటారు? ఎవరు చోటు కోల్పోతారు? భారత జట్టు ఎంపిక కోసం సెలక్షన్ కమిటీ త్వరలో సమావేశం కానున్న నేపథ్యంలో ఇప్పుడు ఆసక్తిరేపుతోన్న అంశమిదే.

ఆస్ట్రేలియాలో ఓ అంకం ముగిసింది. ఇప్పుడు అందరి దృష్టి ఛాంపియన్స్ ట్రోఫీపైనే. ఈ టోర్నీ కోసం అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఈ వారాంతంలో జట్టును ఎంపిక చేయనుంది. అన్నీ పాత ముఖాలే ఉంటాయా? లేదా ఆశ్చర్యకర నిర్ణయాలు ఏవైనా ఉంటాయా అన్నది చూడాలి. బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో ఘోర వైఫల్యంతో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ వెటరన్ బ్యాటర్లు కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వన్డే జట్టులో కొనసాగుతారు. అయితే అదే సమయంలో మరో ముగ్గురు సీనియర్ ఆటగాళ్లు కేఎల్ రాహుల్, మహ్మద్ షమి, రవీంద్ర జడేజాల స్థానాలకు మాత్రం గ్యారెంటీ లేదు. ఈ ముగ్గురు వన్డే ప్రపంచకప్‌లో ఆడారు. ఆ టోర్నీ ఫైనల్ తర్వాత భారత్ ఆరు వన్డే మ్యాచ్‌లు ఆడింది. ఆ మ్యాచ్‌ల నుంచి షమి, జడేజాలకు విశ్రాంతినిచ్చారు. రాహుల్‌ను మాత్రం దక్షిణాఫ్రికా, శ్రీలంకలతో జరిగిన



మ్యాచ్‌లకు ఎంపిక చేశారు.

అయితే మిడిల్ ఓవర్లలో వేగంగా ఆడలేకపోవడంతో శ్రీలంకలో రాహుల్‌ను సిరీస్ మధ్యలోనే తప్పించారు. 2023 ప్రపంచకప్ ఫైనల్లో రాహుల్ వందకు పైగా బంతులాడి సాధించిన అత్యంత మందకొడి అర్ధశతకాన్ని అభిమానులింకా మరిచిపోలేదు. భారత్ పరాజయానికి కారణాల్లో అతడి నెమ్మదైన బ్యాటింగ్ ఒకటి. ఇంకా వన్డే అరంగేట్రం చేయని ఓపెనర్ యశస్వి జైస్వాల్.. ఛాంపియన్స్ ట్రోఫీ జట్టుకు ఎంపికయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అతడి చేరిక వల్ల టాప్–4లో ఒక ఎడమచేతి వాటం బ్యాటర్ ఉంటాడు. రిషబ్ పంత్ తొలి ప్రాధాన్య వికెట్ కీపర్ అయినప్పుడు బ్యాకప్‌గా రాహుల్ ఉండడంలో అర్థం లేదు. రాహుల్ వికెట్ కీపింగ్ చేయనట్లయితే బ్యాటర్‌గా అతడి స్థానానికి గ్యారెంటీ లేదు.

రాహుల్ సమీప పోటీదారుల్లో ఇషాన్ కిషన్.. విజయ్ హజారే ట్రోఫీలో పెద్దగా రాణించలేదు. మొదట్లో కొన్ని గేమ్‌లకు దూరంగా ఉండడంతో కేరళ.. ఆ టోర్నీకి సంజు శాంసన్‌ను ఎంపిక చేయలేదు. టీమ్ఇండియా ఘోరంగా విఫలమైన ఆస్ట్రేలియా పర్యటన అనంతరం కూడా సెలక్షన్ వ్యవహారాల్లో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మాట చెల్లుబాటు అయ్యే పరిస్థితి ఉంటే మాత్రం అతడి ఫేవరెట్ శాంసన్‌కు అవకాశం దక్కుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19న ఆరంభం కానుంది. భారత్ తన మ్యాచ్‌లన్నింటినీ దుబాయ్‌లో ఆడుతుంది.

**జడేజా.. బ్యాటింగే సమస్య:**

ఆల్‌రౌండర్ జడేజా పరిమిత ఓవర్ల క్రికెట్లో ఒకప్పటంత మెరుగ్గా బ్యాటింగ్ చేయలేకపోతున్నాడు. వన్డేల్లో జడేజా కన్నా అక్షర్ పటేల్ చాలా ఎక్కువ ప్రభావం చూపిస్తాడని సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు సమాచారం. ఆఫ్‌స్పిన్నర్‌గా వాషింగ్టన్ సుందర్ అవకాశం దక్కించుకోవచ్చు. కుల్‌దీప్ యాదవ్ ఫిట్‌నెస్ సెలక్టర్లను కలవర పెడుతోంది.

# వారానికి 90 గంటలు పనిచేయాలి..
# అవసరమైతే ఆదివారాలు వదులుకోవాలి

అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే దేశ యువత వారానికి 70 గంటలు చొప్పున పని చేయాలంటూ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలు ఇటీవల పెద్ద చర్చకు దారితీసిన సంగతి తెలిసిందే. తాజాగా ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఆదివారాలు కూడా పనిచేయాలని ఆయన ఉద్యోగులకు సూచించారు (



"ఎంతకాలం అలా భార్యను చూస్తూ ఉండిపోతారు. వారానికి 90 గంటలు పనిచేయాలి. అవసరమైతే ఆదివారాలు కూడా వదులుకోవాలి. ఇంట్లో తక్కువ సమయం, ఆఫీసులో ఎక్కువ సమయం ఉంటామని భార్యలకు చెప్పాలి. ఆదివారాలు మీతో పనిచేయించలేకపోతున్నందుకు చింతిస్తున్నాను. మీతో అలా పనిచేయించగలిగితే.. నాకు సంతోషం. ఎందుకంటే నేను ఆదివారాలు పనిచేస్తున్నాను'' అంటూ వారితో మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు నెట్టింట్లో వైరల్ కాగా.. నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేశారు. భార్య ప్రస్తావన తీసుకువస్తూ ఆయన మాట్లాడిన మాటలను కొందరు తీవ్రంగా విమర్శించారు.

గతంలో నారాయణమూర్తి ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లో ఉత్పాదకత తక్కువని అన్నారు. అందుకే దేశ యువత మరిన్ని గంటలు అధికంగా శ్రమించాలన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జపాన్, జర్మనీ వంటి దేశాలు ఎలాగైతే కష్టపడ్డాయో.. మనమూ అలా శ్రమించాలని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడాలంటే భారత్‌లోని యువత వారానికి 70 గంటల పాటు పనిచేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనిపై భిన్న స్పందనలు వ్యక్తమయ్యాయి. కొందరు ఉద్యోగ జీవితంలో ఉండే ఇబ్బందులను లేవనెత్తగా.. మరికొందరు నారాయణ మూర్తి అభిప్రాయాన్ని స్వాగతించారు.

# భారత్‌కు సొంత ఏఐ నమూనాలు అవసరం

దిల్లీ: 'కృత్రిమ మేధ (ఏఐ)లో భారత్ సొంత నమూనాలను నిర్మించాల్సిన అవసరం ఉంది. పెట్టుబడుల రూపంలో ఇందుకు అవరోధం ఏర్పడుతోంద'ని మైక్రోసాఫ్ట్ ఛైర్మన్, సీఈఓ సత్య నాదెళ్ల పేర్కొన్నారు. ఒక్క గణిత ఆవిష్కరణతో మొత్తం వ్యవస్థనే మార్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఏఐ టూర్ రెండో రోజు కార్యక్రమంలో సత్య నాదెళ్ల ప్రసంగించారు. 'ఇండిక్ భాషల్లో భారత్ గొప్ప ఆవిష్కరణలు చేయొచ్చు. కృత్రిమ మేధను ఉపయోగించిన పరిశ్రమల్లో పెను మార్పు కనపడుతోంది. ఇప్పటి దాకా ఏఐ సరిహద్దులను చెరిపే ఒక పెద్ద ఆవిష్కరణ జరిగిందని నేను భావించను. ఒక్క గణిత ఆవిష్కరణతో ఇపుడున్నదంతా పక్కకు పోయి, మరొకటి పుట్టుకువచ్చే అవకాశం ఉంది. మైక్రోసాఫ్ట్ రీసెర్చ్‌తో పాటు భారత్‌లోని పరిశోధనా సంస్థల్లో అద్భుత గణిత, అల్గారిథమ్ బృందాలు ఉన్నాయ'ని తెలిపారు.



**పరిశోధనతో వ్యయాలు తగ్గించుకోవచ్చు:** 'భారత్ తన సొంత ఏఐ ఫౌండేషన్ నమూనా సిద్ధం చేసుకునేందుకు పెట్టుబడులు కావాలి. ఇందుకు పరిష్కారం.. పరిశోధనే. తద్వారా వ్యయాలను తగ్గించుకోవచ్చు. అది ఒక వ్యూహాత్మక, తెలివైన ఎంపిక అవుతుంది.

మైక్రోసాఫ్ట్, ఇండియాఏఐ ఆధ్వర్యంలో 5 లక్షల మందికి ఏఐ శిక్షణ: విద్యార్థులు, ఇంక్యుబేటర్లు, డెవలపర్లు, ప్రభుత్వ అధికారులు, మహిళా పారిశ్రామికవేత్తలు.. ఇలా 5 లక్షల మందికి.. 2026 కల్లా ఏఐలో శిక్షణ ఇవ్వడానికి మైక్రోసాఫ్ట్, ప్రభుత్వ ఏఐ ప్రోగ్రామ్ సంస్థ ఇండియాఏఐ జట్టుకట్టాయి. '20 లక్షల మందికి శిక్షణ ఇస్తామని గతేడాది ప్రకటించాం. ఇప్పటికే 24 లక్షల మందికి శిక్షణ ఇచ్చాం. వచ్చే అయిదేళ్లలో కోటి మందికి శిక్షణ ఇస్తామని ప్రకటించాం. అందులో భాగంగానే ఇండియాఏఐతో భాగస్వామ్యం కుదుర్చుకున్నామ'ని మైక్రోసాఫ్ట్ ఇండియా, సౌత్ ఏషియా ప్రెసిడెంట్ పునీత్ పేర్కొన్నారు.

**అపోలో హాస్పిటల్స్‌తో భాగస్వామ్యం**

అపోలో హాస్పిటల్స్, రైల్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా, అప్‌గ్రేడ్ సంస్థలతో భాగస్వామ్యాలను మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఆయా కంపెనీల బృందాలతో పాటు వినియోగదార్లకు క్లౌడ్, ఏఐ వినూత్నతలతో ప్రయోజనం చేకూర్చడమే ఈ భాగస్వామ్యాల ఉద్దేశం.

# కొత్త ఏడాదిలో మొదలైన లేఆఫ్‌లు..
# మైక్రోసాఫ్ట్‌లో ఉద్యోగాల కోత

కొత్త ఏడాదిలో ఉద్యోగాల కోతలు ప్రారంభమయ్యాయి. మొన్నటివరకు మాంద్యం భయాలు, ఏఐను కారణంగా చూపి ఖర్చులు తగ్గించుకోవడం అంటూ ఉద్వాసన పలికిన సంస్థలు నేడు ప్రతిభ లేనివారిని ఇంటికి పంపేందుకు సిద్ధమయ్యాయి. ఇందులోభాగంగా ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారిపై ఈ ప్రభావం పడనుందని సమాచారం. ఈవిషయాన్ని మైక్రోసాఫ్ట్ ప్రతినిధి పేర్కొన్నట్లుగా ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.




"మైక్రోసాఫ్ట్‌లో మెరుగైన పనితీరు కనబర్చిన ఉద్యోగులను ప్రోత్సహిస్తాము. కొత్త విషయాలు నేర్చుకొనేందుకు, ఎదిగేందుకు ప్రయత్నించేవారికి మేము ఎప్పుడూ తోడుంటాం. పనిచేయని వారిపై తగిన చర్యలు తీసుకుంటాం" అని మైక్రోసాఫ్ట్ అధికార ప్రతినిధి అన్నారు. మెరుగైన పనితీరు చూపించే వారి సంఖ్యను పెంచుకొనే విస్తృత ప్రయత్నంలో భాగంగా ఈ లేఆఫ్ నిర్ణయం తీసుకుంది. కంపెనీలోని మొత్తం ఉద్యోగుల్లో 1 శాతం కంటే తక్కువమందిపై ఈ ప్రభావం పడనుంది.

మైక్రోసాఫ్ట్ లేఆఫ్‌లను ప్రకటించడం ఇదేం తొలిసారి కాదు. 2023 లోనే కంపెనీ దాదాపు 10వేల మంది ఉద్యోగులను ఇంటికి పంపింది. ఇది కంపెనీ శ్రామికశక్తిలో 5 శాతం. గతేడాదిలో గేమింగ్ విభాగం నుంచి దాదాపు 2వేల మందిని తొలగించింది. ఆర్థిక ఒత్తిళ్ల మధ్య కంపెనీలు తమ వ్యూహాలను అమలుచేయడంలో భాగంగా ఈ ఏడాదిలోనూ గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీల్లో లేఆఫ్‌లు ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



# డాక్టర్ కృష్ణ ఎల్లకు ఇన్సా ఇండియా ఫెలోషిప్

హైదరాబాద్: భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లకు ప్రతిష్ఠాత్మక ఇన్సా (ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ) ఇండియా ఫెలోషిప్ లభించింది. శాస్త్రీయ పరిశోధన, టీకాల అభివృద్ధి, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరించడం.. తదితర విభాగాల్లో ఆయన కృషికి గుర్తింపుగా 2025 సంవత్సరానికి ఇన్సా ఇండియా ఫెలోషిప్‌నకు ఎంపిక చేశారు. అటామిక్ ఎనర్జీ కమిషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ డాక్టర్ అనిల్ కాకోద్కర్, డీఆర్‌డీఓ మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వీకే సారస్వత్, ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్, ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు క్రిస్ గోపాలకృష్ణన్, డీడీఆర్అండ్‌డీ కార్యదర్శి డాక్టర్ సమీర్ వి.కామత్, డీఆర్‌డీఓ ఛైర్మన్ డాక్టర్ శివరాజన్ సరసన డాక్టర్ కృష్ణ ఎల్ల చేరినట్లవుతోంది. ఎస్ఆర్ఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రో-వైస్‌ఛాన్సలర్ డాక్టర్ పి.సత్యనారాయణ, ఇన్సా అధ్యక్షుడు ప్రొఫెసర్ అషుతోష్ శర్మ, ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఇంద్రనీల్ మన్నా పాల్గొన్నారు.

# ఫ్లిప్‌కార్ట్ మాన్యుమెంటల్
# సేల్.. ఎప్పటినుంచంటే?

ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ (నూతన సంవత్సరంలో తొలి సేల్‌కు సిద్ధమైంది. మాన్యుమెంటల్ సేల్ పేరిట జనవరి 14 నుంచి ఈ సేల్ ప్రారంభం కానుంది. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ మెంబర్లకు ఒకరోజు ముందుగానే అంటే జనవరి 13 నే సేల్ అందుబాటులోకి రానుంది. అయితే ఈ సేల్ ఎంతవరకు ఉండొచ్చనే విషయాన్ని కంపెనీ వెల్లడించలేదు.




ఫ్లిప్‌కార్ట్ మాన్యుమెంటల్ సేల్‌లో కార్డులపై ఆఫర్లను ఇంకా వెల్లడించలేదు. సేల్‌కు సంబంధించిన మైక్రోసైట్‌ను ఫ్లిప్‌కార్ట్ ఇప్పటికే సిద్ధం చేసింది. అందులో సేల్‌కు సంబంధించిన ప్రత్యేక డీల్స్ రివీల్ చేసింది. ల్యాప్‌ట్యాప్, టీవీ, ఇయర్‌బడ్స్, గృహోపకరణాలు.. ఇలా అన్నింటిపైనా ఆఫర్లు అందించనుంది. ఇక స్మార్ట్ ఫోన్లు, స్మార్ట్ గ్యాడ్జెట్లపై పెద్దఎత్తున డీల్స్ ఉండబోతున్నాయి. శాంసంగ్ గెలాక్సీ ఏఐ, గెలాక్సీ ఎస్23 సిరీస్, గెలాక్సీ ఎస్ 24 సిరీస్, గెలాక్సీ జెడ్ ఫోల్డ్, జెడ్ ఫ్లిప్ సిరీస్‌పై ఆఫర్లు ఉంటాయని ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. అయితే ఎంతమేర డిస్కౌంట్ ఇచ్చేది వెల్లడించలేదు. ఎప్పటిలానే ఐ ఫోన్లపై రాయితీ ఇవ్వనుందని తెలుస్తోంది.

మరోవైపు అమెజాన్ కూడా గ్రేట్ రిపబ్లిక్ సేల్ తేదీని ప్రకటించింది. జనవరి 13 నుంచి సేల్ ప్రారంభం కానుంది. సాధారణ యూజర్లకు ఆ రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి, ప్రైమ్ మెంబర్లకు 12 గంటల ముందుగానే.. అంటే అర్ధరాత్రి నుంచే ఆఫర్లు అందుబాటులోకి రానున్నాయి. జనవరి 19 వరకు ఈ సేల్ కొనసాగే అవకాశం ఉంది. అమెజాన్ సేల్‌లో భాగంగా ఎస్‌బీఐ క్రెడిట్ కార్డులతో కొనుగోళ్లు, ఈఎంఐ కొనుగోళ్లపై 10 శాతం డిస్కౌంట్ లభిస్తుంది.


# జీడీపీ అంచనాలతో నిరాశ

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి 6.4 శాతానికి పరిమితమవుతుందనే ముందస్తు అంచనాలు మార్కెట్లను నిరాశపరిచాయి. కార్పొరేట్ సంస్థల త్రైమాసిక ఫలితాలు టీసీఎస్‌తో గురువారం ప్రారంభం కానున్న నేపథ్యంలో, మదుపర్లు ఆచితూచి వ్యవహరించారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు డీలాపడ్డాయి. అయితే రిలయన్స్, టీసీఎస్ షేర్లు రాణించడంతో భారీ నష్టాల నుంచి మార్కెట్లు కోలుకున్నా, స్వల్ప నష్టాల్లో ముగిశాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి 17 పైసలు తగ్గి జీవనకాల కనిష్ఠమైన 85.91 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 0.79% లాభంతో 77.66 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో సియోల్, షాంఘై లాభపడగా, టోక్యో, హాంకాంగ్ నష్టపోయాయి. ఐరోపా మార్కెట్లు లాభాల్లో ట్రేడయ్యాయి.

సెన్సెక్స్ ఉదయం 120 పాయింట్ల (క్రితం ముగింపు 78,199.11) లాభంతో 78,319.45 వద్ద ప్రారంభమైంది. వెంటనే నష్టాల్లోకి జారుకున్న సూచీ, ఒకదశలో 712.32 పాయింట్లు తగ్గి 77,486.79 పాయింట్లకు పడిపోయింది. మధ్యాహ్నం తర్వాత మళ్లీ కోలుకున్న సెన్సెక్స్, చివరకు 50.62 పాయింట్ల నష్టంతో 78,148.49 వద్ద ముగిసింది. నిఫ్టీ 18.95 పాయింట్లు తగ్గి 23,688.95 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 23,496.15-23,751.85 పాయింట్ల మధ్య కదలాడింది.

ముంబయి హైలోని ఓఎన్‌జీసీ క్షేత్రంలో ఉత్పత్తి పెంచడానికి సాంకేతిక సలహాదారుగా బ్రిటన్ సంస్థ బీపీ పీఎల్‌సీ ఎంపికవ్వడంతో, ఓఎన్‌జీసీ షేరు 2.94% పెరిగి రూ.271.25 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.9,749.72 కోట్లు పెరిగి రూ.3.41 లక్షల కోట్లుగా నమోదైంది.

సెన్సెక్స్ 30 షేర్లలో 16 నష్టపోయాయి. అదానీ పోర్ట్స్ 1.89%, అల్ట్రాటెక్ 1.75%, ఎల్ అండ్ టీ 1.26%, సన్‌ఫార్మా 1.19%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.16%, ఐసీఐసీఐ బ్యాంక్ 1.11%, ఎన్‌టీపీసీ 1.06%, ఎస్‌బీఐ 1% డీలాపడ్డాయి. టీసీఎస్ 1.97%, రిలయన్స్ 1.92%, ఐటీసీ 1.90%, ఏషియన్ పెయింట్స్ 1.80%, హెచ్‌సీఎల్ టెక్ 0.83% లాభపడ్డాయి. రంగాల వారీ సూచీల్లో . మన్నికైన వినిమయ వస్తువులు 1.86%, యంత్ర పరికరాలు 1.34%, సేవలు 1.26%, విద్యుత్ 1.17%, యుటిలిటీస్ 0.95% తగ్గాయి. ఇంధన, ఐటీ, చమురు-గ్యాస్, స్థిరాస్తి, టెక్, ఫోకస్డ్ ఐటీ మెరిశాయి. బీఎస్‌ఈలో 2586 షేర్లు నష్టాల్లో ముగియగా, 1386 స్క్రిప్‌లు లాభపడ్డాయి. 94 షేర్లలో ఎటువంటి మార్పు లేదు. క్వాడ్రంట్ ఫ్యూచర్ టెక్ ఐపీఓ రెండో రోజుకు 48.95 రెట్ల స్పందన లభించింది. ఇష్యూలో భాగంగా 57,99,999 షేర్లను ఆఫర్ చేయగా, 28,38,99,400 షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. రిటైల్ విభాగంలో 137.07 రెట్ల స్పందన దక్కింది. క్యాపిటల్ ఇన్‌ఫ్రా ట్రస్ట్ ఇన్విట్ ఐపీఓ రెండో రోజుకు 78% స్పందన నమోదైంది. ఇష్యూలో భాగంగా 8,83,83,750 యూనిట్‌లను ఆఫర్ చేయగా, 6,85,74,750 యూనిట్‌లకు బిడ్‌లు వచ్చాయి.




# 'గేమ్ ఛేంజర్' హిట్.. ఈ ముగ్గురికీ అవసరం..

: ఇండస్ట్రీ ఎప్పుడూ హిట్‌లనే గుర్తుంచుకుంటుంది.. బ్లాక్ బస్టర్ బొమ్మే మాట్లాడుతుంది.. ఈ సంక్రాంతికి తెలుగు ప్రేక్షకులను అలరించడానికి ముచ్చటగా మూడు సినిమాలు సిద్ధమయ్యాయి. వాటిలో మొదటగా ప్రేక్షకులను పలకరించే చిత్రం 'గేమ్ ఛేంజర్' (. రామ్‌చరణ్ ( కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన పొలిటికల్ యాక్షన్ ఫిల్మ్ ఇది. ఈ సినిమా ఫలితం ముగ్గురి కెరీర్‌కు ఎంతో అవసరం. మరి వారెవరు? ఆ కథేంటి?

ది విజనరీ డైరెక్టర్

ఏ ఇండస్ట్రీలోనైనా హీరోల పేరు మీద సినిమాల బిజినెస్ జరుగుతుంది. చాలా తక్కువమంది దర్శకుల పేరు మీద మాత్రమే టికెట్లు తెగుతాయి. అలాంటి వారిలో షణ్ముగం శంకర్ ఒకరు. 'ఇది శంకర్ మూవీ' అని ప్రేక్షకుడిని థియేటర్‌కు రప్పించే మంత్రదండం ఆయన చేతిలో ఉంది. లార్జర్ దేన్ లైఫ్ కాన్సెప్ట్‌నకు సోషల్‌మెసేజ్ జోడించి తీయడంలో ఆయన సిద్ధహస్తుడు. 'జెంటిల్‌మెన్' నుంచి రాబోయే 'గేమ్ ఛేంజర్' వరకూ ఆయన సినిమాల్లో అది ప్రస్ఫుటంగా కనపడుతుంది. 'రోబో' తర్వాత ఆ స్థాయి మేజిక్ శంకర్ చిత్రాల్లో కనిపించలేదు. 'స్నేహితుడు', 'ఐ', '2.ఓ' మంచి అనుభూతిని పంచినా, శంకర్ మార్క్ బెంచ్ స్కోర్‌ను సాధించలేకపోయాయి. 'ఇండియన్ 2' గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. అందుకే 'గేమ్ ఛేంజర్' హిట్ శంకర్‌కు అవసరం. ఇన్నేళ్ల కెరీర్‌లో ఆయన నేరుగా తెలుగు సినిమా తీసింది లేదు. దీంతో ఈ మూవీ పైనే ఆశలన్నీ ఉన్నాయి. ప్రచార చిత్రాలు చూస్తుంటే, శంకర్ మార్క్ మెసేజ్‌తో పాటు, కమర్షియల్ హంగులను మిస్ చేయకుండా మూవీని తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది.

ఎన్టీఆర్ దాటాడు.. మరి రామ్‌చరణ్..?

లో రామరాజుగా అద్భుతమైన నటనతో అలరించారు రామ్‌చరణ్. ఆ సినిమా కోసం ఎంత కష్టపడిందీ ఇటీవల మేకింగ్ వీడియోలోనూ అందరూ చూశారు. ఎమోషన్స్‌తో తెరపై రాజమౌళి చేసిన మేజిక్ అది. అయితే, ఆ తర్వాత వచ్చిన 'ఆచార్య' తండ్రీకొడుకులిద్దరికీ (చిరంజీవి-చరణ్) చేదు అనుభవాన్నే ఇచ్చింది. దీంతో 'గేమ్ ఛేంజర్' విజయం రామ్‌చరణ్‌కు అవసరం. శంకర్ విజన్‌కు తగినట్లు చరణ్ కూడా తన పాత్రలో ఒదిగిపోయినట్లు ప్రచార చిత్రాలు చెబుతున్నాయి. రాజమౌళితో సినిమా చేసిన తర్వాత ఆ నటుడు హిట్ అందుకోవడం కష్టమని ఇండస్ట్రీ టాక్. అది చరణ్‌కు అనుభవం. 'మగధీర' తర్వాత 'ఆరెంజ్' ఫలితం అందరికీ తెలుసు. 'ఆర్‌ఆర్‌ఆర్'లో నటించిన ఎన్టీఆర్ 'దేవర'ను ఒంటిచేత్తో [illegible] మరి రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' అవుతారా? చూడాలి.

అసలు పరీక్ష దిల్‌రాజుకే..

"శంకర్ గారు ఏం చేస్తారండీ.. ఇప్పుడు ఈ సినిమా ఎలా ఉంటుందో' అని అందరూ అంటున్నారు. ఇది నా కమ్‌బ్యాక్ ఫిల్మ్. ప్రేక్షకులు విజిల్స్ వేసే సన్నివేశాలు ఎన్నో ఉన్నాయి" - ఇది 'గేమ్ ఛేంజర్' ప్రచార కార్యక్రమంలో దిల్‌రాజు వ్యక్తంచేసిన అభిప్రాయం. దిల్‌రాజు ఖాతాలో బ్లాక్‌బస్టర్ హిట్ పడి చాలా కాలమే అయింది. 'థ్యాంక్యూ', 'వారిసు', 'శాకుంతలం', 'ది ఫ్యామిలీస్టార్' ఏవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేదు. దీంతో 'గేమ్ ఛేంజర్' విజయం అందరికంటే నిర్మాత దిల్‌రాజుకు ముఖ్యం. సినిమాను ప్రేక్షకుల వద్దకు తీసుకెళ్లడానికి ఆయన సర్వశక్తులు ఒడ్డుతున్నారు. సినిమా విజయం సాధిస్తుందని దృఢనిశ్చయంతో ఉన్నారు. అంతేకాదు, 'సంక్రాంతికి వస్తున్నాం' అంటూ మరో మూవీతోనూ ఆయన ప్రేక్షకుల ముందుకు రానుండటం గమనార్హం. దీనికితోడు, టికెట్ రేట్లు పెంచుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల నుంచి అనుమతి సంపాదించడంలో ఆయన సఫలీకృతులయ్యారు. మరి ఈ సంక్రాంతికి బాక్సాఫీస్ వద్ద నిజమైన 'గేమ్ ఛేంజర్' అవుతారా? లేదా? వేచి చూడాలి.

# ఎమర్జెన్సీ సినిమాకు ప్రియాంకాగాంధీని ఆహ్వానించిన కంగనా రనౌత్



ఎ బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఎమర్జెన్సీ'. దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో ఇందిరాగాంధీగా కంగనా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వలన వాయిదా పడింది. అయితే రీసెంట్‌గా సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను కూడా పంచుకుంది. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 10 రోజులే ఉండడంతో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది కంగనా. ఈ క్రమంలోనే 'ఎమర్జెన్సీ' సినిమాను చూడాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీని ఆహ్వానించినట్లు కంగనా తెలిపింది. పార్లమెంటులో ప్రియాంక గాంధీని కలిశాను. ఆమెని కలిసిన అనంతరం నేను చెప్పిన మొదటి మాట.. ఆప్కో ఎమర్జెన్సీ దేఖ్నీ చాహియే (మీరు ఎమర్జెన్సీ సినిమాని చూడాలి). మీకు ఇది బాగా నచ్చుతుంది అంటూ ప్రియాంకాకు చెప్పాను. అయితే ఈ విషయంలో ప్రియాంక కూడా సున్నింతంగా స్పందిసస్తూ.. అవును కావచ్చు అంటూ తెలిపినట్లు కంగనా చెప్పుకోచ్చింది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ప్రియాంకకు నాన్నమ్మ అవుతుందన్న విషయం తెలిసిందే. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో 1975 నుంచి 1977 వరకు 21 నెలల పాటు 'ఎమర్జెన్సీ' విధించిన విషయం తెలిసిందే. ఈ సమయంలో భారత ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోన్నారు. మీడియా ఎలా అణచివేయబడింది. వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాను జీ స్టూడియోస్, మణికర్ణిక ఫిలిమ్స్ బ్యానర్లు నిర్మిస్తున్నాయి. ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి, మిలింద్ సోమన్, శ్రేయాస్ తల్పాడే తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# విలన్‌గా మారిన స్టార్ హీరో

ప్రస్తుతం అన్ని ఇండస్ట్రీలలోను సీనియర్ స్టార్ హీరోలు విలన్ల అవతారమెత్తుతున్నారు. కొందరు లీడ్ రోల్ ఆఫర్స్ రాకపోవడంతో, మరికొందరు నటనలో వైవిధ్యతను చూపించేందుకు విలన్లుగా అవతారమెత్తి ఇండస్ట్రీలో ఎక్కువ కాలం ఉండేలా ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా దక్షిణాదికి చెందిన ఓ స్టార్ హీరో ఇప్పుడు విలన్ అవతారమెత్తాడు. ఇంతకీ ఆ హీరో ఎవరంటే..



జాతీయ అవార్డు విజేత, దర్శకురాలు సుధా కొంగర ప్రస్తుతం తమిళ్ యాక్టర్ శివ కార్తికేయన్ 25వ సినిమా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం విలన్‌గా స్టార్ యాక్టర్ 'జయం రవిని' పరిశీలించారు. దీనికి ఆయన ఓకే కూడా చెప్పేశాడు. ఇదంతా ఎలా జరిగింది అనే అనుభవాన్ని హీరో శివ కార్తికేయన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఆయన మాట్లాడుతూ.. "ఇందులో అత్యంత ఆసక్తికరమైన విషయం జయం రవి సర్ విలన్ పాత్ర చేయడం. ఇది చాలా బలమైన పాత్ర. ఆయన 'యస్... ఈ సినిమా చేస్తున్నాను' అని చెప్పినప్పుడు నాకు ఎంతగానో సంతోషంగా అనిపించింది. ఎందుకంటే, నేను కాలేజీలో ఉన్నప్పుడే ఆయన సినిమాలు చూడడం ప్రారంభించాను. నా కాలేజ్ డేన్ సమయంలో ఆయన సినిమా రంగంలోకి ప్రవేశించారు. చిత్ర పరిశ్రమలో ఆయన నాకు సీనియర్. ఆయన సినిమాలను ఎంతో ఆస్వాదించాను. ఇప్పుడు ఆయనతో కలిసి నటించడం, ఒకరిపై ఒకరు పోరాడే సన్నివేశాల్లో నటించడం చాలా ఉత్సాహంగా ఉంది. ఇక సుధా మేడమ్ చాలా శ్రద్ధగా ప్రణాళికలు సిద్ధం చేస్తారు. అందుకే ఏ ప్రశ్నలు అడగాల్సిన అవసరం ఉండదు. ఆమె ఎప్పుడూ ఎనర్జీతో ఉంటారు" అన్నారు సినిమా థియేటర్లు "మేం ఈ సినిమాకి షూటింగ్ ప్రారంభించాం. రెండు రోజుల క్రితం ప్రోమో షూట్ జరిగింది. ఇంకా షూటింగ్ కొనసాగుతోంది. ఇది పెద్ద స్థాయిలో తెరకెక్కుతున్న పీరియడ్ డ్రామా. ఇది మరింత భారీ స్థాయిలో ఉంటుంది. ఈ సినిమాలో శ్రీలీల, అథర్వా నటిస్తున్నారు. జి.వి. ప్రకాశ్ సంగీతం అందిస్తున్నారు. రవి కె. చంద్రన్ గారు సినిమాటోగ్రాఫీ చేస్తున్నారు. మరోవైపు ఏఆర్ మురుగదాస్ గారితో చేస్తున్న నా సినిమా 90 శాతం పూర్తయ్యింది. మిగిలిన 10 శాతం, సల్మాన్ ఖాన్ తో తీస్తున్న సినిమా షూటింగ్ ముగించుకుని మురుగదాస్ గారు తిరిగి వచ్చిన తర్వాత పూర్తి చేస్తాం'' అని చెప్పుకొచ్చారు.

# నేను ఎవరినీ ఉద్దేశించి అలా వ్యాఖ్యలు చేయలేదు : రాజేంద్రప్రసాద్

టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఇటీవల అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఓ సినిమా ప్రమోషన్ ఈవెంట్‌లో భాగంగా ఆయన మాట్లాడుతూ.. వాడెవడో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే దొంగ (పుష్ప సినిమాలో అల్లు అర్జున్ పాత్ర).. వాడు హీరో.. ప్రస్తుతం హీరోల్లో అర్థాలు మారిపోయాయి.. నాకున్న అదృష్టం ఏంటంటే 48 సంవత్సరాలుగా నేను సమాజంలో మన చుట్టూ ఉన్న ట్వంటి పాత్రలతో డిఫరెంట్ హీరో అనిపించుకున్నా.. అంటూ కామెంట్ చేశాడు. అయితే నటకిరీటి చేసిన వ్యాఖ్యలు ముదరడంతో తర్వాత క్లారిటీ ఇచ్చాడు. తాను అల్లు అర్జున్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయలేదని తెలిపాడు. అల్లు అర్జున్ నా కొడుకు లాంటి వాడు. అతడిని అలా అంటానా. అంటూ రాజేంద్రప్రసాద్ తెలిపాడు. దీంతో ఈ వివాదం సద్దుమణిగింది. ఇదిలావుంటే.. ఈ



విషయంపై మరోసారి స్పందించాడు రాజేంద్రప్రసాద్. ఈ విషయంపై నేను ఇటీవల అల్లు అర్జున్‌ని కలిశాను. అయితే బన్నీ మాట్లాడుతూ.. మీరు ఆ మాటలు అనలేదని నాకు తెలును అన్నాడు. పిచ్చోడా నేనే అన్నాను అని చెప్పాను. దానికి బన్నీ మీరు అన్నది తెలుసు. కానీ మీరు వేరే ఉద్దేశ్యంతో అనలేదు అని తెలిపాడు. సరిగ్గా చెప్పావు. నా ఉద్దేశ్యం అది కాదు. ఇప్పుడు సోషల్ మీడియా ఎలా తయారయ్యింది అంటే.. నేను నాకు తెలిసిన ఒక మీడియా మిత్రుడిని అడిగాను. నేను మాట్లాడింది ఒకటి అయితే నువ్వు టైటిల్ వేరే ఎందుకు పెట్టావు అని నిలదీయగా.. వాడు అలా థంబ్‌నెల్స్ లేకపోతే ఎవరు చూడట్లేదని తెలిపాడు. దీంతో నేను షాక్ అయ్యాను. ఇలా చేయడం వలన తెలికుండానే నెగిటివ్‌గా పోతున్నాయి. అంటూ రాజేంద్ర ప్రసాద్ చెప్పుకోచ్చాడు.

# రజినీ కూలీ సినిమా వాయిదా కారణం ఏంటో తెలుసా..?

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం కూలీ సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నాడని తెలిసిందే. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తలైవా నెక్స్ట్ షూటింగ్ షెడ్యూల్ కోసం థాయ్‌లాండ్‌కు కూడా పయనమయ్యాడు. కూలీ 70 శాతం షూటింగ్ పూర్తయిందని.. నెక్స్ట్ షెడ్యూల్ జనవరి 13 నుంచి జనవరి 28 వరకు కొనసాగుతుందని కూడా చెప్పాడు. కూలీ చిత్రాన్ని 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే కూలీ అనుకున్న సమయానికి రావడం లేదన్న వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ మూవీని ఆగస్టు 14న విడుదల చేస్తున్నారంటూ ఓ అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇదే నిజమైతే ఇంతకీ కారణమై ఉంటుందనేది తెలియాల్సి ఉంది. మరి దీనిపై మేకర్స్ ఏదైనా స్పష్టత ఇస్తారేమో చూడాలి.



మరోవైపు జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ వార్ 2 కూడా ఇదే రోజు విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు బీటౌన్ సర్కిల్ సమాచారం. లోకేశ్ కనగరాజ్ టీం ఇటీవల రాజస్థాన్‌లోని జైపూర్ షూట్ షెడ్యూల్‌లో భాగంగా సంబార్ లేక్ ప్రాంతంలో అమీర్ ఖాన్, ఉపేంద్ర, తలైవా, రెబా మోనికా జాన్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించారిన తెలిసిందే.

# క్యాన్సర్ రాకకు చెక్

క్యాన్సర్‌ను ఒకప్పుడు తలరాతగా భావించేవారు. ఆ తర్వాత కాలంలో జన్యువులే ఇందుకు ముఖ్యకారణం అనుకున్నారు. కానీ ఇప్పుడు%ొ% క్యాన్సర్ రావాలా వద్దా అన్నది మన చేతిలో కూడా ఉంటుందని గుర్తిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని రకాలైన ఆహారంతో ఈ ప్రాణాంతక వ్యాధిని వీలైనంత దూరం పెట్టవచ్చన్నది నిపుణుల అభిప్రాయం. వాటిలో కొన్ని సూచనలు%ొ

ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉండే సాల్మన్ చేపలు, వాల్‌నట్స్, అవిసె గింజల్లాంటివి తీసుకోవడం వల్ల క్యాన్సర్ కారకాల ప్రభావం తక్కువగా ఉంటుంది.



ఆకు కూరలు, తాజా పండ్లలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. క్యాన్సర్‌ను దూరంగా ఉంచుతాయి.

ద్రాక్ష, బొప్పాయి, క్యాబేజ్%ొ% ఇలా ఆకుపచ్చ రంగులో ఉండే కాయలు, పండ్లను తీసుకోవడం సమతుల ఆహారానికి సూచన. ఈ తరహా సంపూర్ణ ఆహారం క్యాన్సర్‌ను నిరోధిస్తుంది.

యోగర్ట్, పెరుగు, మజ్జిగ మన జీర్ణాశయంలోని మంచి బ్యాక్టీరియాను పెంపొందిస్తాయి. దానివల్ల జీర్ణాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

మాంసంలో పీచు పదార్థం తక్కువగానూ,కొవ్వు శాతం ఎక్కువగానూ ఉంటుంది. దాన్ని ప్రాసెస్ చేయడంలో కొన్ని క్యాన్సర్ కారక రసాయనాలు కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి మాంసం వాడకాన్ని కాస్త తగ్గించుకుంటే మేలని నిపుణుల మాట.

ఉల్లి, అల్లం, వెల్లుల్లి, పసుపు, కరివేపాకు%ొ% లాంటి పదార్థాలకు క్యాన్సర్ వ్యతిరేక లక్షణాలు ఉంటాయి. అలాంటివాటిని ఆహారంలో భాగంగా మార్చుకోవాలి. వీటితో పాటుగా ఎక్కువ నీరు, ఎత్తుకు తగిన బరువు కొనసాగించడం లాంటి జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్ దరికి రాదు.

# సమ్మర్ డ్రింక్స్‌లో బెస్ట్ ఆప్షన్స్ ఇవే..!

వేసవిలో భానుడి భగభగలకు సేద తీరేందుకు సమ్మర్‌లో చల్లటి పానీయాలు ఆస్వాదిస్తుంటారు. అయితే మండు వేసవిలో ఎండ వేడిమిని తట్టుకునేందుకు శీతల పానీయాలు తీసుకునే క్రమంలో ఆరోగ్యకర సమ్మర్ డ్రింక్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. వర్కవుట్స్, డైట్, స్విమ్మింగ్ వంటివి ఈ సీజన్‌లో ఉపశమనం ఇవ్వడంతో పాటు బరువు తగ్గేందుకూ ఉపకరిస్తాయి, వీటితో పాటు సమ్మర్ హీట్ను బీట్ చేసేందుకు డ్రింక్స్ తీసుకునే క్రమంలో ఆరోగ్యకర ఆప్షన్స్‌ను ఎంచుకోవాలి.



ఇక ఈ డ్రింక్స్ తయారుచేసుకునే క్రమంలో పండ్లు, హెర్బ్స్ విషయంలో తాజాగా ఉండే వాటినే ఉపయోగించాలి. తాజా పండ్లతో మీరు తీసుకునే డ్రింక్స్‌లో పోషక విలువలు మెండుగా ఉంటాయి. కృత్రిమ రుచులు, రంగులు వాడే బదులు పండ్ల రసాలు కలపడం లేదా నిమ్ రసం, జోడించవచ్చు. తాజా నీటిలో బెర్రీస్, కీరా దోశ, మింట్ వంటివి కలిపి తీసుకుంటే అదనపు క్యాలరీలు, షుగర్ లేకుండా జాగ్రత్త పడవచ్చు.

ఇక సమ్మర్ డ్రింక్స్‌లో అతిగా షుగర్ వాడితే పలు అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకున్నట్టు అవుతుంది. ఈ పానీయాల్లో చక్కెర తక్కువగా వాడటం మేలు. ఇక వేసవిలో డీహైడ్రేషన్ బారినపడకుండా మీరు తీసుకునే పానీయాల్లో హైడ్రేటింగ్ ఎలిమెంట్స్ ఉండేలా చూసుకోవాలి.

వాటర్‌మెలన్, కుకుంబర్ పీస్‌లను కలిపితే టేస్ట్‌తో పాటు శరీరం డీహైడ్రేషన్ బారినపడకుండా చూసుకోవచ్చు. ఇక హెర్బల్ టీలను తీసుకుంటే పలు ఆరోగ్య ప్రయోజనాలను దక్కించుకోవచ్చు. కాక్‌టైల్స్, మాక్‌టైల్స్ తీసుకునే సమయంలో తాజా పండ్ల ప్యూరీలను కలుపుకుంటే రుచితో పాటు ఆరోగ్యానికి మేలు కలుగుతుంది.

# ఈ గింజలు రోజూ తింటే ఒంట్లో కొవ్వు కరిగిపోతుంది తెలుసా..?

ఈ మధ్య హై కొలెస్టరాల్ సమస్య ఎక్కువవుతోంది. చాలామంది ఈ అధిక కొవ్వు సమస్యతో బాధపడుతున్నారు. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లే ఇందుకు కారణమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బుల బారినపడే ప్రమాదం ఉంది. కొలెస్టరాల్ తగ్గడానికి కొన్ని రకాల గింజలు మేలు చేస్తాయి. వాటిలో ఫైబర్‌తోపాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఆ గింజలను ఆహారంగా తీసుకోవడంవల్ల కొవ్వు సమస్య నుంచి ఈజీగా బయటపడొచ్చు. మరి ఆ గింజలు ఏమిటో తెలుసుకుందాం..



అవిసె గింజలు గుండె ఆరోగ్యానికి చాలా ఉపయుక్తం. వీటినే లీన్ సీడ్స్ అని కూడా అంటారు. ఈ గింజలల్లో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి తోడ్పడుతాయి. కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించడంలో చియా విత్తనాలు కూడా దోహదపడతాయి. వీటిలో కూడా ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. చెడుకొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి దోహదపడతాయి.

అదేవిధంగా జనపనార విత్తనాలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ప్రోటీన్‌తో పాటు గామా లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. కొలెస్టరాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి చక్కగా పనిచేస్తాయి. గుమ్మడి గింజలు కూడా కొవ్వును తగ్గించడంలో బాగా పనిచేస్తాయి. ఈ గింజలల్లో ఒమెగా-6 ఫ్యాటీ యాసిడ్స్, మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. నువ్వులకు కూడా కొవ్వును తగ్గించే గుణం ఉంది. వీటిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. కడుపులో మంటను తగ్గించడంలో, కొవ్వును కరిగించడంలో ఇవి సాయపడతాయి.

రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడేవారు పొద్దుతిరుగుడు గింజలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో విటమిన్ 'ఇ' తోపాటు మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి సాయపడుతాయి. నల్ల నువ్వులను తీసుకోవడం వల్ల కూడా చెడు కొవ్వు తగ్గుతుంది. వీటితో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు క్యాన్సర్ ముప్పు కూడా తగ్గుతుంది.

# మద్యం తాగాక కాఫీ తాగితే మత్తు తగ్గుతుందా?

మనలో చాలామందికి కాఫీ అంటే మహాచెడ్డ ప్రేమ. ఇంకొంతమంది మాత్రం దీన్నో చెడ్డ పానీయంగా భావిస్తారు. కాఫీని ఓ (దుర్)వ్యసనంగా పరిగణిస్తారు. కానీ, ఇదంత నిజమైన విషయం కాదు. కాఫీ చుట్టూ సమాజంలో కొన్ని అపోహలు అల్లుకుని ఉన్నాయి. వాటిలో నిజమెంతో తెలుసుకుందాం.

నిజం: మనకు వ్యసనం అనగానే మద్యం, సిగరెట్లు, డ్రగ్స్ గుర్తుకువస్తాయి. కెఫీన్ లేదా కాఫీ సేవనం విషయంలో మాత్రం వ్యసనం అనేది పెద్ద అంశంగా భావించరు. అంతేకాదు%ొ% కెఫీన్ వినియోగం వల్ల తలెత్తే శారీరక, సామాజిక సమస్యలను అంతగా పట్టించుకోరు. మోతాదు మించిన కాఫీ కూడా ఓ వ్యసనమే. అయితే, ఇతర ఉత్ప్రేరకాల (స్టిమ్యులెంట్స్)తో పోలిస్తే ఫీల్‌గుడ్ హార్మోన్ డోపమైన్ స్థాయిలు కాఫీతో నెమ్మదిగా పెరుగుతాయి. కాబట్టి కాఫీ వ్యసనాన్ని వదిలించుకోవడం సులభమే. ఎంతగానో అలవాటుపడిన కాఫీ మానేసే క్రమంలో మగత, తలనొప్పి సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి, ఉన్నపళంగా కాఫీ మానేయడం ఇబ్బందైతే%ొ% తాగే పరిమాణం తగ్గిస్తూ ప్రయత్నించాలి. కొన్ని రోజులకు ఆ వ్యసనం నుంచి బయటపడతాం.



అపోహ: కాఫీతో డీహైడ్రేషన్ వస్తుంది.

నిజం: కెఫీన్ డైయూరిటిక్. అంటే%ొ% కాఫీ ఎక్కువగా తాగితే మూత్ర విసర్జన ఎక్కువవుతుంది. కాకపోతే రోజుకు ఓ నాలుగు కప్పుల కాఫీ అంత ప్రమాదకరం ఏమీకాదు. మూత్రం పసుపు రంగులో వస్తుంటే మాత్రం నీళ్లు ఎక్కువగా తాగాలి.

అపోహ: కాఫీ చెడ్డది.

నిజం: కాఫీ చెడ్డది కాదు. రోజుకు రెండు నుంచి ఐదు కప్పుల కాఫీ నిక్షేపంగా తాగొచ్చు. దీనివల్ల టైప్ 2 డయాబెటిస్, గుండెజబ్బులు, పార్కిన్సన్స్ డిసీజ్, కాలేయ క్యాన్సర్, కుంగుబాటు లాంటివాటి ముప్పు తగ్గుతుందట. కాఫీ తాగడం వల్ల%ొ% ఏ ఆరోగ్య సమస్యతోనైనా సరే మరణం ముప్పు కూడా తగ్గుతుందంటున్నారు నిపుణులు. మొత్తంగా చూస్తే రోజూ మితంగా కాఫీ తాగడం వల్ల చెడు కంటే మంచే ఎక్కువ. అయితే కార్బొహైడ్రేట్లు ఎక్కువగా ఉండే తియ్యటి కాఫీ పానీయాలు, వెనిలా ఓట్ మిల్క్ లాటే లాంటివాటి విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

అపోహ: మద్యం తాగాక కాఫీ తాగితే మత్తు తగ్గుతుంది.

నిజం: అంటే మద్యం తీసుకుని కాఫీ తాగితే వాహనాలు నడపేయవచ్చని అర్థం కాదు. మరో ముచ్చట ఆల్కహాల్ ప్రభావాన్ని కెఫీన్ ఏ మాత్రం తగ్గించలేదని పరిశోధనల్లో తేలింది. సాధారణంగా కెఫీన్ ఉత్తేజాన్ని ఇస్తుందనేది నిజం. అయితే మద్యం తాగినవాళ్లకు ఈ చిట్కా పనిచేయదు. ఇకపోతే మద్యం తాగినవాళ్లు కాఫీ తాగితే నిద్రమత్తు వదిలిపోతుంది%ొ% కాబట్టి మళ్లీ మద్యం మీదికి మనసు మళ్లేందుకు ఆస్కారం ఉంది

అపోహ: బాగా వేయించిన కాఫీ గింజల్లో కెఫీన్ ఎక్కువ.

నిజం: బాగా వేయించినంత మాత్రాన కెఫీన్ పెరగదు. కాకపోతే బాగా వేయించడం వల్ల కాఫీ గింజలు పేలాల్లా మారతాయి. ఇక కాఫీ దుకాణాల్లో మామూలుగా వేయించినవాటిలానే, బాగా వేయించినవాటినీ తూస్తారు. దీంతో బాగా వేయించినవి ఎక్కువ పరిమాణంలో అవసరమవుతాయి. అలా కెఫీన్ కొంచెం ఎక్కువ పరిమాణంలో తీసుకుంటాం. అందువల్ల కాఫీ తాగేటప్పుడు%ొ% ఏ రకం గింజలు, కాఫీ ఎలా తయారు చేశారన్న దానిపైనా దృష్టిపెట్టాలి. రోబస్టా కాఫీ గింజల్లో అరబికా రకం గింజల కంటే రెట్టింపు కెఫీన్ ఉంటుంది. ఇక పొట్టలో ఎసిడిటీ తలెత్తకూడదంటే మాత్రం మామూలు వాటికంటే బాగా వేయించినవే మంచివి.

# వెజిటబుల్ వయాగ్రాలా 'బీట్‌రూట్'?

ప్రచారం: బీట్‌రూట్.. వెజిటబుల్ వయాగ్రాలా పని చేస్తుందని నెట్టింట ప్రచారం జరుగుతున్నది. స్త్రీ, పురుషుల లైంగిక సామర్థ్యాన్ని ఇది పెంపొందిస్తుందన్న వార్త వైరల్ కావడంతో ఆస్ట్రేలియా సూపర్ మార్కెట్లలో బీట్‌రూట్ కొరత ఏర్పడిందట. యూకేలో టీవీ డాక్టర్ మేఖెల్ మోస్లా బీట్‌రూట్ వయాగ్రాలా పనిచేస్తుందని చెప్పాడంటూ ఓ వార్త వైరల్‌గా మారింది.




వాస్తవం: బీట్‌రూట్ వయాగ్రాలా పనిచేస్తుందని డాక్టర్ మోస్లా చెప్పినట్టు కానీ, శాస్త్రీయంగా ఆ విషయం రుజువైనట్లు కానీ ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు. బీట్‌రూట్‌లో విటమిన్ బీ, సీ, మినరల్స్, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. రక్త ప్రసరణకు ఇవి బాగా దోహదపడతాయి. బీట్‌రూట్ కామోద్దీపనగా పనిచేస్తుందని రోమన్లు నమ్మేతారు. అక్కడ వారు అందుకోసమే బీట్‌రూట్ రసాన్ని సేవిస్తారట. అయితే మనం బీట్‌రూట్ తిన్నప్పుడు, బ్యాక్టీరియా, ఎంజైమ్‌లతో కూడిన రసాయన ప్రతి చర్యలు బీట్‌రూట్‌లోని నైట్రేట్‌ను నైట్రేట్‌గా, తర్వాత నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుస్తాయి. నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలను విస్తరించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది లైంగిక సామర్థ్యంపై సానుకూల ప్రభావం చూపొచ్చు.

# ఒకేసారి లీటరు కొబ్బరి నీళ్లు తాగొచ్చా?

ఎండాకాలం దాహం కోసమో, ఆరోగ్యానికి మంచిదనో కొబ్బరి నీళ్లు తాగుతుంటాం. అయితే ఇటీవల బోండాలతోపాటు బాటిళ్లలోనూ కొబ్బరి నీళ్లను అమ్ముతున్నారు. ఇలా ఒకేసారి లీటరు కొబ్బరి నీళ్లు తాగొచ్చా? దీనివల్ల కిడ్నీల మీద ఏమైనా భారం పడుతుందా! అసలు ఒక రోజులో, లేదా వారంలో ఎన్ని కొబ్బరి నీళ్లు తాగొచ్చు తెలియజేయండి?

శరీరంలో ద్రవాల స్థాయిని నియంత్రణలో ఉంచేందుకు, ఎలక్ట్రోలైట్లను సమతౌల్యం చేసేందుకు కొబ్బరి నీళ్లు ఎంతగానో ఉపయోగపడతాయి. సోడియం, పొటాషియం, మాంగనీసులాంటివి ఇందులో ఎక్కువగా ఉంటాయి. వడదెబ్బకు, డయేరియాకు కొబ్బరినీళ్లు మంచి మందు. పొటాషియం ఎక్కువగా ఉంటుంది కాబట్టి గుండె జబ్బులు, బీపీ ఉన్నవాళ్లకు మంచిది. ఇందులో ఉండే మీడియం చెయిన్ ట్రై గ్లిజరైడ్లు చర్మానికి, జుట్టుకి మేలు చేస్తాయి. జీర్ణశక్తికి కూడా ఉపయోగపడతాయి.

పొటాషియం శరీరంలోని విషతుల్యాలను బయటికి నెట్టేసేందుకు ఉపయోగపడుతుంది. కాబట్టి కిడ్నీలకు కూడా మంచివి. అంతేకాదు కొబ్బరినీళ్లలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థకు మేలు చేస్తుంది. ఇందులో విటమిన్లు, మినరళ్లు పోను 95 శాతం మంచి నీళ్లే ఉంటాయి. 20-40 ఏండ్ల మధ్య వయసున్న వాళ్లు రోజుకు లీటరు కొబ్బరినీళు తాగొచ్చు. యాభై ఏండ్లు పైబడిన వాళ్లు ఏ ఇతర ఆరోగ్య సమస్యలు లేకపోతే చక్కగా వీటిని తాగొచ్చు. అయితే డయాబెటిస్ ఉన్న వాళు మాత్రం రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను బట్టి తీసుకోవాలి. కాబట్టి, న్యూట్రీషనిస్టులను సంప్రదించి దానికి తగ్గట్టు తీసుకోవడం మంచిది.



**పొటాషియం శరీరంలోని విషతుల్యాలను బయటికి నెట్టేసేందుకు ఉపయోగపడుతుంది. కాబట్టి కిడ్నీలకు కూడా మంచివి. అంతేకాదు కొబ్బరినీళ్లలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థకు మేలు చేస్తుంది. ఇందులో విటమిన్లు, మినరళ్లు పోను 95 శాతం మంచి నీళ్లే ఉంటాయి.**

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy